
దేశంలో అత్యధికంగా కొని చదవబడుతున్న ఏకైక తెలుగు మాసపత్రిక

ఫిబ్రవరి 85 4 రూ/-

స్వాతి





స్థాపకుడు
వి.వి.రాఘవయ్య

మేనేజింగ్ ఎడిటర్
లీలావతి రాఘవయ్య


సంపుటి 23 ఫిబ్రవరి 85 సంచిక 1

ఇదీ వరస...

ఈ నెల నవలానుబంధం


అధోజగత్ సహోదరి

ఏ. కే. రావ్



ముఖచిత్రం : శ్రీ రామారావు ([illegible])

జ్యోతి. పి.బి.నెం. 1824, హైదరాబాద్-30. ఫోన్. 61180



ఉత్తరాలు

జె. సుబ్బలక్ష్మిగారు రచించిన స్వేచ్ఛ ఎంతగానో నచ్చింది. నేటి సమాజంలో డబ్బు గలవారి బిడ్డలువేస్తున్నవి బాగా వర్ణించారు. వారికి నాఅభినందనలు.

కోరేడ (సార) కృష్ణ,
దమ్మాయిగూడ

తాగడుమూతలు సూపర్బ్ తెలుగు సాహితీరేడు వీరేంద్రుడి 'రాక్షసుడు' లోని కొటేషన్స్ సీరియల్ ఉన్నంత హాటుగాను ఉన్నాయ్.

శింగరాజు మాధవరావ్, కనిగిరి

యుగధర్మం పట్ల బండారు లక్ష్మిగారు తమనవలలో(స్టాప్ అండ్ ప్రొసీడ్) వెలిబుచ్చి అభిప్రాయాలు చిత్రంగా ఉన్నాయ్. చక్కగా సంసారం చేసుకుంటున్న యువతి, ఇంట్లో అద్దెకు చేరిన వాడితో సరసాలు కొనసాగించటం, దానిని సమర్థించు కోడానికని యుగధర్మానికి విపరీతార్థాలు చెప్పు కోవటం, ఆత్మవంచన! విచ్చలవిడిగా ఆడది తిరగినా మగవాడు తిరగినా ఫలితం ఒక్కటే! సెక్స్‌ని జీవితంలోభాగంగా తీసికోకుండా "వెరయిటీ" కి ప్రాధాన్యం అనుకుంటే మన వ్యవస్థలో ఇంక వావివరుస లుండవు.

కె. రామారావ్, నింబోలి అడ్డ,
హైద్రాబాద్.

జనవరిసంచికలో బండారు లక్ష్మిగారి స్టాప్ అండ్ ప్రొసీడ్ నవల చాలా బాగుంది.

జాగారపు మాధవరావ్, వైజాగ్

ఈ సంచికలో మీరు ప్రచురించిన రాక్షసుడు (సీరియల్) బావుంది. మూడో మనిషి, వివాహబంధం కూడా బావున్నాయి.

టి. సుబ్బారావ్ - అద్దంకి

ఈ సంచికలో రాక్షసుడు, రైల్వేజంక్షన్‌లు ఆసక్తికరంగా ఉన్నాయ్. హ్యూమరాలజీ పెదతొన్న ఉక్కిరిబిక్కిరి భరించలేకున్నాము.

రచయితలకు, సంపాదకులకు అభినందనలు.

ఈ. శ్రీనివాసరావ్ - తెనాలి -2

యండమూరి 'రాక్షసుడు' ఆసక్తికరంగా సాగుతోంది. యర్రంశెట్టిశాయిగారి 'ఎన్నికల తుఫాన్' వసుంధర 'ఒక మంత్రి కథ' చాలా బావున్నాయ్.

S H. N. సాగర్, తెనాలి - 2

జనవరి సంచికలో ముందు మాట అద్భుతం! యండమూరి రాక్షసుడు, యర్రంశెట్టిశాయి హ్యూమరాలజీ, ఎమ్మీయల్ తాగుడు మూతలు - కంప్యూటర్ టీచింగ్ - అభినందనీయం.

రేమిళ్ళ - హైద్రాబాద్.

రాక్షసుడు ఇంప్రెసివ్‌గానే వుంది. మెటీరియల్ ఎలా సంపాదించారో అర్థం కావటంలేదు.

హ్యూమరాలజీ - యర్రంశెట్టి శాయిగారు కొన్ని సాంఘిక సాంప్రదాయకమయిన ...స్ప్రస్తుత రాజకీయ, సామాజిక పరిస్థితులకు అద్దంగా, పరిష్కారానికి ప్రతిబింబంగా ఉన్నాయ్.

...శ్రీ. వరలక్ష్మి. వి. గుంటూరు



ఉత్తరాలు

జనవరి సంచికలోని శీలంశెట్టి రమాదేవిగారి 'తీయని క్షణాలు' కథానిక చాలా బావుంది.

అయూబ్ & అయూబ్ - నల్లగొండ

ఒకేనవలంలో ఎన్నో వేరువేరు కథలు వ్రాయటంలో ఆంగ్లంలో ఆర్థర్ హెయిలీ ప్రసిద్ధులు. ఈ ప్రక్రియ చాలాకష్టం! దీని తెలుగులో రైల్వేజంక్షన్ ద్వారా ప్రవేశపెట్టిన ఘనత మీకే దక్కుతుంది. యర్రంశెట్టి శాయి అభినందనీయులు.

బి మధుమూర్తి - అత్తిలి.

శీలంశెట్టి రమాదేవిగారి 'తీయని క్షణాలు' చదివాము. సంగీత, రత్నారావ్‌ల మధ్య కలిగిన ఏకాంతం వారిద్దరినీ ఏకం చేస్తుందనుకున్నాం. కాని వారి మధ్యఎన్నో అందమయిన అనుభూతులు వారు నమిషంగా మిగిలిపోయి... చేసుకోదాని కివాకు ప్రయత్నించారని తెలిసి సిగ్గేపోయాం!

మా అభిమాన రచయిత యండమూరి 'రాక్షసుడు' మొదట నుంచీచదవ లేక పోయినందుకు బాధగా వుంది.

D. జ్ఞానేశ్వర్. శిరీష, కార్తీక్,
వనపర్తి.

యర్రంశెట్టి శాయిగారి హాస్యమరాలజీ చాలాబాగుంటోంది. కంప్యూటర్ డిజింగ్ జ్యోతికే హైలైట్. ఇంత చక్కని పత్రికను అందిస్తున్నందుకు చాలా కృతజ్ఞతలు.

సి మాధురి, Ch. మోహన్
రమణా, రాము, విజయవాడ

తెలుగు సాహితీ హారంలో మణి పూస శ్రీ అవసరాల రామకృష్ణా రావు జ్యోతి పాఠకులకోసం ప్రత్యే కంగా అందించబోతున్నారు.

కథలు"
వచ్చే సంచిక నుండే
ప్రారంభం.

తొలిమాట

జ్యోతి పాఠకులకు, ఏజంట్లకు, ప్రకటనకర్తలకు, చందాదారులకు, రచయితలకు, కార్టూనిస్టులకు నూతన సంవత్సర 'శుభాకాంక్షలు'

ఏ పార్టీకయినా ఎన్నికల్లో గెలవటం సంబరం కాకూడదు. ఇల్లలగ్గానే పండక్కాదు కాబట్టి!

అధికారంలో కొచ్చాక 'పరిపాలన' లో నెగ్గినప్పుడే అది సంబరమవుతుంది. గత పద్దెనిమిదేళ్ళుగా దేశానికి ఏమీ చేయలేకపోవటం వల్లే, కాంగ్రెస్ (ఐ) ఈ ఎన్నికల్లో గెలవటానికి ఇన్ని అవస్థలు పడి, ఇంత సినిమా గ్లామర్‌ని వాడుకోవలసి వచ్చింది. తాము దేశంకోసం, ప్రజలకోసం విజయవంతంగా పూర్తిచేసిన కార్యక్రమాలేమయినా ఉన్నట్లయితే- ఆ కార్యక్రమాలే వారిని తేలిగ్గా ఎన్నికల్లో గెలిపించ గలిగి ఉండేవి.

అసమర్థత, సరయిన సమయంలో సరయిన నిర్ణయాలు తీసుకోలేక సమస్యలను మరింత క్లిష్టం చేసిన పద్ధతులూ, దేశం, ప్రజలు-శ్రేయస్సు కంటె, తమ పార్టీ అధికారంలో ఉండటమే ముఖ్యమనుకునే ధోరణి- వీటివల్లే గత ప్రభుత్వం అతి దారుణంగా అన్ని రంగాల్లోనూ విఫలమయింది.


ఆడలేక మద్దెలోడు అన్నట్లు తన అసమర్థతకు ప్రతిపక్షాలు కారణమనే కుంటిసాకు చెప్పింది. 'అర్హత' లను కాలదన్ని, 'తందానా' అనే వారినే సింహాసనం మీద కూర్చోబెట్టింది.

ఇవన్నీ కొత్త ప్రభుత్వం గుర్తుంచుకోవాలి. ప్రప్రథమంగా 'అర్హత'కు పట్టం కట్టాలి. అవినీతిని రూపుమాపాలి! అవినీతి అనగానే లక్షలు, కోట్లు తినేసే మంత్రులనూ, ఉన్నతాధికారులనూ వదిలేసి, వందలూ వేలూ తినే గుమాస్తాలనూ, ప్యూన్‌లనూ పట్టేయటం కాదు. ఇది క్రొంకను తప్పి ఎలుకను పట్టటం లాంటిది. పై స్థాయిలో అవినీతిని అంతమొందించటమే సరయిన అవినీతి ప్రక్షాళన.

పంజాబ్‌లోనూ, అస్సాంలోనూ సాధారణ పరిస్థితులు నెలకొనేలా చేయడానికి ప్రయత్నించాలి. దేశప్రజలలో అంతర్భాగమయిన సిక్కులను, అస్సామీయులను- వెలివేసే మూర్ఖపు చర్యలు కట్టిపెట్టి వారిని విదేశీ కబంధ హస్తాలలో పడకుండా కాపాడుకోవాలి. ఏషియాడ్‌లు, తటస్థ దేశాల మహాసభలు, కామన్వెల్త్ మీట్ లాంటివి కొన్ని వేల కోట్ల రూపాయలతో నిర్వహించడం ఆపి ప్రజాధనాన్ని ప్రజల కోసం, దేశం కోసం వినియోగించాలి. అస్సాంలోనూ, కాశ్మీర్‌లోనూ కొన్ని కోట్ల రూపాయలతో కాని నెలకొల్పిన 'కీలుబొమ్మ' ప్రభుత్వాలను తొలగించి ప్రజా ప్రభుత్వాలను నెలకొల్పాలి.

నిజాయితీ లేని వ్యక్తులు (సినిమా నటులతో సహా) రాజ్యాలేలితే ప్రభుత్వం ఎంత అవకతవకగా ఉంటుందో మన దేశాన్ని చూస్తే తెలుస్తుంది. ఈ నెల హ్యామరాంజే దీనికొక ప్రత్యక్ష ఉదాహరణ. అయినాగానీ ప్రజలు అటువంటి వ్యక్తుల మీద, సినిమా నటీనటుల మీద ఆధారపడదల్చుకుంటే ఇక ఈ దేశాన్ని ఆ భగవంతుడే రక్షించాలి.

తాగుడు మూతలు - 2



ఎమ్వీయల్

మూత తియ్యటం అన్నది
అరవై అయిదో కళ.
తాగిం తర్వాత మూతి బిగించుకుని
మాటాడకుండా కూచోవటం
అరవై ఆరో కళ.

కొందరు మహానుభావులుంటారు- మూత తియ్యటంతోనే సరుకు మంచిదో కాదో వాసన పట్టేస్తారు.

వాళ్లది మూత కళాకారుల జాతి.

కత్తితో కోసినా తెగని మూకని కసిగా తెరిచేస్తారు.

మూతలు తీసినా, కళ్ళు మూతలు పడుతున్నా మాట తూలక, మనిషి తేవక మూతి బిగదాయించుకుక్కూచునే వాళ్ళు డేంజరస్ ఫెలోస్!

వీళ్లది మూతి కళాకారుల జాతి.

కత్తితో బెదిరించినా నోరు తెరవరు.

శ్రీశ్రీ ఆరుద్ర వరద కలిసి 'మేమే' అని ఓ పద్యం కావ్యం ఆశువుగా చెప్పారు.

ఒక పెళ్లికి వెళుతూ అక్కడ ఎదురైన ఏల్చూరి సుబ్రమణ్యంగారికి ఆ కావ్యం అంకితం యిస్తూ అంకితకాండ కూడా ఆశువుగానే పూర్తి చేశారు.

"ఏ సోడా ఏ నీళ్లూ
వీసం కూడా కలపక విస్కీ సోనా
యాసంగా తాగేసే ఏసుకి
'సెబాసు శ్రీమాన్ ఏసూ'."

అని కితాబుని, అంకితాబుని ఇచ్చారు.

ఇవన్నీ సరదాలు, కవితా సరసాలు, అయినా కొన్ని చమత్కారాలు- చంద్రుడు లేనప్పుడు వెలిగే నక్షత్రాలు.

మొన్న ఎన్నికలప్పుడు దేశంనిండా తీసిన మూతలెన్నో, బిగిసిన మూతులెన్నో జనానికి తెలుసు.

అయినా జనం ఆ విషయం మాట్లాడరు.

ఓట్లాట ఆడే వాళ్లొచ్చినప్పుడు గొర్రెల మందల్లా తలలూపేస్తారు.

ఆ పూటకి ఏ ఓటుకి ఏ నోటు పలికితే అదే చాలని తృప్తి పడతారు.

అలమంద సూకరాజుగారని ఒకాయన వుండేవారు.


ఆయన తునిరాజాగారు ఎమ్మెల్యేగా ఎన్నికయిన తరవాత ఒక సభలో ఓ మాట చెప్పారు:


"అసెంబ్లీ అభ్యర్థి ఏ నియోజకవర్గం నించి ఎన్నికయాడో ఆ ప్రజల కష్టసుఖాలు తెలుసుకోవాలి. అసెంబ్లీలో మాట్లాడి తన నియోజక వర్గం గురించి చెప్పాలి.

కాని మన తునిరాజాగారు ఏం మాట్లాడరు. ఎప్పుడూ నోరు విప్పరు వారు నోరు విప్పగా నేను రెండే రెండుసార్లు చూశాను- ఒకటి ఆవలించినప్పుడు- రెండు ఆకలేసినప్పుడు."

ఈ సభ విశేషాలు రావుగోపాలరావు గారు చెప్పగా విన్నది.

అలా- నోరు విప్పనివారు మూత తిప్పనివారు అని అనుకోటానికి వీల్లేదు. అలాగే 'వైన్' వెర్సా





అంతులేని డబ్బు చేసుకున్న
అంతూలే తనదే నిజమైన
ఐ కాంగ్రెస్ అంటున్నారు.
కాదన్నారు అధిష్ఠాన వర్గంవారు.

అంతూలే అడుగుజాడల్లో వున్నవాళ్ళు మరికొందరు ఎంతో ఎత్తులకెదగాలనుకుని అంతులేని పాతాళ జలపాతాలలో పడిపోయారు, పోతారు.


సీసా మూతలకి ఎడిక్టు అయిన రామారావు అడిక్యాడా
సీటు రాలేదు. ఆ సంఘటన జరిగాక మూత తియ్యాను
'అమ్మా' అని విన్నవించినా—

నందమూరి తారక రామారావుగారికి 'సీసా' లాటి అసలు గిట్టదు. లాంగ్ లాంగ్ ఎగో- ఫర్లాంగెగో- ఆయన వాసన పట్టేస్తారు. దేశీ, విదేశీ కూడా పసిగట్టేస్తారు. లంచగొండి తనాన్ని కొంతవరకూ సహించి, భరించి వూరుకున్నారు గాని, 'దాగుడు మూతలాట' ఆయన క్షణం కూడా తట్టుకోలేరు. 'దాగుడు మూతల్లో' నటించినప్పటికీ—

మూత తియ్యకుండా మూతి బిగించకుండా వున్న వాడు నిజమైన ప్రజాప్రతినిధి. ఆ నిధి దొరికితే చాలు
ఆంధ్రులకదే పెన్నిధి,
విప్లవ జ్యోతికి సన్నిధి.







యండమూరి వీరేంద్రనాథ్

రాక్షసుడు

"నేనా? ఎలక్షన్స్ లోనా??" జానకి కంఠం కీచుగా ధ్వనించింది.

"నువ్వే... ఎలక్షన్స్‌లోనే. ఏం?" అతడి కంఠమూ అంతే నవ్వుతో సమాధానం పలికింది.

"ఈ వూళ్ళో నిలబడినా నా కొక్క ఓటూ పడదు. అటువంటిది దేశంలో ఎవరేస్తారు నాకు?"

"అధికార పక్షంవాడు శుంఠ! ప్రతిపక్షం వాడు పరమ శుంఠ!! అందు కని నీకే వేస్తారు. కనీసం నీవెవరివో తెలియదు కాబట్టి."

"నాకేమీ అర్థంకావటంలేదు. అసలు ఒక దేశాధినేత అవటానికి నాకేం అర్హత వుందని?"

"అధినేత అవటానికి ఏ అర్హతా అవసరంలేదని మన అధినేతలు ఇంతకుముందే నిరూపించారు. ఆ పంథాలోనే నువ్వు అవుతావు."

"నేనేం చెయ్యను?"

"ఏం చేస్తావురా పిచ్చివాడా! చెయ్యటానికి ఏముంది ఇక్కడ? ఏమీ లేదు. నువ్వేమీ చేయకుండా వున్నా ఈ దేశం ఇలానే సాగిపోతుంది. ఏదో ఒకటి చేయటం కన్నా- ఏమీ చెయ్యకపోతేనే కాసింత ప్రగతి సాధిస్తుంది కూడా...."

"నిజంగా నేను దేశాధినేత నవుతానంటావా? ఊరూ పేరూ లేని ఒక నపుంసకుడికి ముప్పై కోట్లమంది ప్రజలు ఓట్లు వేస్తారంటావా?"

"ప్రయత్నించటంలో తప్పులేదుగా"

జానకీరాముడు ఒకరకమైన తన్మయత్వంతో కూడిన ఆలోచనలో పడ్డాడు. తనలో తాను అనుకుంటున్నట్లు అన్నాడు-

"నేను ఈ దేశపు ప్రెసిడెంట్‌ని అయితే ఏం చేస్తానో తెలుసా?"

"ఏం చేస్తావు జానకీ!"

"కొజ్జాలతో సహా ఎవరూ బిచ్చమెత్తుకునే అవసరంలేకుండా అంగవైకల్యం వున్నవారందరికీ ప్రభుత్వమే వసతి ఇచ్చి పోషించేలా ఏర్పాటు చేస్తాను. అప్పుడు మేం ఇలా డాన్సులు చేయక్కర్లేదు."

"అలా చేస్తే దేశంలో సగం మంది పైగా ఆ వసతి గృహాల్లో చేరతారు"

జానకీరాముడు కాస్త ఆలోచించి అన్నాడు-

"మన దేశంలో అన్ని సమస్యలకి జనాభాయే కారణం"

"పర్వాలేదు. నీకూ ఆలోచించే అలవాటు అబ్బుతోంది"

"కుటుంబ నియంత్రణ కంపల్సరీ చేస్తాను"

"మైనారిటీ వర్గం మీద అరాచకం అని విదేశీ పత్రికలు గగ్గోలు పెడతాయి అరబ్ దేశాలు ఆయిల్ సరఫరా ఆపుచేస్తాయి"

"వరకట్నం తీసుకోకుండా వివాహ మాడిన కుర్రవాళ్ళకి ఉద్యోగం అని ప్రకటిస్తాను."

"వరకట్న దురాచారం నశించాలి అన్న సామాజిక స్పృహతో గొంతులు చించుకుపోయేలా అరుస్తున్న ఈ అమ్మాయిలే తమ భర్త ఉద్యోగం కోసం ఆయన కట్నం తీసుకోలేదు అని వ్రాసిస్తారు"

"లంచం తీసుకుంటే ఉరిశిక్ష అని ప్రకటిస్తాను."

"రిస్కు ఎక్కువ కాబట్టి రేటు నాలుగు రెట్లు అవుతుంది."

"దేశప్రగతికి బార్లు, రేసులు, లాటరీలు, క్యాబరేలు, రాజకీయాలు, దేవాలయాలు, సిగరెట్లు, సినిమాలు, విదేశీకార్లు అన్నీ అడ్డే కాబట్టి, వీటి మీద నిషేధం విధిస్తాను."

"నీకు పిచ్చెక్కిందని గద్దె దింపుతారు..."

నీ పార్టీ, నా పార్టీ రెండూ ప్రజలకి దూరంగా

జానకి బిక్క మొహంవేసి, "మరేం చెయ్యను" అని అడిగాడు.

"నిజంగా చేస్తావా?"

"అదేమిటి? నువ్వేగా నాకు ఆ పదవిఇప్పించేది. చెయ్యకుండా ఎలావుంటాను"

"సరే అయితే! ఇప్పుడు చెప్పను. నువ్వు నెగ్గి. ఈ దేశపు అత్యున్నత పదవి స్వీకరించ బోయేముందు, త్రివిధ దళాధిపతులూ నీ ముందు నమ్రతగా నిలబడి వున్నప్పుడు, నువ్వు ప్రమాణం చేయబోయేముందు- అప్పుడు నేను కోరతాను. ఆ కోరిక విని నువ్వు కాదనకూడదు. దేశం అల్లకల్లోలమైనా, ప్రపంచం మొత్తం క్షోభించినా, దేశాధినేతగా ఆ పని చేయాలి. చేస్తానని ఒట్టు వెయ్యి."

"ఒట్టు. సరేనా"

○ ○ ○ ○

ఆ సాయంత్రం లోహియా వచ్చాడు. అప్పుడే జానకి నామినేషన్ సంగతి అందరికీ పొక్కిపోయినట్టుంది అనుకున్నాడు అతడు లోహియా రావటం చూసి.

అంత పెద్ద కారు ఆ వూరికి రావటం చూసి- పిల్లల్తో సహా పెద్దలు కూడా చుట్టూ చేరారు. జానకి అప్పుడే వాళ్ళ దృష్టిలో పెద్దవాడయిపోయాడు-

లోహియాతో కలిసి అతడు ఊరి చివర కాలువ పక్కనే నడుస్తూ సంభాషించసాగాడు.

"ఏమిటిది? ఎవరో అనామకుడిని నిలబెట్టావుట" లోహియా అడిగాడు.

"అవును. 'జానకి' అని........"

"మనం మన ముఖ్యమంత్రిని చేస్తే బావుంటుంది అనినేను అనుకుంటున్నాను"

"ఎందుకు?"

"కారణాలు రెండు. 1 ఇంక చెక్కారామ్మూర్తీ, నీ తండ్రి జి. కే.- ఇద్దరూ ప్రధాన మంత్రిని సపోర్ట్ చేస్తున్నారు కాబట్టి 2. ముఖ్యమంత్రి ద్వారా మనకి కావల్సిన పనులు చేసుకోవచ్చు కాబట్టి."

"మనం జానకిని చేసినా ఆ రెండూ నెరవేరతాయి.

"అంతే నంటావా?"


"అంతే."

ఇద్దరిమధ్యా నిశ్శబ్దం కొంచెంసేపు రాజ్యమేలింది. లోహియా సందిగ్ధంగా "జానకి నెగ్గుతాడంటావా?" అని అడిగాడు.

"చూద్దాం"

"నాకంతా అయోమయంగా వుంది. ఏది ఏమైనా- ఈరోజు నుంచీ జానకిని ప్రొటెక్ట్ చేస్తూ వ్రాయమని మా ఎడిటర్స్‌కి చెపుతాను."

వుంచు — నక్సెస్ !



"వద్దువద్దు" కంగారుగా అన్నాడు అతడు.

"ఏం?"

"అతడు సమాధానం చెప్పకుండా ఆలోచనలో పడ్డాడు. అతడు యోచించటం చూసి లోహియాకూడా మాట్లాడలేదు. అతడు అడిగాడు. "మనపేపరు సర్క్యులేషన్ ఎంత?"

"బొంబాయి, ఢిల్లీ, మద్రాసు ఎడిషన్లు కలుపుకొని పదిహేను లక్షలు.

"ముందు సంచలనం కలుగజెయ్యండి. తరువాత వ్యతిరేకంగా వ్రాయండి. ఆపైన ఏం చెయ్యాలో చెపుతాను." ఇంకా ఆలోచిస్తూనే అన్నాడు అతడు. అతడి ఆలోచనల్ని భంగం చెయ్యటం ఇష్టంలేనట్టు లోహియా కారు వైపు నడిచాడు. ఆ మరుసటి రోజు భారతదేశపు లార్జెస్ట్ సర్క్యులేటెడ్ దినపత్రికలో హెడ్‌లైనుగా ఈ వార్త వచ్చింది.

"ప్రధానమంత్రి, ముఖ్య మంత్రులతో పాటూ అర్ధనారీశ్వరుడి పోటీ:"

ఎన్నికల్లో ఆశక్తిదాయకమైన మలుపు.

* * *

ఆ సాయంత్రం సుమతి అతడి దగ్గిరకి వచ్చింది. ఆమె మొహంలో సంతోషం ఆశ్చర్యం మిశితమై వున్నాయి "ఏయ్! నాకబద్ధం ఎందుకు చెప్పావు?" అని అంది రాగానే.

"నేనా ఏం చెప్పాను?"

"విక్రమ్‌సింగ్ గురించి!"

"అదా" అంటూ నవ్వేడు.

"ఈ వూళ్ళో ఏమనుకుంటున్నారో తెలుసా?"

ప్రజలా! పాపం! వాళ్లు అన్నీ నమ్మగలిగే ఋషులు!

"ఏమనుకుంటున్నారు?"

"నువ్వొక జమిందారీ బిడ్డవని, ఇంట్లోంచి పారిపోయి వచ్చావని—"

"ఇంకా....?"

"ఇన్ని కార్లు రావడం చూసి మతి పోతూంది మావాళ్ళకి. అసలీ వూళ్లోకి ఒకే టైమ్‌లో రెండు కార్లు రావడమే గొప్ప."

"ఊఁ"

"ఇంతకీ అసలు నువ్వెవరివో చెప్పవా?"

"ఏం చెప్పను? నాకే తెలీదు."

"నీ పేరు కూడా చెప్పలేదు"

"మనిషికి పేరెవరు పెడతారు?"

"ఎవరు పెడతారు?.... తల్లితండ్రులు"

"నాకు వాళ్లెవరో తెలీదు"

"అవును ఆ విషయం చెప్పావు. చిన్నప్పుడే దొంగల్లో చేరిపోయావా అని అడిగాను. అవును అన్నావు. ఇప్పుడు చెప్పు-"

"ఇప్పుడు కూడా చెప్పటానికేమీ లేదు సుమతీ. నేనొక 'బాస్టర్డ్ చైల్డ్'ని. అంతే."

"ఆమె మరి ప్రశ్నించకుండా వుండిపోయింది. ఆమె మనసు నొప్పించాననుకున్నాడు.

"సారీ"

"ఎందుకు.... పర్లేదులే... అయినా నేనొచ్చిన విషయం మర్చిపోయాను. ఈ రాత్రికి నువ్వు మా ఇంటికి భోజనానికి రావాలి..."

"ఎందుకు?"

సుమతి చిలిపిగానవ్వి "మాస్కూలుని రక్షించినందుకు" అంది. "మాకేదారేశ్వరత్త కూడా పిలవమంది."

"నీకు తెలుసా?"


"ఏమిటి?"

"గతరెండ్రోజుల్నుంచీ పదిమంది పిలిచారు భోజనానికి ఈవూళ్ళో". ఆమె కోపగించుకొని, "అందరూనేనూ ఒకటేనాఏమిటి" అంది.

అతడుత్సాహంగా ముందుకువంగి 'కాకపోతే మరేమిటో' అన్నాడు. ఆమె చురుగ్గా చూసింది. "నేను నీకాలిలోనుంచి బులెట్స్ తీయలేదూ?"

"తీసావు. దానికి ప్రతిగా నేనూ స్కూల్‌ని రక్షించానుగా"

పండగంటే రాజకీయం అనగా కర్ఫ్యూలో చావు ముద్దు!



"ఇష్టంలేకపోతే చెప్పరాదూ...." నిష్ఠూరంగా అందిలేస్తూ.

"వస్తాను వస్తాను." కంగారుగా అన్నాడు. "...మామూలు భోజనంచేసి ఎంతకాలమయ్యిందో."

"సరే. ఎదుచూస్తూ వుంటాను, అని ఆమె వెళ్ళిపోయింది.


అతను ఆలోచనలో పడ్డాడు. అతడికి ఆశ్చర్యంగావుంది. ఎటువంటి వాతావరణంలోనుంచి ఎటువంటి స్థితిలోకి....తుపాకులు, రక్తం, అనుక్షణం పోరాటాలు గెలుపులూ, ఓటములూ- చిన్న విషయం సాధించటంకోసం నిర్దాక్షిణ్యంగామెడలుకత్తిరించడాలు...లక్షలూ-కోట్లతో వ్యవహారాలు- ఫైవ్‌స్టార్ హోటల్స్, స్విమ్మింగ్‌పూల్స్ అటువంటి వాతావరణంలోనుంచి చిన్నపాక, నేలమీదనిద్ర....చుట్టూపొలాలు, నిశ్శబ్దంలోకి...

— ఆసాయంత్రం అతడు సుమతిఇంటికి వెళ్ళాడు.అతనిరాకకోసమే వాళ్ళు ఎదురుచూస్తున్నారు.

"రా....రా" అంటూ ఆహ్వానించింది. లోపలికి ప్రవేశిస్తూ ఆమెనుచూశాడు ఆమెకు నలభై ఏళ్ళకు పైనేఉంటాయి. నుదుటబొట్టు సూర్యుడిలా మెరుస్తూంది. "రాబాబూ" అంది.

అతడి మనసులో అదోలాంటిభావన కలిగింది. కాస్త వూహతెలిసి మనుష్యుల మధ్యకు వచ్చాక అతడు ఇలాంటిస్త్రీలను చూడలేదు. నలభై దాటాకకూడా పెదాలకు లిప్‌స్టిక్‌లు, బిగించికట్టినబ్రాసరీలు మొహాలకు ఫెయిర్-న్-లవ్లీలూ చూశాడే తప్ప అతడున్న సమాజంలో ఈవర్చస్సు, గంభీరత సంతరించుకున్న స్త్రీలు కానరారు.

అతడు భోజనం చేస్తుంటే వాళ్ళిద్దరూ కొసరి కొసరి వడ్డించారు. చాలన్నా వినలేదు. సుమతి తమలపాకుల ఈనెలు తీస్తూంటే అతడు టేబిల్ మీద చేతులు ఆన్చి చూస్తూ కుర్చీలో కూర్చున్నాడు. మెరిసే సున్నపు వేలు హరికెన్ లాంతరు వెలుగులో తళుక్కుమనటాన్ని చూస్తున్న అనుభూతి, ఎంతో రిఫ్రెషింగ్‌గా ఉంది.



నాలుగు రోజుల క్రితం ఒకరికొకరు తెలియని మనుష్యులు ఇంత సన్నిహితంగా, ఇంత స్నేహంగా నవ్వుతూ కబుర్లు చెప్పుకోవచ్చు అన్న విషయం అతడికి కాస్త ఆశ్చర్యంగా ఉంది. తనిల్లు గుర్తుకొచ్చింది. చెల్లెలు ష్యామా గుర్తుకొచ్చింది. తమ్ముడు శరత్ గుర్తొచ్చాడు. వాళ్ళు మాట్లాడతారు. కాని అవసరమొస్తేనే. డాక్టర్ దగ్గిరకి తీసుకు వెళ్ళవలసి వస్తే చెల్లీ- ఏదైనా కేసులో ఇరుక్కుంటే తమ్ముడూ-

ఆ ఆలోచన రాగానే అతడి మనసు వికలమైంది. ఎంతసేపు మాట్లాడాడో గుర్తు లేదు. బాగా రాత్రయిందని గుర్తొచ్చి 'వెళ్ళొస్తాను' అన్నాడు లేస్తూ.

"అప్పుడప్పుడు వస్తూ ఉండు బాబూ" అంది కేదారేశ్వరి.

అతడు తలూపాడు. సుమతి నవ్వుతూ. ఆయన ఈ ఊళ్ళో శాశ్వతంగా ఉండిపోవటం లేదత్తా" అంది.

నా తండ్రితో కాంట్రాక్టు అయి పోయాక నా తల్లితో సహా ఇక్కడికే వచ్చి వుండి పోతాను.

అతడు వెళ్తూ ఉంటే ఆమె గుమ్మం వరకూ వచ్చింది. అతడు ఆగి, తలెత్తాడు. ఆమె అతడి వైపు చూస్తూ "మీరు ఇంత డబ్బున్నవారని తెలీదు. నిజంగా విక్రమ్‌సింగే అనుకున్నాం. రకరకాల జోకులేసేం. క్షమించండి" అంది.

"నీకు నిజంగా కాస్త స్క్రూ లూజుగా వున్నట్టుంది"

"ఏం- ఎందుకని"

"లేకపోతే ఏమిటా మాటలు?"

"అంతేనా. అయితే ఓ.కే. గుడ్‌నైట్.... స్వీట్ డ్రీమ్స్."

స్వీట్ డ్రీమ.... స్వీట్.... డ్రీమ్స్.... స్వీ....ట్...డ్రీ....మ్స్.

(ఇంకా వుంది)

కేంద్రపాలిత ప్రాంతంగా హైద్రాబాద్?

తరచు జరుగుతోన్న మతకల్లోలాల కారణంగా హైద్రాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా చేయాలన్న సూచన 'దూరపు కొండలు నునుపు' అన్న తెలుగు సామెతను గుర్తు తెస్తోంది. రాష్ట్ర ప్రయోజనాలను రాష్ట్రావసరాలను దృష్టిలో ఉంచుకొని ఎన్నుకున్న రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన ఇచ్చిన ఆత్మసంతృప్తి కేంద్రపాలన వల్ల ఉండదని నా భావన. కేంద్రపాలిత ప్రాంతంగా చేయడం వలన మతకలహాలవంటి దోష్కార్యాలను కొంతవరకు అరికట్టవచ్చునేమో కానీ సమస్యకు అది పూర్తి పరిష్కారం కాదు. కుల, మత పరమైన రాజకీయ పార్టీలను, నాయకులను నిషేధించాలి. మతమంటే మానవత్వమే నన్న ధోరణి ప్రజలలో రావాలి. ఇవి లేనంత కాలం కేంద్రపాలిత ప్రాంతంగా చేసినా ప్రయోజనం ఉండదు. భయ పెట్టి, ఆయుధాలతో పరిష్కరించడం కంటె, మంచి ద్వారా, పరమత సహనం అలవరచడం ద్వారా సమస్యను పరిష్కరించడం అభిలషణీయం. అంతేకాదు, ఒకవేళ ఇలా చేయడంవల్ల సమస్య పరిష్కారమైనా దేశంలో మతకలహాలు జరుగుతోన్న చోటల్లా కేంద్రపాలన విధిస్తారా? అందుచేత 'ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దేన్ క్యూర్' అన్నమాట ప్రకారం ఈ సమస్యకు మూలకారణం కనుగొని, దేశవ్యాప్త పరిష్కారాన్ని సర్వజన సమ్మతమైన దాన్ని కనుగొనాలి. నిజాయితీతో అలా ప్రయత్నించినా ఫలితం లేకపోతే "కేంద్రపాలిత ప్రాంతంగా" చేయడం మినహా మరో మార్గం లేదు!! ప్రస్తుత పాలకులు నిజంగా పరిష్కారాన్ని కనుగొనడానికి ప్రయత్నిస్తున్నారా అన్నది ప్రశ్న!!

—— రేమిళ్ళ, హైదరాబాద్.

హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా చేయడం ఆమోదించవలసిన విషయం. మత కలహాలతో అశాంతికి గురవుతున్న ఆ నగరానికి మరింత పటిష్టమయిన పరిపాలనా ఆవశ్యకత ఎంతయినా వుంది. అంతేగాక నగరానికి స్వచ్ఛమయిన పాలనా యంత్రాంగం కూడా తయారై, ప్రజల జీవనస్థాయి కూడా మెరుగవుతుంది.

దీనివలన స్థానికులపై అదనంగా పన్నులభారం వుండవచ్చునని నా అభిప్రాయం. పన్నుల విషయమలా వుంచితే, ప్రజాజీవనం మెరుగుపడడానికి అవకాశం వుంది.

హైద్రాబాద్‌లో రోడ్ల దుస్థితి చెప్పనవసరం లేదు. ఈ విధంగానయినా అవి బాగుపడతాయని ఆశిద్దాం.

—— డి. వి. ఎ. శాస్త్రి, మచిలీపట్నం.

మద్రాసు తెలుగు సంగీత అకాడమీ (మాత్సా) సమర్పించిన ఘంటసాల సంస్మరణ సకలగాయక సంగీతోత్సవము. ముఖ్యఅతిథి డా॥ అక్కినేని నాగేశ్వరరావు, చైర్మన్ శ్రీ పి. ఓబుల్ రెడ్డి వ్యవస్థాపకుడు శ్రీ T.V.K. శాస్త్రి, శ్రీమతి సావిత్రి ఘంటసాల, గాయని గాయకులు శ్రీ S. P. బాలసుబ్రహ్మణ్యం, శ్రీమతి జానకి, శైలజ, P. B. శ్రీనివాస్ తదితరులు.





అయినా మరి ఆమె సర్ఫ్ కొంటుంది.

"అవును నిజమే! సర్ఫ్ నా డబ్బుకు గొప్ప విలువ ఇవ్వడమే అందుకు కారణం. అందుకే నే మరే ఉతికే పౌడరూ కొనాలనుకోను ముఖ్యంగా ఈ రోజుల్లో."

అది సరే గానీ, చౌకగా దొరికే ఉతికే పౌడర్లను కొంటే డబ్బు బోలెడు ఆదా కాదా మరి?

"చాల్చాల్లే, ఊరుకో! సర్ఫ్ కొనడం లాభసాటి బేరం. దానికీ చౌకబారు వాటికీ పోలికేమిటిలే."

సరే. ఒప్పుకున్నాం. సర్ఫ్ మరింత విలువ ఎలా ఇస్తుంది?

"విను మరి. ఒక కిలో చౌకబారు పౌడర్ల బ్యాగ్‌లో ఎంత పౌడర్ వుంటుందో అంత, కేవలం ½ కిలో సర్ఫ్ ప్యాక్‌లో వుంటుంది".

అయితే మాత్రం...

"ఆగు. విను, సర్ఫ్ కున్న మరింత విలువ. ఆ చౌకబారు పౌడర్లేవీ నాకు సర్ఫ్ యిచ్చే తెల్లదనాన్ని యివ్వనూ లేవు. రంగు బట్టల తళతళలను సర్ఫ్‌లా నిలపనూ లేవు. అందుకే మరి మా ఇంట్లోవారందరి బట్టలూ కొత్తవాటిలా కనిపిస్తూనే వుంటాయి.... మళ్ళీ మళ్ళీ ఉతికాక కూడా."

ఆ! ఇప్పుడు అర్థమైంది

"మరో విషయం. సర్ఫ్ నా చర్మానికి ఏమీ హాని చెయ్యదు గనక నా చేతులు సురక్షితంగా వుంటాయి."

సర్ఫ్ లాభసాటి బేరం అని నువ్వంటే ఇదన్న మాట...

"అవును, నెలకి ఎంతో కొంత కూడ బెట్టాలని ఎన్నో విశేషాలు గల సర్ఫ్‌ని నే వదులుకోలేను. తెలివిగా లెఖ్ఖ వేసుకొని ఎంచుకోవాలన్నది నా నమ్మకం."




తూచి చూస్తే తెలుస్తుంది,
సర్ఫ్ కొనడంలోనే వివేకం ఉంది.

హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి.

LINTAS SU 320 1722 TL



శ్రీ ఈదుప్పగంటి లక్ష్మణరావు షష్టిపూర్తి సందర్భంగా వారిని సత్కరిస్తున్న లక్ష్మీఫిలింస్ శ్రీ లింగమూర్తి.



లక్ష్మీచిత్ర, శ్రీ లక్ష్మీచిత్ర అధినేత శ్రీ వై. హరికృష్ణ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న "వందేమాతరం" ప్రారంభసందర్భంగా దర్శకుడు టి. కృష్ణ, నిర్మాత వై. అనిల్ బాబు, శ్రీ కడియాల వెంకటేశ్వరరావు, లక్ష్మీచిత్ర ప్రసాద్, శ్రీ షరీఫ్ సాహెబ్, శ్రీ లింగమూర్తి (లక్ష్మీఫిలింస్) మొ॥వారు.



భామాకలాపం

జ్యోతి మార్చి 1963 సంచికలో ప్రచురితమైనవి

యథాతథంగా పునర్ముద్రిస్తున్నాం.

•———•

రామారావు గారింటి గుమ్మంలో సంభాషణ:—

మగవారు :—

"వెళ్ళొస్తాం రామారావు గారూ!"

"ఉంటానండి సుబ్బారావు గారూ!"

ఆడవారు :—

"వెళ్ళొస్తాం సుబ్బాయమ్మ గారూ!"

"ఉంటానండి జానికమ్మ గారూ!"

"అప్పుడప్పుడు మా యింటికొస్తూ వుండండి."

"తప్పకుండాను. మీరు వేరే చెప్పాలా?"

"ఇహ వస్తానండి. బాహా పొద్దోయింది. ఇంకా వంట చేసుకోవాలి ఇంటికి పోయి."

"మీరు కూడా అప్పుడప్పుడు వస్తూ వుండండి జానికమ్మ గారూ!"

"అలాగేనండి. ఇహ వెళ్ళొస్తాను."

"ఈసారి వచ్చేప్పుడు మీ సరళని కూడా తీసుకురండి. చూసి చాలారోజులైంది."

"అలాగే. ఇవాళే తీసుకొచ్చే దాన్ని గాని, తల నొప్పిగా ఉందంటూ పడుకుంది."

"ఈసారి తప్పకుండా తీసుకు రావాలి సుమండీ."

అలాగే, ఇహ వెడతానండి. ఆలస్యమైతే ఆయన మళ్ళీ కేకవేస్తారు. అన్నట్టు మీఅబ్బాయి కెక్కడన్నా వుద్యోగ మైందా?"

"ఏదండీ! ఇంకా చూస్తున్నాడు. ఎవర్నడిగినా ఖాళీలు లేవనే మాటే,"

"నెమ్మదిగా దొరుకుతుంది లెండి కుర్రాడు బుద్ధిమంతుడు. తెలివైనవాడు. ఆ...... వస్తున్నా. ఇహ వస్తానండి."

"అప్పుడప్పుడు వస్తూ వుండండి."

"అలాగే. అబ్బాయి కేమన్న సంబంధాలొస్తున్నాయా సుబ్బాయమ్మగారూ!"

"ఏవో వస్తున్నాయిగానీండి......"

మాసరళకి చూస్తూన్నాం గాని ఏదీ నచ్చటల్లేదు. ఒకటుంటే ఒకటుండదు. ఇహ వస్తానండి......

"ఉంటానండి జానికమ్మ గారూ! ఈ సారి మీ సరళనీ తప్పకుండా తీసుకు రండి."

"ఇవాళే తీసుకొచ్చేదాన్ని గాని... ఆ వచ్చే వచ్చే.... వెడతానండి. ఈసారి మీరూ, అన్నగారూ మా యింటికి భోజనానికి రావాలి."

"భోజనాని కేం భాగ్యంలెండి. అన్నట్టు సరళకి పద్దెనిమిదో యేడు వెళ్ళిందా?"

"అబ్బే. పద్దెనిమిదెక్కడండీ. ఇంకా పదిహేడు వెళ్ళందే."

"ఈ సారి తప్పకుండా తీసుకు రండి. చూసి చాలా రోజులైంది."

"అలాగే నండి. ఇహ వస్తాను. ఇంకా వంట చేసుకోవాలి పోయి. ఏమిటో సంబంధాలు కుదరటమంటే మాటలా?....

"మరేనండి. ఈ కాలంలో........" [శేష్యా: ఇది అనంతం!]

ప్రముఖ చిత్రకారుడు

శ్రీ "బాలి"

కలం


జ్యోతి పాఠకులకోసం ప్రత్యేకంగా

కార్టూన్ విన్యాసం చేసింది.

వచ్చే సంచికలో తిలకించండి.

కంప్యూటర్ టీజింగ్





ఈ నెల ఉత్తమ ప్రశ్న

డి. సురేంద్ర, హైద్రాబాద్-32
ప్ర. మూఢభక్తితో దేవుని హుండీలో కొన్ని వందల కోట్ల రూపాయలు మురగబెట్టేకన్నా ఆకలితో అలమటించే వారిని ఆదుకుంటే?...."
జ. దేవుని హుండీని నమ్ముకున్న వారు ఆకలితో అలమటిస్తారు.



M. Z. హుసేన్, కరీంనగర్-2
ప్ర. కులమతాలనే ఈ అడ్డుగోడలకు ఇటుకలూ-సిమెంటూ ఎవరు?
జ. నాయకులూ, వాళ్ళ రాజకీయం.



రెడ్డి నాగేశ్వరరావ్, మాచర్ల
ప్ర నేను జ్యోతికి పంపిన చివరికోరిక కథ ప్రచురిస్తారో. లేదో చెప్పుకో చూద్దాం!
జ. నిజంగా చివరి కోరికే అయితే తీరుతుంది.

రేనమూర్తి, హైదరాబాద్
ప్ర. మహాత్మ గాంధీని, ఇందిరా గాంధీని రాజధానిలోనే భారతదేశీయులే హత్య చేసిన మన దేశం గతి ఏమిటి?
జ. గతిలో మార్పులేదు.

బి. మధుమూర్తి, అత్తిలి.
ప్ర. కంప్యూటర్! నువ్వు స్వదేశివా, విదేశివా?
జ. విశ్వదేశిని!

ఈ. శ్రీనివాస్‌రావ్, తెనాలి-2.
ప్ర. మనసే మనిషికి బందిఖానా అయితే మనసుకి బందిఖానా...
జ. మనీ + షి

S. H. N. సాగర్, తెనాలి-2
ప్ర. మనకు స్వాతంత్ర్యం సంపాదించిపెట్టిన మహాత్మాగాంధి మళ్ళీపుడితే?
జ. మందేశంలోనో, తెలుగు దేశంలోనో మీరు వ్రాయలేదు. అంచేత జవాబు సాధ్యంకాదు.

N. కల్యాణ చక్రవర్తి, జగ్గంపేట
ప్ర. కంప్యూటర్! నేను తీయబోయే సినిమాలో నువ్వు హీరోగా నటించాలి. రెమ్యూనరేషన్ ఎంత పుచ్చుకుంటావ్?
జ. నువ్ బుక్ చేసే హీరోయిన్ మీద ఆధారపడి ఉంటుంది.



డాక్టర్ వరలక్ష్మి. వి, గుంటూరు.
ప్ర. కంప్యూటర్ టీజింగ్‌లో సమాధానాల్నిస్తున్నదెవరు?
జ. కంప్యూటర్.
ప్ర. ఎవరో తెలుస్తే ప్రశ్నల ధోరణి కూడా వారి అభిరుచిని, అనుభవాన్ని వ్యక్తిగతంగానూ కూడా అడగవచ్చు! ఏమంటారు?
జ. కంప్యూటర్ కి కోడ్స్ ఉంటాయ్! అభిరుచీ, అనుభవం, వ్యక్తిగతం ఉండవ్!

ప్ర కంప్యూటర్ అనేది ఒక యంత్రం! విదేశాల్లో ఉంది! దాన్ని గురించి ఆనందో బ్రహ్మలో వీరేంద్రనాథ్ గారు చెప్పారు. అంచేత ఈ సమాధానాలు అయనే ఇస్తున్నారా అని సందేహంగా ఉంది!



జ. 'సందేహం' అనేది క్రీ. పూ. 688వ సంవత్సరంలో ప్రారంభమయింది. జీన్ మూజర్స్ అనే రోమనుడు 'క్రోవికా సిజనా' అనే స్త్రీ గురించి మొట్టమొదటిసారిగా సందేహం వెలిబుచ్చాడు. ఆ తరువాత చాలా మంది సందేహాన్ని ప్రాక్టీస్ చేశారు.

క్రమేపీ స్త్రీలు కూడా మగవాడిని సందేహించటం నేర్చుకున్నాక కొత్త నాగరికత ప్రారంభమయింది.

రేమిశ్య, హైద్రాబాద్.
ప్ర. మనకు స్వాతంత్ర్యం వచ్చి మూడున్నర దశాబ్దాలవుతోన్నా విదేశీ సహాయం, పేదరికం దినదినాభివృద్ధి కావటానికి కారణం ఏమిటి కంప్యూటర్?
జ. విదేశాలూ, మన పేదలూ.



PKMLV ప్రసాద్, విశాఖపట్నం.
ప్ర. డియర్ కంప్యూటర్! రెండు సీరియల్స్‌లోనూ (రైల్వే జంక్షన్ అమ్మాయీ - ఓ అమ్మాయీ) భవానీ శంకర్ పాత్రను ఉపయోగించడంలో యర్రంశెట్టి శాయిగారి ఉద్దేశ్యమేమిటని నీ ఉద్దేశ్యం?
జ. మూడో సీరియల్ రాయక పోవడం వల్ల మూడో భవానీశంకర్ పాత్ర ప్రవేశపెట్టడం సాధ్యంకాదు.

రామశంకర్, గోదావరిఖని,
ప్ర. రెండు నెలల్లోనే చాలా ఎదిగిపోయారే?
జ. ఎదగడానికి అరక్షణం ఆలోచన చాలును!

శ్యామ్, వాసు— ఏలూరు
ప్ర ఇల్లిరికం మగాడి దౌర్భాగ్యం, కోడరికం ఆడదాని దౌర్భాగ్యం! కామెంట్ ప్లీజ్.
జ. రెండింటిల్లోనూ భాగ్యముంటున్నది

R.S S.R. విజయవాడ-3
ప్ర. తాను ప్రాణప్రదంగా ప్రేమించిన అమ్మాయి తిరస్కరిస్తే మీ సలహా?
జ. ఆ అమ్మాయి అడ్రస్ అర్జంట్‌గా తెలుపగలరు.

ఉమాకుమార్ అలూర్- తిరుపతి-1
ప్ర. పెళ్ళి కొడుకులు అమ్మాయిలను మనీ + షీ గా కాకుండా మనిషిగా చూసే రోజెప్పుడొస్తుంది?
జ. తోటి మనిషి లేపోయినా బ్రతగలనన్న నమ్మకం 'షీ' కి కలిగిన రోజు!

వేదుల భీమశంకర్, విశాఖపట్నం-5
ప్ర. నాది నలుపు, మాఆవిడది తెలుపు. మా వాడిది ఎఱుపు— ఏమిటది?
జ. మన స్తత్వం.

శింగరాజు మాధవరావ్ -కనిగిరి.
ప్ర భారతదేశంలో పుట్టడం దురదృష్టమా, బాక్‌వార్డ్ కాస్ట్‌లో పుట్టకపోవడం దురదృష్టమా?
జ. 'పెట్టి' పుట్టకపోవటం ఎక్కడయినా దురదృష్టమే.

*

● ఎన్నికైన ఉత్తమ ప్రశ్నకు బహుమతిగా ఈ క్రింది పుస్తకాలలో మీరు కోరుకున్నది ఒకటిఇవ్వబడుతుంది. మీకు కావలసిన పుస్తకం పేరు కార్డు వెనుక వ్రాయటం మర్చిపోకండి.

ఎడిటర్

(1) డబ్బు - డబ్బు—	యండమూరి. వీరేంద్రనాథ్.
(2) యుగాంతం—	,, ,,
(3) హ్యూమరాలజీ—	యర్రంశెట్టి శాయి.
(4) నవ్వూ నవ్వించు—	,, ,,

యర్రంశెట్టి సాయి

హ్యూమరాలజీ-25

సినిమా రాజ్యంలో ఓ రోజు

సినిమా తారలందరూ రాజకీయాల్లోకి వలసపోతున్నారు. పార్లమెంటులో అసెంబ్లీలో సినిమా నటీ నటులు నిండి పోయే రోజు ఎంతో దూరం లేదు. అలా జరిగినప్పుడు సినిమా రాజ్యంలో— ఓ రోజు—

—ఇక చదవండి—

మా కాలనీలో ప్రభుత్వం ఇటీవలే ఏర్పాటు చేసిన కమ్యూనిటీ టీ. వీ. సెట్ పెద్ద సౌండ్‌తో మోగసాగింది.

"తెలుగు వీర లేవరా...."

రోజూ ఆ పాటతో ప్రజలంతా నిద్ర లేవాలని ప్రభుత్వం ఆదేశాలివ్వటం చేత నేను లేచి టైమ్ చూసుకున్నాను. ఐదున్నరవుతోంది. ఇంకా చీకటిగానే ఉంది బయట.

"ఏమండోయ్- బ్రాందీ తెమ్మంటారా. విస్కీ తెమ్మంటారా?" లోపల్నుంచి అరచింది మా ఆవిడ.

"బ్రాందీ!" అన్నాన్నేను.

"బ్రాందీ వద్దు మమ్మీ! విస్కీ కావాలి! విస్కీ —" అరచారు పిల్లలు.

ఈ గొడవ రోజూ ఉండేదే! ఒకోళ్ళకూ ఒకోరుచి.

మా ఆవిడ రెండు సీసాలూ తీసుకొచ్చి ఎవరికేది కావాలో వాళ్ళ కది గ్లాసునిండా పోసి ఇచ్చింది.

"మరినువ్వు తాగవే?" అడిగాన్నేను.

నేనారమ్ము తాగేశానండీ ఇందాకే! ఈ మూడింట్లోనూ అదే మంచిదన్నాడు డాక్టరు........" అందామె

సినిమా రాజ్యం వచ్చాక ప్రజలందరూ కూడా సినిమా ఫీల్డులో ఉండే అలవాట్లు చేసేసుకున్నారు. మరి ఆ ఫీల్డులో తెల్లారు జామునుంచీ అర్థరాత్రి వరకూ రమారమి అందరూ బాగా అలవాటు పడేది "మందు" కే గదా! అందుకే ప్రభుత్వం బ్రాందీ, విస్కీ రమ్ములాంటివి రేషన్ కార్డ్ మీద కారు చవగ్గా అందజేస్తున్నారు. ఎల్లో కార్డ్ ఉన్నవాళ్ళకు పెద్ద బ్రాందీ డ్రమ్ పది హేను రూపాయలు! గ్రీన్ కార్డ్ వాళ్ళకు అదే ముప్ఫయ్ అరు రూపాయలు.

పిల్లలు విస్కీ తాగటం ముగించి, మొఖాలు కూడా దాన్తోనే కడుక్కుని సిగిరెట్లు తాగుతూ కమ్యూనిటీ టీ వి.లో మొదలయిన "విచిత్రహార్" ప్రోగ్రాం చూడసాగారు.

రోజూ ఉదయం ఆ ప్రోగ్రామ్‌లో పార్లమెంట్ సభ్యుల తాలూకు విభిన్న

చలనచిత్రపాత్రల్ని- విభిన్న సినిమాల నుంచి కొంచెంకొంచెం చూపిస్తారు.

ఆఖర్లో ఆ సభ్యుడు వచ్చి రెండు ముక్కలు మాట్లాడతాడు

ఆ రోజు "షాల్తా ఆద్మీ" అనే హిందీ చలనచిత్ర నటుడు మాట్లాడుతున్నాడు.

"సినిమాల్లోకి రాకముందు నేను జేబులు కొడుతూండేవాడిని! ఓసారి ఓ

వాడే నేననుకుని మొత్తం
ఓట్లన్నీ నాకు పోటీగా నిలబడ్డ
నా డూప్‌కి వేసేశారో నాయనో....



డైరెక్టర్ జేబు కొడుతూండగా ఆయన నన్ను పట్టుకుని సినిమాల్లో జేబులుకొట్టే పాత్ర ఇచ్చారు. ఆ రోజునుంచీ అన్నీ అవే పాత్రలు. ఈ లోగా ఎలక్షన్లు వచ్చాయ్ ఓ నామినేషన్ పత్రం పడేశాను. అంతే! అద్భుతమయిన మెజారిటీతో ప్రజలు నన్ను గెలిపించారు-"

మరి కాసేపటికి-

పిల్లలు పంచరంగుల డ్రస్‌లు వేసుకుని స్కూల్‌కి బయల్దేరారు. ఇప్పుడు అదివరిలా వాళ్ళు ఒకే రకం యూనిఫారం వేసుకోనక్కర్లేదు. ఎవరిష్టమొచ్చిన కాస్ట్యూమ్స్ వాళ్ళు వేసుకోవచ్చు. ఆ కాస్ట్యూమ్స్‌లో అయిదు రంగులుండేదాలు.

నేనూ కాస్ట్యూమ్స్ వేసుకుని భోజనం చేసేసరికి రంగారెడ్డి, కాయూరామ్, గోపాలరావ్, జనార్దన్, యాదగిరి వచ్చేశారు.

"త్వరగా పద మ్యూజిక్ మొదలయిపోయింది" అన్నాడు రంగారెడ్డి

కమ్యూనిటీ టి.వి. సెంటర్స్‌నుంచీ ఆఫీసులకు వెళ్ళే ప్రజలకోసం ప్రత్యేకమయిన మ్యూజిక్ వినిపిస్తారు. ఆ మ్యూజిక్ ఆగేలోపల ఆఫీస్‌కి చేరుకుంటేనే అటెండెన్స్‌లో సంతకం చేయవచ్చు. లేపోతే ఆరోజుకి ఆబ్సెంటే!

మేము ఆఫీస్‌లో అడుగుపెడుతున్నామో లేదో మ్యూజిక్ ఆగిపోయింది. టైటిల్స్ వేసేస్తున్నారు,

ఆ రోజు మా ఆఫీస్ మేనేజరెవరూ, ఆయనకు ఏయే పద్ధతుల్లో ఏయే ఫైల్స్ కావాలీ- ఆ రోజు ఆయన లేడీ సెక్రటరీ ఎవరూ అన్నీ సినిమా రూపంలో చూపిస్తారు.

ఆ తరువాత మా శాఖకు చెందిన మంత్రిగారు నటించిన చిత్రాల్లోని కొన్ని భాగాలు మేము చూడాలి.

అదంతా అయ్యాక అందరం ఎవరి సీట్లలో వాళ్ళు నిలబడ్డాం! ఛీఫ్‌క్లార్క్ మేకప్ రూమ్‌లోనుంచి బయటికొచ్చాడు. యాభై అయిదేళ్ళ మనిషల్లా ఇప్పుడు పాతికేళ్ళ కుర్రాడిలా కనబడుతున్నాడాయన. మేమంతా కూడా మేకప్ రూమ్‌లోకెళ్ళి రంగులేసుకుని తలకు

విగ్గులు పెట్టుకుని బయటికొచ్చాము. కమ్యూనిటీటీవీ సెట్‌లో హఠాత్తుగా దేశ భక్తిగీతం ప్రారంభమయింది. ముఖ్యమంత్రి తాలూకూ సినిమా సీన్ ఒకటి చూపిస్తున్నారు.

"ఇదే ఇదే ఇదేరా యువకా మన దేశం-మనందరంపాటుపడి చేద్దాం దీన్ని నందనవనం" అన్న కోరస్‌ని మేమంతా కూడా పాడాలని ఆదేశాలున్నాయ్ ఛీఫ్

చూటు - మూవ్‌మెంట్సుగానీ ఎక్స్‌ప్రెషన్స్‌గానీ డైలాగ్ డెలివరీగానీ ఏం చేస్తే - అసలు మినిష్టరెలా అయ్యాడో అర్థం కావటం లేదు.



క్లర్కు నిజంగా కుర్రాడిలాగానే మా సీనియర్ లేడీ టైపిస్ట్‌తోపాటు ఎగురుతూ మా అందరి టేబుల్స్ మీదను టీ డాన్స్ చేశాడు. పాట అయిపోయింది. ఆ దరం తప్పట్లుకొట్టి విజిల్స్ వేశాము. అప్పుడు ఆఫీస్‌పని ప్రారంభమయింది. మ్యూజిక్ నెమ్మదిగా ప్రారంభమయి క్రమేపీ స్పీడ్ పెచ్చిపోయింది. అందరం మ్యూజిక్‌కి తగ్గట్టు వేగంగా ఫైల్స్ రాసే స్తున్నాం.

మధ్యాహ్నం ఒంటిగంటకు హఠాత్తుగా మ్యూజిక్ ఆగిపోయింది.

హమ్మయ్య అనుకున్నాం అందరం చెమటలు తుడుచుకుంటూ.

మేము కాంటీన్లోకెళ్ళగానే టీ నీళ్ళే మాకు. అమృతం- ఇడ్లీ, వడే "మాకు విందు! "దేశంకోసం మరణిస్తాం! దేశం కోసం బ్రతుకుతాం" అన్న పాట ప్రారంభమయింది.

సాయంత్రం అయిదయేసరికి టీ వి. స్క్రీన్‌మీద ప్రధానమంత్రి నెహ్రూ డ్రస్‌లో కనిపించారు. అందరం లేచి ఎటెన్షన్‌తో నిలబడ్డాం. జాతీయగీతం ప్రారంభమయింది.

"మేరే అంగనేమే తుమ్హారా క్యా కామ్ హై"

గీతం పూర్తవగానే అందరం "జైహింద్ అని అరచి మేకప్ రూమ్‌లో కెళ్ళి విగ్గులు, మేకప్ తీసేసి ఇళ్ళకు బయల్దేరాం.

బస్‌స్టాప్‌లో ఎంతసేపు నిలబడ్డా నట సార్వభౌమ ఇహలోక' అనే బస్ మాత్రం రాలేదు (బస్‌లకు నంబర్లుండవ్! పేరెన్నికగన్న నటీనటుల బిరుదులే వివిధ రూట్లు వేశారు)- చేసేదిలేక మా కాలనీకి కొంచెం దూరంనుంచీ డైవర్ట్ అయే మరో బస్ "నటభీకర" అనే దాంట్లో బయల్దేరాం.

ఇంటికి చేరుకునేసరికి కమ్యూనిటీ టీ వి. సెట్‌లో మా అందరకూ స్వాగతం చెప్తూ మన దేశపు అడవిజాతుల స్త్రీలు చేసే డాన్స్ చూపిస్తున్నారు.

"స్వాగతం - స్వాగతం" అంటూ పాడుతున్నారు వాళ్ళు. ఉద్యోగస్తు లందరూ ఇంటికి చేరుకునేటప్పటికి వాతావరణం అంతా ఆహ్లాదకరంగా కనిపించాలని ప్రభుత్వం ఉద్దేశ్యమట!

హఠాత్తుగా గోపాల్రావ్ వాళ్ళ చిన్నిగాడు కొంపలు మునిగిపోయినట్లు ఏడుపు మొదలెట్టేసరికి అందరం వాడింటివేపు పరుగెత్తాం.

తీరాచూస్తే గోపాల్రావే వాడిని పట్టుక చితగ్గొడుతూ కనిపించాడు.

శాయీరామ్, రంగారెడ్డి వాడిని పట్టుకుని చిన్నిగాడిని రక్షించారు.

"సంగతేమిటి?" అడిగాన్నేను.

"ఈ రాస్కెల్‌ని చూడండి! ఫైనల్ ఎగ్జామ్స్ చెడగొట్టేశాడు..." అన్నాడు కోపంగా వాడు క్వొశ్చన్ పేపర్ విసిరి కొడుతూ.

"లేదంకుల్ అన్నీ బాగానే రాశాను. ఒక్క క్వొశ్చన్ రాయలేదు-"

శాయీరామ్ ఆ క్వొశ్చన్ పేపర్ అందుకున్నాడు.

"సినీ నట బ్రహ్మ- ప్రముఖ సినీ నటుడు- నేటి మంత్రివర్యులు- శ్రీ శ్రీకాంత్ జీవిత చరిత్ర క్లుప్తముగా వ్రాయుము! దీనికేం రాశావ్‌రా?"


వాడు అడిగిందే తడవుగా గడగడ చదివేయసాగాడు.

సినీనటబ్రహ్మ శ్రీ శ్రీకాంత్- 1950లో రైతు-నాగలి చిత్రం ద్వారా సినిమా రంగమునందు ప్రవేశించి పదిహేను సంవత్సరాలపాటు మూడొందల తొంభయ్ చిత్రాల్లో నటించి భారత దేశానికీ, భారత ప్రజలకూ ఎనలేని సేవ చేసినారు.

వీరు నటించిన చిత్రములలో "రౌడీ వెధవ" "మేనత్త చెల్లెలి మొగుడు- దానమ్మకు యముడు" "దగుల్బాజీ నాయాలు" "పోరంబోకు పుండాకోర్" చిత్రాలకు ఎన్నో ప్రభుత్వ ఎవార్డులు వచ్చాయ్......"

"చూశావా- చూశావా! దొంగవెధవా! "కత్తి పట్టిన కిరాతకపు ముండా కొడుకు" సినిమా సంగతి మర్చిపోయాడు. రెండొందల డెబ్భై రోజులు ఆడిన మొదటి తెలుగు సినిమారా అది అని చిలక్కి చెప్పినట్లు చెప్పాను.

నేను సైడు హీరో వేషాలేసేప్పుడు నువ్వు హీరోగా వేసేవాడివని తెగ నీలిగేవాడివి గుర్తుందా?



దీనికి భారత ప్రభుత్వ అవార్డులు కూడా వచ్చాయ్-" మండిపడుతూ అన్నాడు గోపాల్రావ్.

"నాకా బూతుమాట గుర్తు రాలేదు డాడీ-"

"ఛట్ వెధవా! ఇప్పుడు చూడు ఎనిమిది మార్కులు గోవిందా-"

శాయిరామ్ ఇంకో ప్రశ్న చదివాడు.

"ప్రఖ్యాతనటి కాంతి శ్రీకి. పద్దెనిమి


దవ వివాహము ఎప్పుడు ఎవరితో జరిగినది? మిగతా పదిహేడుగురు భర్తల పేర్లేమి? వారిలో ఇంకా ఇప్పటికీ బ్రతికున్నవారెవరు?"

యాదగిరి చప్పున వాళ్ళబ్బాయి రమేష్ గాడిని ఈడ్చుకొచ్చాడు.

ఒరేయ్ నువ్ చెప్పరా దీనికి సమాధానం! నువ్వేం రాశావో - ఎలారాశావో తెలుస్తాదిప్పుడు" అన్నాడు వాడితో.

రమేష్ కళ్ళు మూసుకుని ఓ క్షణం

చూడబ్బీ...నీకు మా బొమ్మలో
యాసం ఇవ్వడానికి మాకేం
అభ్యంతరం నేదుగానీ పిచ్చరు
పూర్తికాకుండా రాజకీయాల్లోకి
ఎల్లకూడదు మరి....



ఆలోచించి అప్ప జెప్ప సాగాడు.

శ్రీమతి కాంతిశ్రీకి పద్దెనిమిదవ వివాహము 'మురుగా మహేశన్' తో 1982వ సంవత్సరంలో వాళ్ళ ఊళ్ళోనే పొదుబద్ద గుళ్ళో జరిగెను. ఆమె పాత భర్తల పేర్లు సంపత్ కుమార్, శ్రీశైలేశ్వర రావ్.

సాయిరామ్ వాడినోరు మూసేసి ఇంకో ప్రశ్న చదివాడు బిగ్గరగా.

ఈ క్రింది ఖాళీలను పూరింపుము.

'అడవిజలగ' చిత్రమునకు సహాయ దర్శకుడిగా పనిచేసిన వారు - డాష్ - డాష్ - డాష్ - డాష్ - ఎవర్రా?"

"నువ్వు చెప్పరా!"

నేను మా కిరణ్ గాడిని అడిగాను ఈ సారి.

"సన్యాసి రావ్" అన్నాడు. తక్షణం వాడినెత్తిన ఒక్కటిచ్చాడు గోపాల్రావ్

"సన్యాసిరావ్ కామరా వెధవా" సింగనాథ్ రావ్ "రాత్రేగా మీ అందరకూ ఈ క్వొశ్చెన్స్ అన్నీ 'ఇంపార్టెంట్ రా' అని చెప్పింది?"

వాడు ఏడ్పు మొఖం పెట్టాడు.

"ఈ క్రింది వాక్యమునకు సందర్భము వ్రాయుము -" అంటూ మరో ప్రశ్న చదవసాగాడు యాదగిరి.

"అమ్మమ్మా! తాతయ్యా నువ్వూ మొదటి రాత్రి ఏం చేశారో మేము అదే చేశామ్!" ఈ డైలాగు ఏసినిమాలో ఎవరు, ఎవరితో, ఎప్పుడు, ఎందుకన్నారో వివరింపుము.

"ఛీ ఛీ ఛీ" అంది పార్వతి దేవి సిగ్గుపడిపోయి.

"పిల్లలకు ఇలాంటి డైలాగులా?"

ఏడ్చినట్లుంది!" విసుక్కున్నాడు రంగా రెడ్డి. "రోజూ రేడియోలో 'మంగమ్మ గారి మనవడు' సినిమాలో మనవరాలు ఇదే డైలాగ్ పాటరూపంలో అమ్మమ్మతో అనడం వినటం లేదా? పైగా ఆ పాట పదే పదే వినిపించమని ఈ సాయిరామ్, జనార్దన్ వీళ్ళందరూ జనరంజనిలో కోరటం నేను వినలేదనుకుంటున్నారా?"

ఎవ్వరూ మాట్లాడ లేదు.

యాదగిరి ఇంకో ప్రశ్న చదివాడు.

"పంగమాక - వంగమాక"
"కొట్టమాక - తిట్టమాక - కొట్టనివ్వు - తిట్టనివ్వు"
"లేత లేత చీకటి, ముదురుతున్న ఆకలి -
మత్తుమత్తుగా ఏదో వత్తిడి -
మెత్త మెత్తగా ఏదో వత్తిడి "
ఈ పాటలు ఏయే చిత్రములలోనివి? ఈ అద్భుతమయిన సాహిత్యమును సృష్టించిన గీతరచయిత, దర్శక మహాశయులు ఎవరు? వారి పూర్వచరిత్ర ఏమి?

మీరీమధ్య నటించిన సిన్మా
ఏదో రెండొందల్రోజులాడిందటగా-
మీతో ఓమారు మాట్లాడాలట
ప్రైమ్మినిస్టరుగారు రమ్మంటున్నారు.



ఈ ప్రశ్నకు ముగ్గురూ గడ గడ సమాధానం చెప్పేశారు.
ఆఖరి ప్రశ్న చదివాడు శాయిరామ్.
"భారత దేశమునకు స్వాతంత్ర్యము ఎప్పుడు వచ్చెను? స్వాతంత్ర్యము సంపాదించుటకు పోరాడిన వారిలో ముఖ్యుల పేర్లు తెలుపుము?"

ఈ ప్రశ్నకు ఎవ్వరూ సమాధానం చెప్ప లేక పోయారు.
"ఏమిట్రా ఇంత ఈజీ ప్రశ్నకు ఆన్సర్ తెలీలేదా?" ఆశ్చర్యంగా అడిగాడు రంగారెడ్డి.
ఇది ఈజీ ఏమిటంకుల్? చాలా టఫ్ క్వశ్చన్! మాక్లాసులో ఎవ్వరూ రాయ లేక పోయారు! తెలుసా?"
శాయిరామ్ విరగబడి నవ్వాడు.
"ఈ మాత్రం ఆన్సర్ క్లాసులో ఎవ్వరికీ తెలీలేదా! పిచ్చి వెధవల్లారా! అదేదో తెలుగుసినిమా వచ్చింది చూడూ! పేరు గుర్తులేదు!
అది రిలీజయిన రోజే స్వాతంత్ర్యం కూడా వచ్చింది!
అందరం ఒకరి మొఖాలొకరు చూచుకున్నాం?
అందరికీ ఆ సినిమా పేరు నోట్లోనే ఆడుతోంది గానీ-గుర్తు రావటం లేదు.
"మహాత్మ గాంధీ గురించి వ్రాయుము. ఏసీ ఇదయినా రాశారట్రా?" అడిగాడు గోపాల్రావ్.
"ఓ! చాలా ఈజీదాడీ!" అన్నాడు చిన్నిగాడు హుషారుగా, క్లాసులో అందరం పేజీ ఫుల్‌గా రాసేశాం!"
"ఏమని రాశారు?" ఆశ్చర్యంగా అడిగాను నేను.
మహాత్మాగాంధీ గురించి మేమే అంతా మర్చిపోయాం! పీళ్ళకెలా గుర్తుందో తెలీటం లేదు.
రమేష్‌గాడు టక్కున చెప్పటం ప్రారంభించాడు.
"మహాత్మాగాంధీ అసలు పేరు బెన్ కింగ్స్ లే! ఇతను భారతీయుడేగానీ బ్రిటిష్ పౌరుడు. పీరికి "మహాత్మా

గాంధీ" అనే సెంటిమెంట్ పిక్చర్‌లో హీరోగా నటించినందుకు గాను ఆస్కార్ ఆవార్డ్ లభించినది. వీరితో పాటు హీరోయిన్‌గా నటించినామె కూడా భారతీయురాలే! ఆమె పేరు రోహిణి హట్టన్ గాడి...."

"మరి డ్రాయింగ్ పరీక్ష కూడా అయిందికదూ!" అడిగింది పార్వతీదేవి.

"అయిందాంటీ!" ఉత్సాహంగా చెప్పారందరూ.



ఈ సిన్మా తీస్తుండగా మధ్యలో రాజకీయాల్లో చేరాడట! ఆ టోపీ షూటింగ్ టైంలో తియ్యనన్నాట్ట!!

"ఏం బొమ్మ గీయమన్నారు?"

"ఏదయినా మీకిష్టమొచ్చిన బొమ్మ గీయమన్నారాంటీ! క్లాసులో అందరం 'సిల్క్‌స్మిత' బొమ్మ గీసాం! అదయితే తేలిక కదాంటీ! కాస్ట్యూమ్స్ కూడా ఎక్కువ గీయనక్ఖర్లేదు"

అందరం ఇళ్ళకు చేరుకున్నాం మళ్ళీ.

రాష్ట్ర ముఖ్యమంత్రీ, గవర్నరూ-హీరో విలన్స్‌లాగా ఫైటింగ్ చేస్తున్న సినిమా ఒకటి కమ్యూనిటీ టీ. వి.లో ప్రారంభమయింది.

పిల్లలంతా విజిల్స్ వేసి "కొట్టూ కొడుకుని! కొట్టూ" అని అరుస్తున్నారు. సినిమా అయిపోయింది. కాసేపు మళ్ళీ ప్రధానమంత్రి నటించిన సినిమాలో ఓ సన్నివేశం. కమ్యూనిటి టీ వి.లో ప్రతి పావుగంటకూ ప్రధానమంత్రి నటించిన సినిమా సన్నివేశం ఒకటి చూపటం మామూలే!

ప్రభుత్వ ఆదేశం ప్రకారం రాత్రి ఏడింటికి దేశంలోని భార్యాభర్తలు అందరూ కమ్యూనిటీగార్డెన్‌లో డ్యూయెట్ పాడుతూ పరుగెత్తి డాన్స్ చేయాలి. అంచేత, నేనూ, మా శ్రీమతీ బయటకు పరుగెత్తాం- పాట కూడా మొదలయిపోయింది.

పావుగంటసేపు అదే పాట:

"ముక్కుమీద కోపం—"

డ్యూయెట్ అయిపోయాక సినిమాల్లో సెక్స్ డాన్స్‌ల కోసమే తన జీవితం ధారపోసిన 'జ్యోతిలక్ష్మి' గుడికివెళ్ళి కొబ్బరికాయ కొట్టి, దణ్ణం పెట్టుకుని ఇంటికి చేరుకున్నాం!

కమ్యూనిటీ టీ. వి. ప్రత్యేక ప్రసారం చేస్తోంది.

"జంటనగరాల్లో ఇవాళ సాయంత్రం వివిధ నటీనటుల "ఫిలిం ఫాన్స్ అసోసియేషన్స్" మధ్య చెలరేగిన దారుణ హింసాకాండలో రెండువందల డెబ్భయ్ మంది వరకూ మరణించారు. పధ్నాలుగు వేలమంది గాయపడ్డారు.

అంచేత నగరాల్లో నిరవధికంగా కర్ఫ్యూ విధిస్తున్నట్లు స్టంట్ మాస్టర్ భీమా ప్రకటిస్తున్నారు. ●

ముల్లు విరిగిన గులాబీ



బండారు లక్ష్మి

భరత్ కుమార్ మేడ మీద వరండాలో నిలబడి చూస్తున్నాడు.

వాళ్ళమ్మ పేరు శకుంతలా కాదు, వాళ్ల నాన్న పేరు దుష్యంతుడూ కాదు. అయినా ఎందుకో ఆ కుర్రాడికి భరతుడి పేరు పెట్టారు, పేరు పెట్టిన రోజున వచ్చిన బహుమానాల్ని అందుకోడానికి నిర్మల చేతులు నొప్పి పుట్టాయట.

పెట్టిన పేరుతో పిలవడానికి తీరుబడి లేదు.

శర్మిలాకి నీట్‌నెస్ అంటే చాలా యిష్టం.

గార్డెన్ పెంచడానికి తోటమాలిని పెట్టినట్లుగానే— భరత్‌ని పెంచడానికి అయాని పెట్టింది.

తోటమాలి చేతిలో మొక్కలు- అయా చేతిలో భరత్ ఆరోగ్యంగానూ అందంగానూ పెరిగారు.

కాని కవులు ఎంత పోల్చి గీపెట్టినా పసిపిల్లలూ, సుమబాలలూ ఒకటి కారు. సుమబాలల్లో లేని సున్నితమయిన మనసు పసిపిల్లలలో ఉంటుంది. కాని అది శర్మిల లాంటి వారికి తెలియడమే కష్టం.

భరత్ అక్కడే నిలబడి ప్రక్కింటి పెరట్లోకి చూస్తున్నాడు. పెరట్లో బట్టలు ఆరేసుకోడానికి కట్టుకున్న త్రాడుని నెట్‌గా వుపయోగించుకొని రింగాడుకుంటున్నారు.

అమ్మవైపు వాళ్ళబ్బాయి శ్యాం ఉన్నాడు. నాన్న పార్టీలో ఎనిమిదేళ్ళ గీత వుంది.

వాళ్ళమ్మా నాన్నా కాసేపు ఆడి రింగు పిల్లలకిచ్చి- వాళ్ళిద్దరూ కొంచెం దూరంలో కుర్చీల్లో కూర్చున్నారు.

ప్రక్కనున్న గులాబీ చెట్టుకి రెండే రెండు పూలున్నాయి.

పిల్లలు ఆడుకుంటున్నారు.

అతను పువ్వును కోయబోతుంటే ఆవిడ వొద్దని అతని చెయ్యి పట్టుకుంది. అతనేమన్నాడో ఆమె పక పకా నవ్వుతోంది. నవ్వుతుంటే ఆవిడ బావుంది.

శ్యాం కెవ్వుమన్నాడు.

నవ్వు ఆపి ఇద్దరూ అటు చూసేరు.

గీత విసిరిన రింగు శ్యాం నుదుటికి తగిలింది. క్రిందపడ్డాడు. వాళ్ళమ్మ గబగబా వెళ్ళి శ్యాంని ఆ మట్టితోనే ఎత్తుకుంది. కుర్చీలో కూర్చుని ఒళ్లో కూర్చోబెట్టుకుంది. వాడితలను హృదయానికి హత్తుకుంది. చెంగుతో వాడి కళ్ళు తుడిచింది, నుదుటి మీద, బుగ మీద ముద్దు పెట్టుకుంది.

గీత వీపు మీద చెయ్యేసి 'హన్నా' అని వుత్తుత్తి దెబ్బలు కొట్టింది.

గీత కిలకిలా నవ్వింది.

శ్యాం వాళ్ళమ్మను గట్టిగా పట్టుకొని తలను ఆమె వెచ్చని గుండెలకు అదుముకున్నాడు.

నాన్న నవ్వుతూ "చాల్లేరా వెధవా" అన్నాడు ఉడుకుమోత్తనంగా

అమ్మ నవ్వింది.

బాబు సిగ్గుపడుతూ, చూసి ఆటకు పరిగెత్తేడు మళ్ళీ.

భరత్‌కు ఆ దృశ్యం ఎంతో నచ్చింది. అదే మమ్మీ అయితే-

"అయా బాబుని తీసికెళ్ళి వాష్ చెయ్" అంటుంది.

మమ్మీ తననెప్పుడూ అలా ఎత్తుకుని ముద్దు పెట్టనే పెట్టదు. మమ్మీకసలు తీరుబడే వుండదు.

తను కొంచెం ఏడిస్తేచాలు "అయా" అంటుంది గట్టిగా. అంతే అయా వచ్చి ఎత్తుకొని తీసుకుపోయి—

"చాక్‌లెట్ తింటావా- బిస్కట్ తింటావా" అంటుది తనేదో తిండికి మొహం వాసి ఉన్నట్టు.

వాడికి బొమ్మలు కొనడం తప్ప యింకేమీ రాదు,

ఎదురుగా ఉంటే "హౌ ఆర్యూ" అంటారు చుట్టంలా.

పెరట్లోకి చూసేరు భరత్.

శ్యాం వాళ్ళ నాన్న గారి వీపు మీద ఎక్కాడు.

ఆయన విచిత్రంగా గుర్రంలా శబ్దం చేస్తూ శ్యాంని లోపలికి తీసుకుపోయారు.

వాళ్ళమ్మ, గీత వెనకాల వెళ్ళిపోయారు.

"ఆయా" విసుగ్గా పిలిచాడు భరత్.

అతని గొంతులో విసుగుకి భయపడి ఆయా పరిగెత్తుకొచ్చింది.

"మమ్మీ ఎప్పుడొస్తుంది?" అడిగాడు భరత్.

"యింకో అరగంటలో వచ్చేస్తారు బాబూ- మళ్ళీ ఎనిమిది గంటలకు పార్టీ వుంది"

"ఛీ" చేతికందుబాటులో వున్న కుక్క బొమ్మని నేలకేసి కొట్టాడు.

ఆ "ఛీ"తో ఎంత అసంతృప్తి-ఆవేదనా ఉన్నాయో ఆయాకి తెలుసు.

కాని ఏం చేయగలదు!

మమ్మీ వచ్చేటప్పటికి భోజనం చేసి రెడీగా వుండు బాబూ, నిన్ను చక్కగా కూర్చోబెట్టుకొని కబుర్లు చెప్తారు" అంది ఆయా.

భరత్‌కి కొంచెం కోపం తగ్గింది.

పిల్లి తగువు పిల్లి తగువు కోతి తీర్చిన

జున్న ముక్క కథ చెప్తూ భరత్‌ని భోజనం చేయించింది ఆయా.

ఆయాకు ఆ పిల్లాడంటే ఎంతో జాలి.

తల్లీ తండ్రీ– కావలసినంత డబ్బూ- నౌకర్లూ- కార్లూ– ఉండి కూడా తల్లి ప్రేమ కోసం మొహం వాసిపోతున్న ఆ నిరుపేదను చూస్తుంటే ఆమె హృదయం కరిగి నీరవుతుంటుంది.

తండ్రికి ఎన్నో వ్యాపారాలు- వ్యాపకాలు- క్షణం తీరికలేని పని. తల్లి ఉదయం ఎనిమిది గంటలకు డైనింగ్ టేబిల్ దగ్గర కూర్చుని "ఆర్యూ రెడీ భరత్" అంటుంది.

టిఫిన్ తిన్నాక బుగ్గ మీద ముద్దు పెట్టించుకుంటుంది, అంతే.

"ఆయా బాబుని తీసికెళ్ళు లైమై పోయింది" అంటుంది.

భరత్‌కు అమ్మఒడిలో కూర్చోవాలనీ- బడిలో జరిగిన విశేషాలు చెప్పాలని- మాస్టారి మంచితనాన్ని పొగడాలని– తనని ఎందుకు గుడ్ అన్నారో వివరించాలని- ఎంతో ఉత్సాహంగా యింటికి వస్తాడు. కానీ ఇంటి దగ్గర ఆయా వాళ్ళ తప్ప ఎవరూ వుండరు. ప్రాణంవుసూరుమంటుంది.

మమ్మీ, డాడీ వచ్చేటప్పటికి ఏడయింది.

శర్మిలకు పార్టీకి ఏ చీర కట్టుకోవాలో తేలడంలేదు. గాబరా పడిపోతోంది.

అరిటాకు పచ్చరంగు చీర కట్టుకుందామనుకుంది. కాని మేచింగ్ వుంగరంలో రాయి పడిపోయింది.

బీరువాలోంచి ఓ పాతిక చీరలు తీసి మంచంమీద పడేసింది. మిసెస్ బర్నాలా వాళ్ళ తమ్ముడు ఫారిన్ నుంచి తెచ్చిన పాలపిట్ట రంగు చీర కట్టుకొస్తుంది. ఫారిన్ బ్రా- ఫిగరంతా చక్కగా కనిపిస్తుంది. అందరికళ్లూ ఆవిడ మీదే వుంటాయి.

తను పట్టు చీర కట్టుకెళ్తే అమ్మమ్మలా వుంటుంది.

"మమ్మీ నన్నెత్తుకోవా". భరత్ మమ్మీ నడుం చుట్టూ చేతులు వేసి గట్టిగా పట్టుకున్నాడు.

మమ్మీ ఒక్కసారి చిరాగ్గా భరత్ వైపు చూసి "నువ్వింకా పడుకోలేదా! ఆయా" గట్టిగా అరిచింది శర్మిల.

ఆవిడ ఒంటి మీద పామును చూసినట్టు భరత్ చటుక్కున చేతుల్ని వెనక్కి తీసుకున్నాడు.

"ఆయా ఒద్దులే. నేను పడుకుంటాను" భరత్ మమ్మీ మొకం వైపు చూడకుండా వెళ్ళిపోయాడు.

మమ్మీ భరత్ మాటలకు ఒకసారి విస్తుపోబోయింది.

కానీ అంతట్లోనే డాడీవచ్చి

"నీ చీర సెలెక్షన్ ఇంకా అవలేదా- హారిబుల్" అంటూ హడావిడి చేసేసు.

ఆ సందట్లో భరత్ మాట అడుగున పడిపోయింది.

కారు వెళ్ళిపోయిన శబ్దం వినిపించినంతవరకు- భరత్‌కి నిద్రపట్టలేదు. ఇంకా చాలాసేపు నిద్రపట్టలేదు.

నిద్ర పట్టలేదని తెలుస్తే ఆయా కథ చెప్తానంటుంది.

ఆయా చూపించే జాలి అతనికి ముల్లులా గుచ్చుకుంటుంది.

పాపం ఆయా చాలా మంచిది

భరత్ ఉదయం స్కూలుకి వెళ్ళేటప్పటికి మమ్మీ లేవలేదు. సాయంత్రం స్కూలు నుంచి వచ్చేటప్పటికి- మమ్మీ ఇంట్లో లేదు. ఆయా డాడీ పంపించిన పోలీసు బొమ్మను భరత్‌కు అందించింది. ఒక పావుగంటకే విసుగొచ్చి అక్కడే పడేసేడు.

ప్రక్కింట్లో పిల్లలు ఆడుకుంటున్నారు.

పెంకు ముక్కలు ఒకదాని మీద ఒకటి దొంతరగా పెట్టి చూస్తూ గిరి గీసింది వాళ్ళమ్మ.

చెరోవైపూ దూరంగా నిలబడి శ్యాం, గీతా బంతితో పెంకుల్ని కొడుతున్నారు.

ఎవరి బంతి పెంకులకు తగిలితే వాళ్ళ చప్పట్లుకొట్టి కేరింతలు కొడుతున్నారు.

"ఆయా మనం వాళ్ళింటి కెళ్దామా కాసేపు" ఎంతో ఉత్సాహంగా అడిగాడు భరత్. వాళ్ళ ఆట తాలూకు ఉత్సాహం అతని కళ్ళల్లో ప్రతిఫలిస్తుంది.

బాబు ముఖంలోని రిక్వెస్టుకి చలించిపోయి నిస్సహాయంగా నిలబడింది ఆయా

క్రింది అంతస్థు వాళ్ళతో తిరగడం అమ్మగారికి ఇష్టం వుండదు. ఆవిడకు యిష్టంలేని పని చేస్తే- యింకేం మాట్లాడకుండా, నెల జీతం అంతా చేతిలో పెట్టి వెళ్ళిపో అంటుంది.

శ్యాం, గీత గట్టిగా నవ్వుతున్నారు.

వాళ్ళ నాన్న వచ్చేరు. ఏదో తింటూ అల్లరి చేస్తున్నారు. నాన్న చుట్టూ చేరి కేరింతలు కొడుతున్నారు.

వాళ్ళెంత ఆనందంగా వున్నారు.

డాడీకి డబ్బు పిచ్చి. అదంతా తనకేనట. ఆయా చెప్పింది. తనకెందుకు అంత డబ్బు? తను సంపాదించుకోలేడా- హాయిగా వుద్యోగం చేసుకోలేడా- క్షణం కూడా తీరిక లేకుండా వీళ్ళకి సంపాదన ఏందుకు?

తను లేకపోతే వీళ్ళు ఎవరి కోసం సంపాదిస్తారు?

తను చచ్చిపోతే–?

చచ్చిపోయాడని ఫోన్ చేస్తే మమ్మీ పార్టీ లోంచి రాదు.

"ఇంటికెవరొచ్చి ఏం చేస్తారు ఏర్పాట్లు కానివ్వండి వస్తాను" అంటుంది.

భరత్‌కి ఏడుపు రాలేదు ఏడుపు లాంటి నవ్వొచ్చింది.

గాజు కళ్ళలాగ మొహం కళావిహీనం అయిపోయింది.

"నిద్ర రావటం లేదా బాబూ" అడిగింది ఆయా.

"లేదు ఆయమ్మా" అతని గొంతు వేదనగా వుంది.

"ఈ మాత్రేసుకొని పడుకో బాబ్జీ" నల్లటి గోళీ యిచ్చింది ఆయా.

భరత్ పడుకున్నాడు. మృత్యువు లాంటి నిద్ర. తల్లి పక్కన వెచ్చగా నిండుగుండెతో పడుకోవలసిన భరత్.

కాబోయే లక్షలకధికారి- ప్రేమకు నోచుకోలేని బికారి- నల్లమందు మింగి చొంగ కారుస్తూ నిద్రలోకి జారిపోయాడు. ●



నోట్సు తెచ్చుకోడానికి లావణ్య ఇంగ్లీషు డిపార్టుమెంట్‌లోకి వెళ్లింది. సాయంత్రం సమయం. కుర్చీలు ఖాళీగా వున్నాయి. ఓ మూల జవాను, యింగ్లీషు ట్యూటర్ ప్రదీప్ మాట్లాడుకుంటున్నారు.

"తిరుగుతూనే వున్నాను సార్! ఎక్కడా దొరకడం లేదు. ఇళ్లకి మా గిరాకీగా వుంది. గాంధీనగర్‌లో ఖాళీ వుందని తెల్సింది. ఇప్పుడు పోయివస్తాను సార్ ఖాళీగావుంటే మీదగ్గరకి వస్తాను." అన్నాడు జవాను.

"తొందరగా చూడు.... హోటల్లో ఏం బాగా లేదు."

ప్రదీప్ ఆ కాలేజీలో ఫ్రెష్‌గా అపాయింటయ్యాడు. హోటల్లో దిగాడు. వారమయినా రూం దొరకలేదు.

లావణ్యని చూసి "ఏం కావాలి?" అనడిగాడు.

లావణ్య నోట్స్ తీసుకుని బయటకి వచ్చింది. గేటుదగ్గర ఆమెకోసం కారు వచ్చి వున్నది.

ఔట్‌హౌస్ ఖాళీగావుందని లావణ్యకి జ్ఞాపకం వచ్చింది. ప్రదీప్‌కి చెబుదామనుకుంది. వదిన్ని అడిగి చెప్పవచ్చనుకుంది.

ఇంటికి రాగానే వదినకోసంచూసింది. అరుంధతి క్లబ్‌కివెళ్ళింది. లావణ్య షవర్ కిందస్నానంచేసి బాల్కనీలో కూర్చుంది. నాయర్ టీ, బిస్కట్లు టీపాయ్ మీద పెట్టి వెళ్ళిపోయాడు. వెన్నెలగా వుందని, బాల్కనీలోని లైటు తీసివేసింది.

లావణ్య కిరవైయేళ్ళు.. అందం లేకపోయినా నగిషీల వల్ల ఆకర్షణగా కనబడుతుంది. ఆ వయసు వరదలాంటిది. రొద పెడుతుంది. డబ్బుంది గనుక కోరిన అలంకారం ధరించగలదు

ఆమెకి తల్లీ తండ్రీ లేరు. కాని ఆలోటు తెలియకుండా అన్న, వదిన ఉన్నారు. అరుంధతికిద్దరూ మగపిల్లలే. చదువుల కోసం హాస్టల్స్‌లో వుంటారు. లావణ్యని ఆమె కూతురులాగే చూసుకుంటుంది.

ఇక బుచ్చిరాజు చెప్పక్కర్లేదు. చెల్లెలు ఆరోప్రాణం. బుచ్చిరాజు బిజినెస్ మాగ్నెట్. రూపాయలు తెచ్చేఎన్నో పరిశ్రమలు అతడి చేతిలో వున్నాయి. చెల్లెలికి ఘనమైన సంబంధం చెయ్యాలని ఆలోచిస్తున్నాడు.

లావణ్య వదినతో చెప్పింది రాత్రి.

"నీ కివ్వాలని వుందా?" అరుంధతి అడిగింది.

లావణ్య తలూపింది.

"అలాగేరమ్మను."

లావణ్య మర్నాడు కాలేజీకి పెందరాళే వెళ్లింది. ప్రదీప్ కోసం చూసింది. అతడింకా రాలేదు. ఫస్ట్ అవర్ అతడిదే. క్లాసు దగ్గర చెప్పడానికి ఆమెకి సిగ్గు. డిపార్ట్‌మెంట్ దగ్గర కాచింది.

ప్రదీప్ రాగానే "నమస్కారం మాస్టారూ! ఇల్లుదొరికిందా. నిన్న మీరు జవానుతో మాట్లాడటం విన్నానులెండి!" అడిగింది.

"లేదండి"

ఔట్‌హౌస్ విషయం చెప్పింది. "రెండుగదులు. విశాలంగానే వుంటాయి. మీకు సరిపోతుందా?"

"బేష్గ్గా. బ్రహ్మచారినే లెండి."

"సాయంత్రం వస్తారా? వెయిట్ చేస్తా."

"ష్యూర్, థాంక్యూ."

సాయంత్రం ప్రదీప్ అరుంధతితో మాట్లాడి, రాత్రే గృహప్రవేశం చేసాడు.



లావణ్యగది మూడోఅంతస్థులోవుంది. బాల్కనీ నుంచి చూస్తే అవుట్ హౌస్ కనిపిస్తుంది. లావణ్య ఎనిమిదింటికి లేచి బెడ్ కాఫీ తాగుతోంది. బట్టలు ఆరవేస్తున్న ప్రదీప్ కనిపించాడు. లుంగీ కట్ బనీనులో వున్నాడు. పచ్చటి బలిష్టమైన శరీరం వుదయపుటెండలో మెరుస్తోంది.

ఆమెలో కొన్ని వూహలు ప్రాలాయి. మెదిలాయి. కదలాయి. పదిహేను రోజులు!.... ఓ నెల గడిచే సరికి వాటికో రూపం వచ్చింది. ఆమె కళ్ళకి ప్రదీప్‌ని చూడాలనిపిస్తున్నాయి. కాళ్లు ఔట్ హౌస్ కేసినడుస్తాయి.

తెలియని పాఠాలు చెప్పించుకో డానికి అదో నెపం. కేవలం కుటుంబంకోసం.

పరిచయం పెరిగింది. పాఠాలు వెనక పడ్డాయి.

కూరలు, టిఫెన్లు నాయర్ ద్వారా ప్రదీప్‌కి అందుతున్నాయి. నార్‌కి టిప్ యిచ్చింది.

ప్రదీప్‌కూడ ఆమెని శిష్యురాలిగా చూడటం మానేశాడు. ప్రియురాలయింది! మీరు—నువ్వయింది.

సినిమాలు, పిక్నిక్‌లు....తో రోజులు క్షణాల్లా పరుగు తీస్తున్నాయి.

రెండు ఆయువ హృదయాల్లో రగిలే, సంచలనం 'ప్రేమ' గా ముద్రపడింది. ప్రేమమైకం. ప్రేమేనిజం. ప్రేమకోసం ఒకరికొకరు

అంతా ప్రేమ మయం.

ఆ తీయతీయటి క్షణాలు సొంతం చేసుకోవాలనిపించింది. శాశ్వతం చేసుకోవాలనిపించింది.

ప్రేమకి తుది తీర్పు పెళ్లి.

వాళ్లు ఆ భావనలో వుంటుండగా ....

న్నాయ ఓ రోజున కోడికూర. స్వీట్లు, సాంబారు క్యారేజీలో పెట్టుకుని వెళుతుండగా, అరుంధతి ఎదురైంది.

"ఎవరికి?" ఆరాతీసింది.

"మాస్టారుగారికి. చిన్నమ్మగారిమ్మన్నారు."

"తీసుకెళ్ళు."

ఇన్నాళ్ళుయిది అరుంధతికితెలియదు. ఇప్పుడు తెల్సింది. కాని లావణ్యనుఅడగ లేదు.

అరుంధతి ఆలోచించగలదు. ఇద్దరు అపరిచితులమధ్య యిలాఎందుకు జరుగుతోంది: ఏదో యిష్టం వల్ల. అది ఎక్కడికి దారితీయగలదో ఆమెకి తెల్సు. భర్తకి చెప్పింది.

బుచ్చిరాజు యింటి విషయాలేం పట్టించుకోడు. అన్నీ అరుంధతి చూసుకుంటుంది,

"అయితే ఏమంటావ్?" ఏమీ తెలియనట్లు అడిగాడు.

"నన్నడుగుతారేం!" మీ చెల్లెల్ని అడగండి."

బుచ్చిరాజుకి తెలియకకాదు. అప్పటికే లోపల ఆలోచిస్తున్నాడు. ఇది అపశృతిగా తోచింది. లావణ్యపెళ్లి 'ఓరాకుమారునితో' అట్టహాసంగా జరగాలి! ఇలాంటి చవక సంబంధమా? అతడికి మాత్రం రుచించ లేదు.

"లావణ్యని అడిగావా?"

"నేనేం అడగ లేదు."

"నువ్వేం అడక్కు," ఇదంతా ఆ రాస్కెల్ చేస్తున్నాడు.

"మీ చెల్లాయీ జాణే" అరుంధతి నవ్వింది.

"ష. అది చిన్నపిల్ల. పాలు నీళ్ళు



తెలియవు. ఆ వయసు పరుగెత్తడం నేర్పుతుంది. పడిపోవడం ఆలోచించదు."

ప్రొద్దుటే ప్రదీప్‌ని తన రూంకి రమ్మన్నాడు. వెంటనే వచ్చాడు.

"వెల్ మిస్టర్ ప్రదీప్! టేక్ ది చైర్....కాఫీయా? టీయా....ఏం తాగుతారు....

"కాఫీ...

నాయర్‌కి చెప్పాడు పిలిచి.

ప్రదీప్‌కి సంతోషంగా వుంది. లావణ్య తమ ప్రేమ సంగతి చెప్పి వుంటుంది. పెళ్ళి మాటలకి పిలిచాడనుకున్నాడు.

బుచ్చిరాజు అతడి యోగక్షేమం అడిగాడు. కుశల ప్రశ్నలు వేశాడు. కాఫీలు వచ్చాయి యింతలో.

బుచ్చిరాజుది చలిచీమ ధోరణి కుట్టేదాకా తెలియదు. ముఖ్యమైన విషయాలు చాల ప్రశాంతంగా చేస్తాడు.

"ప్రదీప్ మీ జీతం ఎంత?"

"ఎనిమిదివందలు సార్."

"ఊఁ మరి లావణ్య నెలసరి ఖర్చులే అయిదు వేలవుతాయి. ఎలా భరిస్తారు? ఖర్చులు తగ్గిస్తారా ? ఆదాయం పెంచుతారా?"

"ట్యూషన్లు చెబుతా!"

"మరో వెయ్యి. అస్తులేం లేవన్నారు కదా! అయినా చాలదే మరేం చేస్తారు? లావణ్య అడిగితే పెళ్ళయాక మోజు వుండదు గనుక నాలుగు కొడతారా!

"లావణ్యని పువ్వుల్లో పెట్టి చూసుకుంటాను.

"అవిగాలి మాటలు వాస్తవంలో డబ్బు బ్రతుకుని నిర్దేశిస్తుంది. ఈ మోజులు కలకాలం వుండవు. లావణ్య ఆకాశంలో వుంది. నువ్వు నేలమీద వున్నావు. మీ కలయిక అసంభవం నువ్వు ఎదగలేవు ఆమె దిగలేదు. జీవితం ముళ్ళకంపగా తయారవుతుంది.

బుచ్చిరాజులో ఆవేశం పెరిగింది.

"లావణ్యని ఏదో భ్రమ పరిచావు కాని నన్ను మోసం చెయ్యలేవు. డబ్బు కోసమే లావణ్యని ప్రేమించావు. నీ ఆటలు నా దగ్గరకాదు. 'ఆత్యాశకి పోకు నీవు ఎవరివో తెలుసుకో లావణ్యని మరచి పోవాలి.

ఇక మీదట ఆమెని కల్సుకుంటే, నేనేం చేస్తానో నాకే తెలియదు. ఇవాళే యిల్లు ఖాళీచేసి పోవాలి.

"వినకపోతే.... " లేచి దగ్గరికి వచ్చాడు" యుఅర్ ది లూజర్! సో ప్లీజ్ గెట్ ఔట్"

ప్రదీప్ ఆశలు కూలాయి. భరించలేని అవమానం అంత నీచమైన పరిస్థితి వస్తుందని అతడు వూహించలేదు.

ఇంటికి పోగానే బోరున ఏడుపు వచ్చింది.

○ ○ ○


ఔట్‌హౌస్ పనిమనిషి కడుగుతోంది లావణ్య అప్పుడే అక్కడికి వెళ్ళింది. తలుపులన్నీ తెరచి వున్నాయి సామాను లేదు.

"మాస్టారు ఖాళీ చేశారమ్మా! "

తనకి చెప్పక పోవడం ఏమిటి? హఠాత్తుగా ఎందుకు వెళ్ళిపోయినట్లు? రాత్రికూడ వుల్లాసంగా మాట్లాడాడుకదా

లావణ్యకి మనసు పాడయింది. వదిన్ని అడిగింది ఆమె జరిగింది చెప్పక 'నాకు తెలియదమ్మా' అంది.

కాలేజీకి వెళ్ళే దాకా వుద్విగ్నగా



గడిపింది. ఏమీతోచలేదు. మనసంతా ఏదో వెలితి!

ప్రదీప్ కోసం స్టాఫ్ రూం లోకి వెళ్ళింది. ప్రదీప్ టేబిల్ మీద తల పెట్టుకుని పడుకున్నాడు. మరి ఎవరూ లేరు.

"ప్రదీప్ .... ఏంజరిగింది?

"తట్టిఅడిగింది మౌనం.

"ఎందుకు ఖాళీ చేశారు?"

మాట్లాడ లేదు.

"నువ్వు చెప్పక పోతే ఎలా తెలుస్తుంది ?"

దూరంగా హెడ్ రావడం గమనించి పుస్తకాలు తీసుకుని "డబ్బుమదం మీచేత ఏదయిన చేయించగలదు" అని క్లాసుకి పోయాడు.

లావణ్య క్లాసులోనూ పరధ్యానంగా వుంది. ఏదో జరిగింది. లేకపోతే ప్రదీప్‌కి అంత కోపంరాదు.

తను తెల్సుకోవాలి!

ఇంటర్వెల్‌లో ప్రదీప్ క్యాంటీన్‌కి పోవడంచూసి "మనం బయట తాగుదాం కాఫీ" అన్నది దగ్గరకెళ్ళి.

"నేనురాను."

"రావాలి వచ్చితీరాలి .... ప్లీజ్! నలుగురిలో యిక్కడ గొడవ పడటం మంచిదికాదు.

బయటకు వచ్చి ఆటో ఎక్కారు. ఏసి హోటల్ ముందుఆగింది. మూలగా వున్న టేబుల్ దగ్గర కూర్చున్నారు! వెయిటర్ వచ్చాడు. లావణ్య ఆర్డరు ఇచ్చింది.

"నేనేంతినను మీఅన్న తిట్లతో కడుపు నిండింది."

"ఏమన్నాడు?"

ఒకటికి నాలుగు వేసిచెప్పాడు. చివర ఎఫెక్టు కోసం కళ్ళలో నీళ్ళు పెట్టుకున్నాడు. "ఈ పేదవాడ్ని మరచిపో లావణ్యా!"

లోపల అతడి గుండెలు మండుతున్నాయి. బుచ్చిరాజు చేసిన అవమానానికి సెగలు పొగలు వస్తోంది.

"మా అన్న అవమానానికి నేను క్షమార్పణ అడుగుతున్నాను. నేను నీ దాన్ని నామాటనమ్ము నన్నుకాదని అన్నయ్య పెళ్ళి చేయలేడు.

''ఏమో. నీమాట వింటాడని నమ్మకం లేదు."

"చూస్తావుగా" సవాల్ గాఅంది.

"ఆమాటలాలు నాకు వూపిరి వచ్చింది ఆమె చేయితీసి ముద్దుపెట్టుకున్నాడు."

లావణ్యయిక కాలేజికిపోలేదు. యింటి కివెళ్ళింది, అరుంధతి పల్కరించినా మాట్లాడ లేదు. తలుపేసుకుని పడుకుంది రాత్రి బుచ్చిరాజు వచ్చి బ్రతిమాలగా తలుపు తీసింది.

"మాస్టార్ని పిలిచి అవమానం చేస్తావా?"

'అన్నం తింటూ మాట్లాడుకుందాం'

"అవసరం లేదు నేను ప్రదీప్ ప్రేమించుకున్నాం అంతే కాదు ఎవరు కాదన్నా పెళ్ళి చేసుకుంటాం! అతడులేని తన్నాని భరించలేను."

విషయం తీవ్రంగా వుంది. తెగేదాకా లాగకూడదు. సున్నితంగా వ్యవహ రించాలి అనుకున్నాడు బుచ్చిరాజు.

''అలాగేనమ్మా! నీ యిష్టాన్ని కాదంటానా? నువ్వు సుఖపడేచోటేయిచ్చి చేస్తాను పెళ్ళి'' చాలా అనునయంగా చెప్పాడు.

అన్నయ్య తేలికగా ఒప్పుకోవడం ఆశ్చర్యం వేసింది.

ప్రదీప్‌కి మెలకువ వచ్చింది. ఎవరో తలుపు కొడుతున్నారు బయట లైటు వేసి తలుపు తీశాడు. బుచ్చిరాజు గంభీరంగా!

"నీకు ఢిల్లీలో వుద్యోగం రెడీగా వుంటుంది. వెంటనే బయలుదేరు, తెల్లారి యిక్కడ వుండకూడదు.

"బెదిరిస్తున్నారా?" ప్రదీప్ కోపంగా అడిగాడు.

''ఏదయినా అనుకో'' బుచ్చిరాజు చప్పట్లు కొట్టాడు కారుల్లోంచి యిద్దరు పహిల్వాన్లు లోపలకి వచ్చారు. "వాళ్ళకి హత్యలు కేవలం ఆటల్లాంటివి ఇప్పటి దాకా తొంభైతొమ్మిది చేశారు. వందో నెంబరు నీది కావాలనివుందా?"

ప్రదీప్ కి భయం వేసింది.

"పులిమీసాలని దువ్వాకురేపుయిక్కడే వుంటే, ఎల్లుండి కాలేజీలో నీ ఫోటోకి దండ. డబ్బుచెయ్యలేనిదిలేదు. లావణ్యని నీలాంటి ఉల్పాగాడికీయలేను! బ్రతకాలో చావాలో ఆలోచించుకో!''

బుచ్చిరాజు వాళ్ళతో పోయాడు.

ప్రదీప్‌కి భయంతో నిద్రపట్టలేదు లావణ్యగా పరిచయం పీకలదాకా తెచ్చింది బుచ్చిరాజు అన్నంతా చేసే లాగేవున్నాడు డబ్బు డిఫెన్సు.

స్వతః అతడు ధైర్యస్థుడుకాదు. ఇది కొత్త చోటు ఎలాంట బలగమూలేదు. సాయమూ లేదు.

రాత్రే సామాను సర్దేశాడు, రెండు రిక్షాల్లో వేసి లారీ బుకింగ్ ఆఫీసులో అప్పగించాడు.


ఓ చవకరకం లాడ్జిలో రూం తీసు కున్నాడు. పడుకున్నా నిద్రపట్టలేదు భయం భయం.

ప్రొద్దుటే లాడ్జి కుర్రాడ్ని లావణ్య కోసం కాలేజికి పంపాడు.

మూడున్నరకి లావణ్య వచ్చింది. ఆమెను పట్టుకుని ఏడ్చేశాడు.

"ఏమిటి పిచ్చి లే..."

"మీ అన్నయ్య నన్ను చంపేస్తాడు. నువ్వు లేకుండా నేను బ్రతకలేను. మనల్ని పెళ్ళి చేసికోనివ్వడు. నిన్ను యిదే ఆఖరిసారి చూడటం.



"ఛ. ఛ....అవేంమాటలు. నువ్వు లేకుండా నేనుండగలనా? ఏం చేద్దాం." చెప్పాడు.

"మీ అన్న పగబట్టిన త్రాచు. మన జీవితాల్లో నిప్పులుపోస్తాడు. ఆ అవకాశం మనం యివ్వకూడదు. ఎదురు దెబ్బతీయాలి."

"అలాగే ప్రదీప్!"

ప్రదీప్ లావణ్య ఓ ఖరీదైన హోటల్లో రూం తీసుకున్నారు. ఆమెకోసం కొత్త బట్టలు, స్వీట్లు కొన్నాడు.

ప్రదీప్‌బజారునుంచి వచ్చేసరికి ఆమె స్నానం చేసి వుంది. లవెండర్ వాసన. కొత్త తెల్లచీర కట్టుకుంది. మల్లెలుపెట్టుకుంది.

టేప్‌రికార్డర్ ఆన్‌చేశాడు. శుభవాయిద్యం

ఆమె మెడలో మాంగల్యంకట్టాడు.

"జన్మజన్మలకీ నువ్వే నా భార్యవి కావాలి లావణ్యా!"

"అంతే ప్రదీప్...."

భోజనం చేశారు. తాంబూలం వేసుకున్నారు. అతడి ఒడిలో ఒరిగిపోయింది.

అతల్లా పెనవేసుకుపోయారు. 2 = 1.

పాలు పొంగినయి, మరి పాలుపొంగినాయి. హద్దులు సరిహద్దులు దాటిపోయారు కల-వరించింది.

తెల్లవారబోతుంది.

ఇద్దరు రూం బయటకి వచ్చారు, ఇంకా చీకటిగా వుంది పాల సైకిళ్ళు మాత్రం పోతున్నాయి. గోదావరి బ్రిడ్జి మీదకి వచ్చారు. రైలింగ్ ఎక్కారు.

"మా కెమె లావణ్యా కొత్త లోకంలో కల్సుకుందాం."

లావణ్యముగ్ధ. ప్రేమ కోసమే బ్రతికింది ఈ ప్రేమకే అంతమైంది. ప్రదీప్ లేని బ్రతుకు భరించలేదు. ప్రదీప్‌ని జత చేసుకునే వాతావరణం లేదు. అన్న అడ్డు గోడ. పెళ్ళిని తాను ప్రేమతో కొలుస్తుంది అన్న అంతస్థుతో కొలుస్తాడు ఈ రేఖలు కలియవు.

అందుకే బాట మార్చుకుంది భవితవ్యం మార్చుకుంది. బ్రతుకు ముగించుకుంది

లావణ్య దూకేసింది.

ప్రదీప్ దూక లేదు రైలింగ్ దిగి టౌన్‌లోకి నడిచి పోయాడు. నన్ను చంపుతావురా బుచ్చిరాజూ! నీ చెల్లెలే చచ్చింది నీదెబ్బతో ఆమెను బ్రతికించు నీ పొగరు యిప్పుడు చూపించు నేను నీ కంటే తెలివైన వాడ్ని. నీ వేలితో నీ కన్నే పొడిచాను.


పథకం విజయవంతమైంది. అతడికి సంతోషం కలిగింది లావణ్యని ప్రేమించలేదతడు. వలవేశాడు డబ్బుకోసం, బుచ్చిరాజు ఎదురయ్యాడు. లావణ్య ద్వారా కక్ష తీర్చుకున్నాడు.


ఆ సాయంత్రం పోస్టులో బుచ్చిరాజుకో వుత్తరం వచ్చింది. ఆది లావణ్య రాసింది. "అన్నయ్యా..... నువ్వు మా పెళ్ళికి ఒప్పుకోలేదు ప్రదీప్‌ని పంపివేశావు. అందుకే అతడి లేని జీవితం భరించలేక ముగించుకుంటున్నా!"

"ఎంత పనిచేశావమ్మా?" బుచ్చిరాజుకి మతిలేదు.

ఇటు రక్తం పంచుకుని పుట్టినవాడు, అటు ప్రేమించినవాడు సంయుక్తంగా సాధించి కన్నెమనసురంపపుకోత. పిచ్చిగీత చెదిరిన పాలపుంత.

ప్రేమకి ఆమె మరోహారం బలిహారం ●





సిగ్నల్ దాటిన కథ:

చంద్రకళకు రెండు రోజుల్లో డాక్టర్ జస్వంత్‌తో ఢిల్లీలో వివాహం జరగబోతోంది. రావ్ ఎంతోకాలం తర్వాత తనింటికొచ్చిన చంద్రకళ అందానికి దాసుడయి ఆమెను పెళ్ళి చేసుకోవాలనుకున్నాడు.

డివిజనల్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్ మహీధర్ ఒకనాడు తనను ప్రేమించిన తులసిని స్టేషన్లో కలుసుకుని, తనిప్పుడు ధైర్యవంతుడినని రుజువు చేయడానికని తనింటికి తీసుకెళ్ళాడు.

ప్రమాదకరమయిన గుండెజబ్బుతో బాధపడుతున్న సుహాసినిని కూడా స్కూల్ ఎక్స్‌కర్షన్‌కి తీసుకెళ్ళింది స్వప్న. ఆమెను వెంబడించాడు భవానీ శంకర్.
వైజాగ్ బీచ్‌లో ఉండగా ట్రాన్సిస్టర్‌లో తుఫాన్ హెచ్చరిక విని ఎక్స్‌కర్షన్ అర్ధాంతరంగా ముగించుకుని తిరుగు ప్రయాణం కడుతుంది స్వప్న.

స్టేషన్‌లో చిక్కుకుపోయిన ప్రయాణీకులందరికీ భోజన సదుపాయాలు చేయటానికి ఉద్యుక్తులవుతారు. స్వప్న, పిల్లలు బయలుదేరిన రైలు తుఫానులో చిక్కుకుపోయింది.

రోజులు గడిచినా [illegible] రావటం మొదలైంది. సుహాసినికి గుండెలో నొప్పి మొదలయింది.

ఇక చదవండి!

అరుణ రైల్వే హాస్పిటల్ డెలివరీ వార్డులో బెడ్‌మీద కూర్చుని ట్రాన్సిస్టర్‌లో సైక్లోన్ తాలూకు స్పెషల్ బులెటిన్ వింటోంది.

ఆమె హాస్పిటల్లో చేరి ఇరవైనాలుగ్గంటలవుతోంది.

తనకు డెలివరీ సురో రెండు రోజులవరకూ కాదని తెలుసు. కానీ ఈ సైక్లోన్‌లో- అవసరం వస్తే హాస్పిటల్ చేరుకోవటం కష్టమవుతుందని ముందే చేరిపోయింది.

వర్కింగ్ వుమెన్ సెలవుపెట్టి ఇంట్లో కూర్చున్నా టైమ్ పాస్ చేయడం కష్టమే. అలాంటిది ఇలా హాస్పిటల్లో మూడు రోజులు గడపాలంటే ప్రాణంమీద కొస్తుంది.

రేడియోలో వస్తున్న వెదర్ బులెటిన్స్ ఆధారంగా తను- వాయుగుండం ఏర్పడటం- ఆ తరువాత అది సైక్లోన్‌గా మారటం- అది ఏటువేపు, ఎంత వేగంతో ప్రయాణిస్తుంది- సుమారుగా ఎక్కడ తీరాన్ని దాటబోతోంది- వెదర్ చార్ట్ తయారు చేసింది.

కలెక్టర్ ఆఫీస్‌కి ఫోన్‌చేసి తనక్కావలసిన ఇన్‌ఫర్మేషన్ అడిగి తీసుకుంది. అసలు తన ఉద్యోగమే అది! మీటియోరాలజీ డిపార్ట్‌మెంట్‌లో అసిస్టెంట్ డైరక్టర్‌గా

పనిచేస్తోంది! ఉద్యోగమే కాకుండా తన హాబీ కూడా అదే!

ఎందుకో తెలీదుగానీ చిన్నప్పటినుంచీ సైక్లోన్‌లంటే చాలా ఆసక్తి తనకు.

బహుశా మచిలీపట్నంలో పుట్టి పెరగటంవల్లనేమో! ఊహ తెలిసిన దగ్గర్నుంచీ ఈ తుఫానులకు తమ కుటుంబం గురి అవుతూనే ఉంది. తుఫాన్ వచ్చినప్పుడల్లా తాముండే తాటాకు పాక దెబ్బతినడం, కూలిపోవడం, ఒకోసారి ఆనవాళ్లేకుండా ఎగిరిపోవడం- తామందరూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ధూర్ధంగ్గా ఉన్న డాబాయింటికి పారిపోయి ఆశ్రయం పొందటం తరచుగా జరుగుతూనే ఉండేది.

అదీగాక తుఫానుతోపాటు ఉప్పెనకూడా వస్తుందేమోనన్న భయం ఎప్పుడూ కలుగుతూంటుంది అందరికీ!

అందుకే చాలామంది తుఫాను సమయాల్లో కుంభవృష్టికి నిండిపోతున్న నీటిని అప్పుడప్పుడు నోట్లో ఓ చుక్క వేసుకుని ఉప్పగా ఉన్నాయేమో చూస్తారు.

ఉప్పగా ఉంటే సముద్రం ఊరిమీదకి వచ్చేసినట్లు లెఖ్ఖ.

ఆ అలవాటు 1864 సంవత్సరంలో మచిలీపట్నాన్ని తాకిన ఉప్పెనవల్ల ప్రారంభమయింది.

చరిత్రలో అది చాలా భయంకరమయిన ఉప్పెనగా నిలిచిపోయింది. ఆ ఏడు అసలు వర్షాలు కుంవలేదట. అంచేత నవంబరు ఒకటో తారీఖున మేఘాలు మూసుకొచ్చి ముసురు ప్రారంభమయేసరికి అందరూ ఎంతో ఆనందించారట! ఆ రోజు మధ్యాహ్నం నుంచీ గాలీ, వర్షం ఉధృతమయిపోయాయి. అకస్మాత్తుగా చీకట్లు కూడా క్రమ్ముకొచ్చేసరికి పాఠశాలలన్నిటికీ శెలవు ఇచ్చేశారట. సాయంత్రంనుంచీ వాతావరణం మరింత బీభత్సంగా తయారయింది. రాత్రయేసరికి అంతవరకూ కనీవినీ ఎరుగని రీతితో విజృంభించింద. ఆ రోజు అమావాస్య కావడంతో సముద్రం అల్లకల్లోలంగా ఉంది, దానికి తుఫాను తోడయేసరికి సముద్రంలో కెరటాలు నాలుగు కిలోమీటర్ల ఎత్తుకు లేచి షుమారు 15 కిలోమీటర్లు దూరం భూమిని ముంచేసినయ్. ఆ రాత్రికి రాత్రి షుమారు 30,000 మంది చనిపోయారు. రెండువేలజనాభా ఉన్న గిలకలదిండి ఆనవాల్లేకుండా తుడిచిపెట్టుకు పోయింది. శివగంగ గ్రామంకూడా శ్మశానంగా మారిపోయింది. మచిలీపట్నంలో ఎక్కడ చూసినా శవాలే! కలెక్టర్ - మిగిలిన కొద్దిమంది సహాయంతో శవాలన్నిటినీ- నగరం మధ్య ఉన్న ప్రదేశంలో సమాధి చేసారు. ఆ ఉప్పెన మృతుల చిహ్నంగానే ఇప్పటి కోనేటి సెంటర్ రూపొందింది. ఆ విషాద చిహ్నాన్ని మార్చడానికిగానీ, మరో విధంగా చేయడానికి గానీ ఎవరికీ అధికారంలేదు.

తనకు అప్పటినుంచీ ఆలోచనలే! ఈ తుఫానులు ఎక్కువగా మచిలీపట్నం దగ్గరే ఎందుకు తీరాన్ని దాటుతుంటాయ్? మిగతా చోట్ల అంతగా ఎందుకుండవు? ఈ ప్రశ్నలకు అప్పట్లో సమాధానం ఎవరూ చెప్పలేకపోయారు. తనే ఆసక్తికొద్దీ కాలేజీకొచ్చాక లైబ్రరీలో చాలా పుస్తకాలు చదివి తెలుసుకుంది.

తుఫాను గాలులు సముద్ర తీరాన్ని దాటేటప్పుడు ఆతీరంలో లోతు తక్కువ ఉన్నట్లయితే సముద్రతరంగాలు తేలిగ్గా ఆ గాలులకు ప్రభావితం అయి భూమి మీదకు ఎగసిపడతాయ్. నదులు సముద్రంలో కలిసేచోట- ఒండ్రుమట్టి కొట్టుకు పోయి తీరప్రాంతంలో సముద్రంలో లోతు తగ్గిపోయే అవకాశం ఉంటుంది.

అప్పుడు అర్థమయింది తనకు. కృష్ణానది సముద్రంలో కలిసేచోటు కనుక మచిలీపట్నం తీరంలో లోతు తక్కువ.

తన కోరికకు తగ్గట్టుగానే తనకు మీటియోరాలజీ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగం లభించేసరికి మరింత శ్రద్ధగా అన్నీ తెలుసుకోగలిగింది.

"హలో డియర్!"

ఆలోచనల్లోంచి బయటపడి ఎదురుగ్గా నిలబడ్డ రాధాకృష్ణ వంక చూసి ఆశ్చర్యపోయిందామె.

"ఏమిటంత సడెన్‌గా వచ్చారు?"

"నీతో మా డిపార్ట్‌మెంట్‌కి చాలా పెద్దపని వచ్చింది" అన్నాడతను నవ్వుతూ.

"ఏమిటది?"

"అన్నీ చెప్తానుగానీ ముందు మనం స్టేషన్ కెళ్ళాలి,"

"ఆయామ్ రడీ! బోర్‌కొట్టి చచ్చిపోతున్నానిక్కడ?" అందామె లేచి తన చేతిలోని చార్ట్ పక్కన పడేస్తూ.

ఇద్దరూ డాక్టర్‌తో చెప్పి వాన్‌లో స్టేషన్ చేరుకున్నారు. అక్కడ ఆమె కోసం వీల్ చైర్ రడీగా ఉంది. అరడజనుమంది పోర్టర్లు కూడా సంసిద్ధంగా ఉన్నారు— మోసుకుంటూ తీసుకెళ్ళడానికి!

"ఇదెందుకు?" ఆశ్చర్యంగా అడిగిందామె.

"నువ్వు అన్ని మెట్లెక్కి దిగటం మంచిదికాదని మా డి. ఆర్. ఎమ్. ఎరేంజ్ చేశారు-" చెప్పాడు రాధాకృష్ణ.

ఓవర్ బ్రిడ్జ్‌మీదనుంచీ మెయిన్ ప్లాట్‌ఫారమ్స్ చేరుకోడానికి పావుగంట పట్టింది. గాలీ వర్షంలో నడవడం సాధ్యం కావడంలేదు కూలీలకు. అక్కడ చేరే లోగా ఆమె కప్పుకున్న బ్లాంకేట్ పూర్తిగా తడిసిపోయింది.

స్టేషన్ సూపరింటెండెంట్ రూమ్‌లో ఆమె కోసం కుషన్డ్ సోఫా ఏర్పాటు చేయించాడు రావ్.

"సారీ మేడమ్! మిమ్మల్ని చాలా బాధ పెట్టాల్సివచ్చింది" అన్నాడు రావ్ చిరు నవ్వుతో. అరుణ కూడా నవ్వింది.


"ఫరవాలేదండీ! పాపం— ఆ చిన్నపిల్లలు వరదలో చిక్కుకుపోయారని తెలి శాక నాకెంతో ఆందోళన మొదలయింది. ఇప్పుడు మీకేం వివరాలు కావాలో అడు గుతే చెప్తాను" అంది ఆతృతగా.

"మామూలు పరిస్థితుల్లో అయితే సైక్లోన్ ముగిసేవరకూ ఎవరూ ఏమీ చేయలేము గనీ- రాధాకృష్ణగారు ఇందాక అదేదో Eye of the Cyclone అనేది ఒకటుంటుందనీ, ఆ సమయంలో పిల్లల్ని రక్షించవచ్చనీ అన్నారు.

"మీరు పూర్తి వివరాలిస్తే మేము సైక్లోన్ ముగిసేవరకూ ఆగకుండా రెస్క్యూ ఆపరేషన్స్ ప్లాన్ చేస్తాము" అన్నాడు రావ్.

అరుణకు పరిస్థితి పూర్తిగా అర్థమయిందిప్పుడు.

"వాయుగుండం గురించి మీకు తెలుసుకదా? వాయుగుండం దశలో గాలీ వర్షపాతం షుమారు మూడొందలు కిలోమీటర్ల వ్యాసంతో గుండ్రంగా ఉంటుంది. దానికి సెంటర్ పాయింట్ ఒకటుంటుంది. ఆ సెంటర్ పాయింటే తుఫాను చేరు కునేసరికి కన్నుగా తయారవుతుంది. ఈ Eye of the Cyclone ఒకోసారి చిన్నదిగా 5 కి.మీ. వ్యాసంతో ఉండవచ్చు. లేదా అతి పెద్దదిగా 40 కిలోమీటర్ల వరకూ కూడా ఉంటుంది. ఈ కన్ను చుట్టూ భీకరమయిన గాలులూ, వర్షపాతం ఉంటాయిగానీ- కన్ను ఏరియాలో మాత్రం గాలీ వానా ఏమీ ఉండవ్! చాలా ప్రశాంతంగా ఉంటుంది. చుట్టూ ఉన్న భీకరమయిన వాతావరణాన్ని దాటి కన్నులో కెళ్ళటం కష్టంగానీ- ఒకవేళ వెళ్ళగలుగుతే చాలా అద్భుతమయిన దృశ్యం చూడ వచ్చు. పగలు సూర్యుడు శుభ్రంగా కనబడతాడు. రాత్రుళ్ళు ఆకాశంలో నక్షత్రాలు కనబడతాయ్" అంటూ ఆమె కాగితం అడిగి తీసుకుని తుఫాను, కన్ను బొమ్మ గీసి చూపించింది వారికి!



"తుఫాన్ తీరాన్ని దాటినప్పుడు సాధారణంగా తీవ్రమయిన సైక్లోన్ గాలులు ఉత్తర దిశనుంచీ వీస్తాయి. ఆ గాలుల తర్వాత కన్ను ప్రవేశిస్తుంది. కన్ను ప్రవేశించిందనడానికి గుర్తు ఏమిటంటే గాలి పూర్తిగా ఆగిపోతుంది. వర్షం కూడా ఉండదు. మేఘాలు కన్పించవు. ఆకాశం తెల్లగా కనబడుతుంది. కన్ను వ్యాసాన్ని బట్టి ఈవాతావరణం అయిదునిమిషాలనుంచీ గంటన్నర వరకూ ఉంటుంది. ఒకసారి కన్ను దాటిందంటే మళ్ళీ పెద్ద ఎత్తున గాలులు, కుంభవృష్టి మొదలయిపోతాయి. ఒకోసారి కన్ను దాటకముందు వీచే గాలుల కంటె- తర్వాత వీచేగాలులు ఎక్కువ నష్టం కలుగజేస్తాయి. అలా అయిదారుగంటల బీభత్సం తర్వాత తుఫాన్ క్షీణించిపోతుంది..." రావ్ మొఖంలో ఆశ కనిపించింది.

"అయితే ఆ కన్ను ఈ ఏరియా దాటే సమయంలోనే మేము వాళ్ళందరినీ ఆ వరదనుంచీ సురక్షిత ప్రాంతానికి చేర్చగలగాలి! అంతేకదూ?" అడిగాడు రావ్.

"అదొక్కటే దారి అని నేననుకుంటున్నాను" అందామె ఆలోచిస్తూ.

"మరి ఈ తుఫాన్ కన్ను వాతావరణం ఎంతసేపుంటుందో చెప్పగలవా?" అడిగాడు రాధాకృష్ణ.

"అది కన్ను వ్యాసం మీదా, తుఫాను ప్రయాణించే వేగంమీదా ఆధారపడి ఉంటుంది. నేను ఫాలో అవుతున్న వివరాలనుబట్టి షుమారు గంట సేపు పట్టవచ్చు"

బయట గాలిఉధృతం మరింత ఎక్కువయిపోవటం తెలుస్తూనే ఉంది. హఠాత్తుగా తలుపులు గట్టిగా బాదిన చప్పుడయింది.

రంగనాయకులు వెళ్ళి తలుపులు తెరిచాడు. కొంతమంది ప్రయాణీకులు లోపలకు జొరబడి - గాలి జొరబడకుండా మళ్ళీ తలుపులు మూసేశారు.

"అక్కడ ఆడాళ్ళు, పిల్లలూ నిలబడ్డానికి చోటు లేక అవస్థ పడుతూంటే మీకేం సంబంధం లేదా సార్? కొంచెం మానవత్వం ఉండాలండీ! ఆడంగులను కొంతమందిని ఈ గదిలో కూర్చోబెడితే ఎంత మర్యాదగా ఉంటుంది?" అన్నాడో లాల్చీ పైజమా పెద్దమనిషి రంగనాయకులనుద్దేశించి.

"ఓ.కె. రంగనాయకులూ! లెట్ దోజ్ లేడీస్ ఆక్యుపయ్ దిస్ రూమ్" అన్నాడు రావ్ చప్పున కల్పించుకుని.

"థాంక్యూ సార్! థాంక్యూ వెరీమచ్" అంటూ అక్కడినుంచి వెళ్ళిపోయారతను. మరికొద్ది నిమిషాల్లో ఆడాళ్ళు, పిల్లలూ వచ్చి ఆ రూమ్‌లో సగభాగం ఆక్రమించేసుకున్నారు.

"చూశారా! eye of the cycloneకి ఇప్పుడు అతిసమీపంగా ఉన్నామన్న మాట మనం! అందుకే సివియర్‌గా ఉన్నాయ్ గాలీ, వానా - " అంది అరుణ

"యూ ఆర్ కరెక్ట్ - గాలి డైరక్షన్ కూడా ఉత్తరానికే ఉంది" అన్నాడు రాధాకృష్ణ

"అంటే ఇంకొద్దిసేపట్లో Eye పాస్ అవటం ప్రారంభిస్తుందన్న మాట!"



అన్నాడు రావ్ స్వగతంగా.

"యస్సార్ ! మనం వెంటనే రడీ అవుతేగాని - ఆ టైముకి ఖచ్చితంగా స్టార్టవటం సాధ్యంకాదు...." అన్నాడు మహీధర్.

"మన ట్రైలర్ రడీగా ఉందికదు ?" అడిగాడు రావ్ లేచినిలబడుతూ.

"ఉందండి!"

"బోట్స్ అన్నీ అందులోనే తీసికెళ్ళాలి !- అన్నట్లు మనతో పాటు ఓ డాక్టర్‌ని కూడా తీసుకెళ్ళటం మంచిదనుకుంటాను. వాడ్డూయూ సే \రాధాకృష్ణ?"

యస్సార్ ! డాక్టర్ ఉండటం చాలా అవసరం !" అన్నాడు రాధాకృష్ణ.

"కానీ ఇందాక వచ్చిన హార్ట్ స్పెషలిస్టు రాంజీరావ్‌గారు తప్పితే వేరే డాక్టర్లెవరున్నారిక్కడ ?" అడిగాడు మహీధర్.

"అయితే మళ్ళీ డాక్టర్ రాంజీరావ్‌నే రిక్వెస్ట్ చేద్దాం!"

మరుక్షణంలో ప్లాటు ఫారం మీద మళ్ళీ ఎనౌన్స్‌మెంట్ వినిపించసాగింది.

"డాక్టర్ శ్రీరాంజీరావ్ మీరు దయచేసి వెంటనే స్టేషన్ సూపరింటెండెంట్-గారిని కలుసు కోవలసిందిగా ప్రార్థిస్తున్నాము.

"డాక్టర్ శ్రీరాంజీరావ్! యూ ఆర్ రిక్వెస్టెడ్ టు మీట్ స్టేషన్ సూపరింటెండెంట్ ఇమీడియట్లీ!"

కిటికి అద్దం కొంచెంగా ఎత్తి స్టేషన్ ప్లాట్‌ఫారం వేపే చూస్తున్న కుర్రాడు ఆ ఎనౌన్స్‌మెంట్ వినగానే ఆనందంతో పొంగిపోయాడు.

"డాడీ - డాడీ" అంటూ పక్కనే నిద్రపోతున్న రాంజీరావ్‌ని కుదిపేయసాగాడు.

"యస్-" అన్నాడు రాంజీరావ్ నిద్రమత్తులో

"మిమ్మల్ని మళ్ళీ పిలుస్తున్నారు డాడీ!"

రాంజీరావ్‌కు నిద్రమత్తు వదలిపోయింది.

"ఎవరు?" అనడిగాడు ఆత్రుతగా.

"వాళ్ళే డాడీ! స్పీకర్‌లో ఎనౌన్స్ చేస్తున్నారు...."

రాంజీరావ్ లేచి కూర్చుని తనుకూడా కిటికి దగ్గరకు జరిగి వినడానికి ప్రయత్నించ సాగాడు.

గాలి శబ్దం ఎక్కువయి పోవడంతో ఎనౌన్స్‌మెంట్ సరిగ్గా వినిపించటం లేదు.


"డాక్టర్ రాంజీరావ్" అన్నది మాత్రం స్పష్టంగా వినబడుతుంది.

అతనికి చిరాకేసు కొచ్చింది.

"నిద్ర పోనీకుండా ఏమిటి న్యూసెన్స్?" అనుకున్నాడుగాని అంతలోనే అతనిలోని మానవత్వం మేలుకుంది.

లేచి లైటు వెలిగించుకొని నైట్ ఓవర్ కోట్ వేసుకొని కారేజ్ డోరు వేపు నడవసాగాడు,

★ ★ ★



నీళ్ళు స్లీపర్ కోచ్‌లో మధ్య బెర్తువరకూ పెరిగి పోయాయ్.

భవానీశంకర్, స్వప్నా మధ్య బెర్త్ మీదున్న పిల్లలందరినీ ఎత్తుకొని పై బెర్తు మీదకు చేర్చసాగారు.

స్వప్న మొఖంలో కళ లేదు.

తామంతా ఇంకొద్దిసేపట్లో చనిపోవడం తథ్యమని తెలిసిపోతూనే ఉంది దుఃఖం ఆపుకుంటూ రేనీ సిస్టర్ వేపు చూసిందామె.

ఆమె మొఖంలో ఎలాంటి భావంలేదు, మతి చలించిన దానిలా పిచ్చిచూపులు చూస్తోంది.

భవానీశంకర్ అందరికీ ధైర్యం చెప్తున్నాడు గానీ నిజానికి పరిస్థితి ఏ మాత్రం ఆశాజనకంగా కనిపించటం లేదు.

నీటి మట్టం త్వరగానే పెరుగుతోంది గానీ- రాను రాను అంత త్వరగా పెరగటం జరగదు. ఎందు కంటే ఎత్తు పెరిగిన కొద్దీ-నీరు ఆక్రమించే వైశాల్యం పెరిగి పోతూంటుంది.

అయితే — నెమ్మదిగా నీటి మట్టం పెరిగినా - మరో గంటకో, గంటన్నరకో లేదా ఇంకొంచెం ఎక్కువ సమయానికో నీళ్ళు పై బెర్తు చేరుకోవటం ఖాయం.!

అప్పుడు మరో పరిస్థితి కూడా ఎదురవుతుంది.

అది పీల్చేగాలి ——

పైన బోగీ కప్పు, మిగతా అన్ని వేపులా నీళ్ళు నిండే సరికి ఆ కాస్త ప్రాంతంలో ఆక్సిజన్ అయిపోయి, కార్బన్‌డైఆక్సైడ్‌తో నిండిపోతుంది.!

ఎటూ తోచటం లేదతనికి.

పై బెర్తులమీద క్రిక్కిరిసి పోయి కూర్చున్నారందరూ. ఎవరు కొంచెం

బాలెన్స్ తప్పినా నీళ్ళల్లోపడి మునగడం ఖాయం ! అయితే కారేజ్ లోపలే ఉంటారు గనుక తను పైకి లాగి రక్షించగల అవకాశం ఉంది.

భవానీశంకర్ ఊహించినదంతా తప్పు అని తెలియటానికి ఓ అరగంటసేపు మాత్రమే పట్టింది.

మధ్య బెర్తు పూర్తిగా మునిగిపోయి మరో రెండుంగుళాల ఎత్తువరకూ వచ్చేసినయ్ నీళ్ళు.

హఠాత్తుగా స్వప్న రెండుచేతులతో తన మొఖం కప్పుకొని వెక్కి వెక్కి ఏడ్చేయసాగింది.

తన దుఃఖమంతా కేవలం ఈ పసివాళ్ళ గురించే !

ఏం పాపం చేసుకున్నారని ఇలాంటి దారుణమయిన పరిస్థితిలో పడేశాడు భగవంతుడు ?

భవానీశంకర్ ఆప్యాయంగా ఆమె భుజం మీద చేయి వేశాడు.

"స్వప్నా - ఏడవకు" అన్నాడు గొంతు పెగుల్చుకొని. అతని మొఖంకూడా వివర్ణమయిపోసాగింది. వాళ్ళందరినీ చూస్తుంటే అక్కడినుంచి ఎలాగోలా ఈదుకుంటూ వెళ్ళి ఏ చెట్టో, ఏకొమ్మో పట్టి తనప్రాణం తను కాపాడుకోగలడన్న ధైర్యం తనకుంది. కానీ వీళ్ళందరిని ఇలాంటి దారుణమయిన పరిస్థితిలో వదలి వెళ్ళటం మానవత్వమెలా అవుతుంది ?

ఆఖరి శ్వాసవరకూ వారిని రక్షించడానికి ప్రయత్నించాల్సిందే. ఒకవేళ వారితోపాటు తనకూ ముప్పు కలిగితే—అందుకు తను చింతించడు.

హఠాత్తుగా పాప బిగ్గరగా అరచింది.

"టీచర్ - సుహాసినిని చూడండి—"

అందరూ ఉలిక్కిపడి సుహాసిని వేపు చూశారు ఆమె ఆయాసంతో ఒగుర్స్తోంది. శ్వాస సరిగ్గా అందటంలేదు. ఆమె కళ్ళవెంబడి నీళ్ళు రాలిపోతున్నయ్— "అమ్మా – అమ్మా-" అంటూ విలపిస్తోందామె.

ం ం ం ం ం ం

రాధ కెవ్వున కేకవేసి నిద్రలోనుంచి లేచి కూర్చుంది.

చలపతి ఉలిక్కిపడి తనూలేచాడు. రాధ వణికిపోతోంది. ఆమె కళ్ళవెంబడి నీళ్ళు కారిపోతున్నాయ్.

"రాధా ! రాధా!" గాబరాగా పిలిచాడు చలపతి ఆమె భుజాన్ని పట్టి కుదుపుతూ.

"ఏమండీ - మన సుహాసిని ఏడుస్తూ 'అమ్మా, అమ్మా' అని పిలుస్తోన్నట్లు కల వచ్చిందండీ! ఎలావుందో, ఎక్కడ ఉందో! పాపిష్టిదాన్ని ! ఈ ఎక్స్కర్షన్‌కు పంపకపోయినా బాగుండేది." చిన్నపిల్లలా ఏడ్చేయసాగిందామె.

చలపతికి ఆమెనెలా ఓదార్చాలో అర్థం కావటంలేదు.

"నువ్వొట్టి పిచ్చిదానిలా ఉన్నావ్ ! కలొస్తే ఇంత గాబరా పడతారా ఎవర



యినా"

వాళ్ళ టీచర్సు జాగ్రత్తగా చూచుకుంటార్లె! సుహాసిని గుండె జబ్బుగురించి స్వప్న టీచరుకు అన్నీ వివరంగా చెప్పాంకదా! అనునయంగా అన్నాడతను.

"కొద్ది సేపటిగ్గాని రాధ దుఃఖం ఉపశమించలేదు.

"ఏమోనండీ! ఈ సైక్లోన్‌తో దానికేమయినా అయితే ఎవరు మాత్రం ఏంచేయగలరు ?" అంది కన్నీరు తుడుచుకుంటూ.

o o o o o o o

రామ్మోహన్ మస్తాన్రావ్ కొండ దిగటం చాలా కష్టమయి పోయింది. గాలీ వర్షం మరీ విజృంభించినయ్ ఇప్పుడు. పైపెచ్చు తమతోపాటు టి. సి. ఎమ్ శ్రీమన్నారాయణనుకూడా కిందకు దిగేందుకుసహాయం చేయవలసివస్తోంది. అతనికి మామూలుగా నడవటానిక్కూడా సాధ్యపడటంలేదు. అతనిని వాళ్ళ ఇంటిదగ్గర వదలి స్టేషన్ చేరుకునేసరికి అక్కడి దృశ్యం మరింత భయంకరంగా కనిపించింది,

ప్లాట్ ఫారం కింది రైల్వే ట్రాక్ పూర్తిగా నీళ్ళల్లో మునిగిపోయిఉంది. ఆ నీళ్ళు చూస్తూంటే వర్షపు నీళ్ళల్లా కనిపించటంలేదతనికి,

వర్షపు నీళ్ళయితే ట్రాక్ ఇంత తొందరగా మునిగిపోదు.

తప్పక ఇది బుడమేరు వరదే !

చిన్నాపురం స్టేషన్ ఇరవై అయిదేళ్ళ క్రితం కట్టారుట. అప్పటి నుంచీ ఇంతవరకు బుడమేరు వరద స్టేషన్ వరకు చేరుకోలేదట,

అతనికి భయం వేసింది.

ఇంత ఎత్తు ప్రదేశంలో ఉన్న స్టేషన్ వరకూ వరదనీరు వచ్చేసిందంటే- ఆ ట్రైన్‌లో ఉన్నవాళ్ళు ఇంకా ప్రాణాలతో ఉండటం సాధ్యపడుతుందా ?

అతనికేం చేయడానికి తోచలేదు.

తను డివిజన్‌కి మెసేజ్ అయితే ఇవ్వగలిగాడు గానీ - వాళ్ళు సైక్లోన్‌లో ఇక్కడికెలా చేరుకుంటారు? సైక్లోన్ పూర్తిగా తగ్గుతేగానీ రాలేరు. అప్పుడు వచ్చినా ఉపయోగం ఏముంటుంది? ఆ పసివాళ్ళ మృతదేహాలు వెలికి తీయటం తప్పితే ఇంకేమీ చేయలేరు. "రామ్మోహన్‌కి కోపం ముంచు కొచ్చింది ప్రభుత్వంమీద. కోస్టల్ ఏరియాలో ఎన్నో సంవత్సరాలనుంచీ తుఫానులు వస్తూనే ఉన్నాయ్. అయినాగానీ ప్రభుత్వం ప్రజలను ఆదుకోడానికి ఏం చేస్తోంది? సైక్లోన్ ముగిశాక సహాయం చేయటమే గానీ సైక్లోన్ సమయంలో - చిక్కుపడి పోయిన ప్రజలను రక్షించేందుకు ఎలాంటి ఏర్పాట్లూ లేవు. కొన్ని వందల మంది ప్రతి సైక్లోన్‌కి అలా చనిపోతూ ఉండాల్సిందే! ప్రజల ప్రాణాలు అంత చౌకగా ఈ దిక్కుమాలిన దేశంలో.

"సార్!" గాబరాగా పిలిచాడు మస్తాన్‌రావ్. "పట్టాల మీదనీళ్ళు కొంపదీసి బుడమేరు వరదనీళ్ళు కాదుగదా?"



"అయుండవచ్చు -" అన్నాడు రామ్మోహన్.

"అయితే మనకేంగతి సార్! మన స్టేషనూ, వెనుక క్వార్టర్సూ అన్నీ మునిగి పోతాయేమో!"

అంతవరకూ రామ్మోహన్‌కా ఆలోచనే రాలేదు. క్వార్టర్సులో తన ఫామిలీతో పాటు పది కుటుంబాలున్నాయ్.

ఎదురుగ్గా ఉన్న కొండ వంక చూశాడతను! మైక్రోవేవ్ స్టేషన్ ఉన్న కొండ - అది. ఆ క్వార్టర్స్ కూడా మునిగి పోతాయన్న అనుమానం వస్తే - అప్పుడు అందరూ రెండు కిలోమీటర్ల దూరం నడచి కొండెక్కవచ్చు.

తమ సంగతి ఫరవాలేదు. ఎలాగయినా తప్పించుకుంటారు. కానీ పాపం వరదలో చిక్కుకుపోయిన ఆ ట్రైన్ సంగతేమిటి? ఆ చిన్నపిల్లల విషయమేమిటి?

కొద్దిక్షణాల పాటు ఆ ట్రైన్ దగ్గరకు వెళ్ళి చూడాలన్న కోరిక మనసులో తొలచివేసింది. తనకు ఈత వచ్చు గానీ వరదనీటిలో ఈదటం కొంచెం కష్టమే! ఎందుకంటే చాలా వేగంగా పరిగెడుతూంటుందా ప్రవాహం! అలాంటి ప్రవాహాల్లోనే చాలామంది ఈత వచ్చిన వాళ్ళు కూడా కొట్టుకుపోతూంటారు -

ఈ గాలి ఉధృతం కొంచెం తగ్గుతే చాలు -

తను రిస్క్ తీసుకోవచ్చు -

అద్దాల కిటికీలోంచి బయటకు చూశాడతను మళ్ళీ.

గాలీ, వర్షం ఇప్పుడు మరింత భయంకర రూపం దాల్చటం కనిపించిందతనికి.

o o o

"లెటజ్ స్టార్ట్" అన్నాడు రావ్ కుర్చీలోనుంచి అకస్మాత్తుగా లేచినిలబడుతూ.

ఆ మాటకు అక్కడున్నవారంతా ఉలిక్కిపడ్డారు.

"ఏమిటి? ఇప్పుడా? " ఆశ్చర్యంగా అడిగాడు రాధాకృష్ణ.

"యస్! దిసీజ్ ది కరెక్టు టైమ్ - అయ్ థింక్!" అన్నాడతను.

"కానీ Eye of the Cyclone ప్రవేశించందే ఎలా బయల్దేరగలం? సైక్లోన్ చాలా సివియర్ స్టేజ్‌లో ఉందిప్పుడు -" అన్నాడు మహీధర్.

"అఫ్ కోర్స్! ఇప్పుడు స్టార్టు అవటం. మనకు రిస్కే! నేను కాదనటం లేదు. కానీ అక్కడ ఆ ట్రైన్‌లోని పిల్లలందరూ మనకంటే ఎక్కువ ప్రమాదంలో ఉన్నారన్న విషయం గుర్తుకి తెచ్చుకోండి. మనం ఇప్పుడే బయల్దేరక పోతే స్పాట్‌కి చేరేలోపల సైక్లోన్ Eye దాటే గంట సమయం ముగిసిపోవచ్చు. ఆ తరువాత ఇంక ఎవ్వరమూ చేయగలిగిందేమీ ఉండదు -"

అరుణ మనసులో కూడా అదే ఆలోచన మెదలుతోందా సమయంలో.

"ఇంకో ప్రాబ్లెమ్ ఏమిటంటే మీరు స్పాట్‌కి చేరుకోడానికి ఎంత సేపు పడుతుందో తెలీదు. దారిలో రోడ్డు సరిగ్గా ఉందో లేదో, ఎక్కడయినా కొట్టుకు పోయిందో - ఇవేమి తెలీవు - ఇంకో ముఖ్యమయిన విషయం - నేను Eye of

(కళ)ంకితం

“నాటకం జయాపజయాలు ఈ ఒక్క సీనుమీదే ఆధారపడున్నాయి” పదోసారి అనుకున్నాడు రాజారావు, ఊపిరి బిగపట్టుకుని, గుడ్లప్పగించి చూస్తూ ఈ నాటకం విజయవంతమయితే ఆంధ్రదేశంలో తనకు తిరుగులేని పేరొస్తుంది. చెప్పుకోతగ్గ సమాజాలన్నీ ఈ పోటీలో పాల్గొంటున్నాయి.

ప్రాణభయంతో మెలికలు తిరుగుతూ, చిక్కకుండా తప్పించుకుంటూ, చరచర పాకే పాములా పరుగెత్తుతోంది కామాక్షి. కళ్ళల్లో విపరీతమయిన భయాన్నీ, పెదావుల్లో ఒణుకునీ, గుండెల్లో దడనీ అనన్యసామాన్యంగా ప్రదర్శిస్తోంది. అతి వేగంగా స్టేజి అంతా కలియ తిరుగుతోంది.

ఆమె వెనకే చేతులు చాపి వురుకుతూ, పొడారిపోయి, ఖర్జూరపు గింజల్లాంటి పెదవులతో, చింతనిప్పుల్లాంటి కళ్లతో ఆమెను అందుకో చూస్తూన్నాడు విలన్ పాత్రధారి రెడ్డి.

అప్పటి వరకూ జరిగిన నాటకాలకంటే చక్కగా సీరియస్‌గా జరుగుతూన్న ఈ నాటకాన్ని మరింత ఆసక్తిగా గమనిస్తున్నారు న్యాయనిర్ణేతలు. కామాక్షి నటనాచాతుర్యంతో నాటకానికి పటుత్వాన్ని కలిగిస్తోందని వారు అప్పటికే గ్రహించారు.

రెడ్డిని తప్పించుకుంటూ, మరింత వేగంగా స్టేజి అంతా కలియతిరిగేస్తూ, చిన్న చిన్న వస్తువుల్ని అతని మీదకు విసుర్తూ, పెద్దసామాన్లని అతనికి అడ్డంగా పడేస్తూ, అతిసహజంగా నటిస్తోంది. ఇంక రిహార్సల్సులో సాధన చేసిన ప్రకారం ఆమె కాలు మడతపడి, బోర్లాపడడం, రెడ్డి ఆమెను అందుకుని తనవైపు తిప్పుకుంటే, ఆమె అతని ముఖం మీద చెయ్యివేసి త్రోసి, బయటకు పారిపోవడం మిగిలివున్నాయి.

బోర్లాపడింది కామాక్షి.

రెడ్డివంగి ఆమెను అందుకున్నాడు. బలంగా పైకి లేపాడు. తనవైపు తిప్పుకున్నాడు. ఆమె అతని ముఖం మీద చెయ్యివేసి తోసి, వెనుతిరిగింది.

రెప్పవాల్చకుండా చూస్తున్నారు ప్రేక్షకులు.

ఊపిరి బిగపట్టి గమనిస్తున్నాడు డైరెక్టర్ రాజారావు. రెడ్డి కదలికలని తను చెప్పింది రెడ్డి సాహసించి చేస్తాడా చెయ్యడా? చేస్తే బెస్ట్ ప్రొడక్షన్ ప్రయిజ్ గ్యారంటీయే!!

తను బయటకు వెళ్తూనే లైట్లు ఆరి, కర్టెన్ పడుతుందనే అనుకుంది కామాక్షి. కాని...అలా జరగలేదు. ఘోరమే జరిగింది.

బయటకు పరుగెత్తూన్న ఆమె వైపు దూకి, మెడవద్ద చెయ్యివేసి, వీపు పొడవునా బలంగా క్రిందకు లాగాడు రెడ్డి.

అంతే !!!

పర్రుమంటూ చిరిగిన జాకెట్టు బట్ట ముక్క అతని చేతుల్లోకి వచ్చినట్లు గమనించిన కామాక్షి శిలాప్రతిమే అయిపోయింది!! మరోక్షణానికి తేరుకుని, బయటకు పరుగెత్తబోయింది కాని, ఆమె పయటను దొరకపుచ్చుకుని వెనక్కి లాగాడు రెడ్డి. పిచ్చెక్కినట్లయ్యింది కామాక్షికి. ఆమె వీపు భాగం ఆచ్ఛాదన లేకుండా ప్రేక్షకులకు కనబడ్తోంది. అప్రయత్నంగానే అనేక తలలు వంగాయి. అనేక కళ్ళల్లో నీళ్లూరాయి. న్యాయనిర్ణేతల రెప్పలు వాలాయి. గబుక్కున పయిటను లాక్కోవడానికి ప్రయత్నించింది కామాక్షి. రెడ్డి విడవలేదు. సరికదా రెండడుగులు వెనక్కివేసి గట్టిగా లాగాడు. ఆమె క్రిందపడింది.


చలన రహితులై, ఊపిరి బిగపట్టి కూర్చున్నారు ప్రేక్షకులు, న్యాయనిర్ణేతలూ

రాజారావు ఆనందానికి అవధులు లేవు.

గ్రాండ్ సక్సెస్ !!

ఏమాత్రం వెగటుగా అనిపించినా జనం గోల చేసివుండే వారు.

ఇంత నిశ్శబ్దంగా వున్నారూ అంటే సీను అత్యంత సహజంగా, హృదయా



తులసి బాలకృష్ణ

ను పిండేదిగా వుందన్నమాట.

వెల్లకిలాపాలి, అసహాయంగా, దీనంగా పయిటను లాక్కోపడానికి విఫల ప్రయత్నం చేస్తోంది కామాక్షి. 'దేవుడా ఏవిటీ పరీక్షనాకు? ఈ సీను ఈ విధానంలో చేయిస్తామని వీళ్లు ముందే ఎందుకు చెప్పలేదూ? పొరబాటున జరిగిందా? కనీసం లైట్లయినా ఆర్పితే బాగుండును కదా? పొరబాటున జరిపి వుంటే ఇతగాడు పయిటని ఇంత గట్టిగా ఎందుకు పట్టుకున్నట్టు? కథ ప్రకారం తను తప్పించుకు పారిపోవాలే! ఇప్పుడేం గతి? ఏం చెయ్యబోతున్నాడితను?' కామాక్షి కళ్లు అశ్రుభాండాలే అయ్యాయి.

రెడ్డి మరో అడుగు ముందుకు వేసాడు, కసిగా చూస్తూ.

ఆమె రెక్కలు పుచ్చుకుని పైకిలేపి, దగ్గరకు తీసుకోబోయాడు. ఇప్పుడు ఆమె రిహార్సల్సులో చేసినట్టు తన ముఖం మీద చెయ్యివేసి తోసి, పారిపోతుందని వూహించాడు.

కానీ, అలా జరగలేదు.

దెబ్బతిన్న కామాక్షి ఉక్రోశంగా చూస్తూ, కాలుమడిచి ఎత్తి, రెడ్డి కడుపులో తన్నింది బలంగా.

"అమ్...మ్మా!!!" అంటూ విరుచుకు పడ్డాడు రెడ్డి ధభేలుమని.

గబుక్కున ఒంటి నిండా పైటకప్పుకుని, బయటకు పరుగెత్తింది కామాక్షి.

లైట్లు ఆరాయి.

తెర జారింది.

కరతాళ ధ్వనులతో హాలు దద్దరిల్లిపోయింది.

రాజారావు తేరుకోవడానికి కష్టపడాల్సి వచ్చింది. పిచ్చి ఆనందం అతని గుండెల్ని కమ్మేసింది. పడివున్న రెడ్డి దగ్గరకు పరుగున వెళ్లి, 'చెయ్యందించి, 'వెల్ డన్ యంగ్ మాన్ గెటప్' అన్నాడు తల నిమురుతూ.

"ఏం వెల్ డనో, మీ వల్ల చచ్చేతాపు తిన్నాను" నీరసంగా మూలిగాడు రెడ్డి, పొత్తికడుపు చేత్తో ఒత్తుకుంటూ.

"అమోఘంగా వచ్చింది సీను. జనానికి పిచ్చెక్కి గుడ్లప్పగించి చూస్తూండి పోయారు. మనకు బెస్ట్ ప్రొడక్షన్ ఎగ్గొట్టడానికి జడ్జీ గాళ్ళకు ఎన్ని గుండెలో చూస్తాను.

"కానీ రిహార్సల్సులో లేని ఈసీన్లేవిటి మహాశయా? ఆమె జాకెట్ చింపినా నాటకాన్ని ఆమె పాడు చెయ్యదూ, కానియ్యి అన్నారు నాతో, బాగానే వుంది. ఈ చచ్చేతాపేవిటి నాకు? కొంపతీసి, నాకు తెలియకుండా ఆమెకు అలా చెయ్యమని చెప్పివుంచారా ఏవిటి?"


"ఛఛఛ-అదేం లేదుగానీ-ముందులే. త్వరగా కానివ్వాలి. అయిదు నిముషాల్లో తెరతీయాలి. ఆఖరిసీను ఇంకా బ్రహ్మాండంగా రావాలి."

"ఇంతకీ కామాక్షి ఎక్కడుంది?"

"అదే చూద్దాం పద" అంటూ రెక్కపట్టుకు లేవదీసి, "సారీచెప్పు ఆమెకు" అన్నాడు రాజారావు రహస్యంగా.

తెల్లబోయి చూసాడు రాజారావువైపు రెడ్డి. అతని అహం దెబ్బతింది.

"నీకు తెలీదు పిచ్చోడా - ఎంతకో ఆపరేషన్ ఇచ్చే కళాకారిణి అయినా దెబ్బతినే పరిస్థితి కలిగించాం మనం- అఫ్‌కోర్సు, మన స్వార్థం కోసం ఇప్పుడు ఆవిడగారు తరవాత సీన్లో నటించను



పొమ్మంటే..." అంటూ చెబ్తూన్న రాజారావు, కంగారుగా వస్తూన్న శేఖరాన్ని చూసి ఆగిపోయాడు.

"గురువుగారూ - కామాక్షి ఏడుస్తూ వెళ్ళి. గ్రీన్‌రూం తలుపులు బిడాయించుకుంది. నాకెందుకో భయంగా వుంది" అన్నాడు వెర్రిచూపులు చూస్తూ.

ఖంగుతిని గుటకలు మ్రింగాడు రాజారావు.

బిగుసుకు పోయాడు రెడ్డి.

ముగ్గురూ గ్రీన్‌రూంవైపు పరుగెత్తారు.

"ఏడుస్తూ వెళ్ళి తలుపులు వేసుకుందా?" తనలో తనే ప్రశ్నించుకున్నట్లు గొణుక్కున్నాడు రాజారావు- కొంపదీసి నాటకం ఆగిపోదు కదా అనే భయంతో.

"అయినా రెడ్డిగారింత దారుణంగా ఓవర్ అయిపోవడం బావులేదు సార్" ఉండబట్టలేక అనేశాడు శేఖరం.

రెడ్డి గొంతు తడారిపోయింది-

'కొంపతీసి లోపల... ఏ అఘాయిత్యమైనా చేసుకుంటేనో...' ఆ మాటే అనేశాడు గాభరాగా, "తలుపులు కొడదాం గురూగారూ - తియ్యకపోతే పగలగొడదాం..." చెమటలు పట్టేస్తున్నాయి.

తలుపు దగ్గరికి వెళ్తూనే రెండు వ్రేళ్ళు మడిచి, నెమ్మదిగా తలుపు మీద చప్పుడు చేశాడు రాజారావు.

—జవాబు లేదు!

ఈసారి మరింత గట్టిగా కొట్టాడు.

"కామాక్షిగారూ" అని పిలిచాడు శేఖరం వణుకుతున్న గొంతుతో.

ఈసారి వెక్కిళ్ళు వినిపించాయి సన్నగా.

ఒక్కసారిగా నిశ్వాసించి, "హమ్మయ్య" అన్నాడు రెడ్డి.

చటుక్కున తల తిప్పాడు రాజారావు అతని వైపు

"బతికే వుంది" అనేశాడు రెడ్డి, హాయిగా గాలి పీల్చి వదుల్తూ.

"నోర్మయ్" చనువుగా కసుర్తూ అన్నాడు రాజారావు. "ఇంక రెండు నిమిషాల్లో సీను ప్రారంభం కాక పోతే ప్రైజు గోవిందా"

శేఖరం వాళ్ళిద్దర్నీ లోలోనే అసహ్యించుకున్నాడు.

"అక్కయ్యగారూ— తలుపు తియ్యండి" శేఖరం.

నిశ్శబ్దం!!

"అమ్మా, కామాక్షీ" రాజారావు, తియ్యగా.

"అయాం సారీ- రియల్లీ సారీ సిస్టర్" ఆఖరి పదాన్ని నొక్కి పలుకుతూ, కన్నుకొట్టాడు రెడ్డి.

"రెడ్డి నిజంగా బాధపడుతున్నాడండీ పాత్రలో మరీ లీనమయితే జరిగే అనర్థాల గురించి సీనియర్ నటి మీకు చెప్పాలా? ఈసారికి అతన్ని మీరు క్షమిం..."

తలుపులు తెరుచుకున్నాయి!!

అందరూ తెల్లబోయి నిలబడిపోయారు!!!

కామాక్షి బట్టలుమార్చుకుని, తర్వాత సీనుకి కావలసిన గెటప్‌లో వుంది. ఆమె బాగా ఏడ్చిందని ఆమె కళ్ళు చెబ్తున్నాయి. అయితే ఆఖరి సీనుకి అటువంటి కళ్ళే ఆ పాత్రకు జీవం.

"మి... మ్మీరు ... నన్ను... ఎక్స్‌క్యూజ్..."

"దేనికి"

విస్తుబోయాడు రెడ్డి.

వేరుకున్న రాజారావు అన్నాడు, ఇందాక సీన్లో పాత్రలో మరీ లీనమైపోయి, కొంచెం తొందరపడ్డాడు. అందుకని భయపడ్తున్నాడు. నాకు తెలుసు- ఇటువంటి చిన్న విషయాల్ని మీరు..."

"ముందు సీను ప్రారంభించండి. కాంపిటీషన్నని మరచిపోయారా?" గంభీరంగా హెచ్చరిస్తున్న ఆమె ముందు పిల్లులై పోయి, తలలూపి, గబగబా స్టేజి వైపు పరుగెత్తారంతా.

రాజారావు ఆనందంతో గిలగిల్లాడి పోతున్నాడు.


—అనుకున్నట్లుగానే ఈ సీను కూడా చాలా బ్రహ్మాండంగా వచ్చింది.

సీను ముగిసాక అయిదు నిముషాల పాటు ప్రేక్షకులు హర్షధ్వానాలు చేస్తూనే వున్నారు.

... ...

అయిదు నిముషాల్లో మేకప్ తుడుచుకుని, గ్రీన్ రూం ప్రక్కన వరండాలో మసక చీకటిలో నిలబడి వుంది కామాక్షి. అటుగా వచ్చిన ఒకరిద్దరు అభినందనలు తెలియజేస్తే, వినయపూర్వకంగా ముక్తసరిగా కృతజ్ఞతలు తెలియజేసింది. ఆమెతో మాటలు పొడిగించాలనుకొన్న ఒక వ్యక్తి ఆమె వ్యక్తపరచిన అనాసక్తిని గ్రహించి, వెళ్ళిపోయాడు. ఆమె ఎప్పుడూ అంతే! నాటకం ముగిసాక పోజులు కొడుతూ, పడిపడి నవ్వుతూ, అందరి దృష్టి ఆకర్షించడం ఆమెకు అయిష్టం. ఆమె దృష్టంతా ఇప్పుడు ఇంటి మీద వుంది. నటిగా తన బాధ్యత అవసరాన్ని మించి సక్రమంగానే నిర్వహించింది. ఇప్పుడు గృహిణిగా నిర్వహించవలసిన తన బాధ్యతలకు డబ్బు అవసరం—

"గురువుగారూ.. కామాక్షి పేమెంటు



అడుగుతోంది. త్వరగా వెళ్ళాలిట" అన్నాడు శేఖరం గ్రీన్ రూంలోకి వచ్చి రాజారావుతో.

కానిప్పుడు రాజారావు కామాక్షి గురించి పట్టించుకునే స్థితిలో లేడు అభినందించడానికి వచ్చిన స్నేహితులతో ఆనందంలో కొట్టుమిట్టాడుతున్నాడు. అంతా తన ప్రతిభే అయినట్టు గర్వంగా చూస్తూ, గంభీరోపన్యాసా లిచ్చేస్తూ, అందర్నీ ఆకర్షిస్తున్నాడు.

రెడ్డి దగ్గరికి వడిచాడు శేఖరం. సమాజ ఆర్థిక అవసరాలన్నీ అతగాడే చూస్తుంటాడు కాబట్టి "రెడ్డిగారూ కామాక్షి డబ్బు అడుగుతోంది"

"డబ్బూ లేదు, గాడిద గుడ్డూ లేదూ పొమ్మను దొంగ ముండని. నాకు రెక్కరేగిందంటే నాలుగు తన్ని మరీ పంపిస్తాను...." అరిచాడు రెడ్డి.

నిశ్చేష్టుడైపోయాడు శేఖరం!!

ఆ అరుపుకి గోల సద్దుమణిగి, గ్రీన్ రూం అంతా నిశ్శబ్దం ఆవరించింది. అన్ని తలలూ రెడ్డి వైపు తిరిగాయి.

రాజారావు కంగారుగా అతని దగ్గరకు పరుగెత్తుకొచ్చాడు.

రెడ్డి నోరు విప్పుతూనే 'గుప్పు' మని వాసన వచ్చింది. ఈ కొద్ది సమయం లోనే అతను ఆనందం పట్టలేక రెండు గుటకల 'మందు' మింగాడని గ్రహించాడు రాజారావు.

"హుష్" అన్నాడు కళ్ళు టపటపలాడించి, రెడ్డి భుజం నిమురుతూ.

"లేకపోతే ఏంటండి గురువుగారూ, నాటకాల మీద బతికే ముండకి ఇంత గీరా? దీనిలాంటి వాళ్ళని......"

గబుక్కున నోరు నొక్కాడు రాజారావు, చల్లగా, రహస్యంగా, "శాంతించాలి" అంటూ. ఆర్థిక అవసరాలకు రెడ్డి అవసరాన్ని గుర్తించిన వాడు రాజారావు. అయితే ఎంతో పేరు ప్రఖ్యాతులున్న సమాజాలు పాల్గొన్న ఈ

పోటీలో బహుమతి వస్తే, దానికి కామాక్షి తోడ్పాటే కారణమని గ్రహించినవాడు.

గొంతు తగ్గించి గొణుగుతూనే వున్నాడు రెడ్డి, "మీ మొహం చూసీ, నాటకం పాడయిపోతుందనీ వూరుకున్నాను. లేకపోతే పీక పిసికేద్దును. నన్ను కాలెత్తి తంతుందా దొంగ ముండా..."

"ప్లీజ్ రెడ్డీ, నువ్వు శాంతించకపోతే మన పరువు పోతుంది. పైపెచ్చు స్టేజి మీద అప్పటికప్పుడు మీరు అదుపు తప్పి అలా నటించారని ఎవరైనా జడ్జీలకు మొసేస్తే, మార్కులు దెబ్బతినే ప్రమాదమూ వుందీ"

"ఏది ఏమైనా మీరిప్పుడు దానికిప్పుడు డబ్బులిస్తే నన్ను చాలా బాధ పెట్టినట్లే అవుతుంది. మనవిచ్చే డబ్బుల మీద బతికే మనిషినన్న సంగతి అది గ్రహించగలగాలి. నాకు అంతథివాడిని తన్నడం, సారీ చెప్పించుకోవడం.... గీరంతా చప్పగా చల్లారాలి ఈడియట్‌కి" ఖచ్చితంగా అన్నాడు రెడ్డి

"ఓ యస్, అలాగే. ఆమెకు భయపడా మనం సారీ చెప్పిందీ, నాటకం పాడు చేస్తుందేమోననిగానీ. ఎనీహౌ, డబ్బులయితే ఇప్పుడివ్వొద్దు మనం" అని భుజం తట్టి, "శేఖరం, ఈ రెండ్రూపాయలూ కామాక్షికి ఇచ్చి, రిక్షాలో పొమ్మను ఇంటికి. రేపిస్తానన్నానన్చెప్పు పేమెంటు" అంటూ పోటందించాడు రాజారావు.

సారీ, అక్కయ్యగారూ. డబ్బులు రేపు..." చెప్పడానికి బాధ పడ్డాడు శేఖరం.

"ఫరవాలేదులే తమ్ముడూ, నేనంతా విన్నాను. ఇలా ఇవ్వు ఆ రెండు రూపాయలూ" అని అందుకుని, రోడ్డు మీదకు నడిచింది కామాక్షి.

"బాగా చీకటి పడింది, కరెంటు కూడా లేనట్లుంది అటువైపు. దిగబెట్ట మంటారా అక్కయ్యా".

"ఫర్వాలేదులే - నే వెళ్ళిపోతాను ఈ చీకటి నా కలవాటే"

—గబాగబా పడుతున్నాయి కామాక్షి అడుగులు.

ఆమె దృష్టంతా ఇంటిమీదే వుంది. అయిదేళ్ళ ఒక్కగా నొక్క కొడుకు తీవ్రజ్వరంతో మంచానపడున్నాడు. తాగుబోతు భర్త ఇంటి పట్టున వుండి, వాడిని చూసుకుంటున్నాడన్న నమ్మకం లేదు. తనకి నాటకాల్లో నటించి సంపాదించితే తప్ప కుటుంబ పోషణకి వేరే మార్గం లేదు. ప్రక్కింటి ముసలమ్మని బాబుని కొంచెం చూస్తుండమని బ్రతిమలాడి, నాటకం వెయ్యడానికి వచ్చింది తను.

'టప్' మని చినుకొకటి చేతి మీద పడగానే చటుక్కున తలెత్తి చూసింది. ఆకాశాన్ని కారుమబ్బులు కమ్ముతున్నాయి. గబగబా అడుగులు వేస్తున్న కామాక్షికి కొడుక్కి ఏమయినా తినడానికి తీసుకువెళ్ళాలని గుర్తొచ్చింది. తాత టీకొట్టు వైపు నడిచి ఓ రొట్టె కొని, చినుకులకు తడవకుండా కొంగు చాటున కప్పుకొంది. చిల్లర తీసుకొంటూండగా ప్రక్కనే అతి దగ్గర్లో చిన్నగా దగ్గు వినిపించి, చటుక్కున తల తిప్పింది.

"రేటెంత అమ్మడూ?" ఇకిలిస్తూ అడుగుతున్నాడొక తుమ్మమొద్దులాంటి మనిషి.

"పళ్ళు రాల్తాయి" అంటూ, పయిట ఒంటి నిండా కప్పుకుని, గాభరాగా రోడ్డు మీదకు వచ్చి, పరుగులాంటి నడ

కతో ముందుకు సాగింది.

"అబ్బో- పెద్ద పతివ్రతండీ. అందరి ముందూ జాకెట్లు చింపించుకున్నప్పుడూ ఏమయిపోయిందో" బండరాళ్ళు దొర్లించినట్లు నవ్వులు ఆమెని వెంటాడాయి.

"కన్నీళ్ళను కళ్ళల్లోనే కుక్కుకుని పడివడిగా నడుస్తున్న ఆమె మీద జనం కారుకూతల్లాగే వానకూడా జోరుగానే పడసాగింది.

....

పోటీ ఫలితాలు వింటూనే చప్పట్లు మిన్ను ముట్టాయి.

ఆనందంతో పిచ్చి కేకలు పెట్టాడు రెడ్డి. రాజారావుని అమాంతం పైకి ఎత్తేస్తూ, "బెస్ట్ ప్రొడక్షన్ గురువు గారూ" అనరిచాడు.

రాజారావు కళ్ళు విజయగర్వంగా మెరిసాయి.

పెదవి చివరి భాగం అలవోకగా పైకి లేచింది.

'ఈ విజయం కామాక్షిదే' అని మనస్సులో అనుకుని, పైకి నీ నటనను మనసారా అభినందిస్తున్నాను. రెడ్డీ" అన్నాడు.

మెలికలు తిరిగిపోయాడు రెడ్డి.

"ఈ శుభ సమయంలో మనం మందు కొట్టకపోతే మనసు వూరుకోదేమో నడవండి మరి" అని కూడా అన్నాడు రెడ్డి.

"ఇప్పుడింక మనం కామాక్షికి ఆమె కొచ్చిన షీల్డు పేమెంటూ ఇచ్చెయ్యొచ్చేమో రెడ్డీ" అనడిగాడు రాజారావు.

"పేమెంట్ పడేస్తే చాల్లెండీ— షీల్డు మా యింట్లో పెడ్తా" అంటూ, రోడ్డవతల చీకటిలోకి కళ్ళు పొడుచుకు చూసి,

"అదుగో దాని మొగుడు లింగమూర్తి గాడిటే వస్తున్నాడు" అన్నాడు రెడ్డి.

వానలో తడిసి ముద్దయిన లింగమూర్తి తూలుతూ, వాళ్ళ దగ్గర కొచ్చాడు "ఏం బాబూ మనకి బెస్ట్ ప్రొడక్షనొచ్చిందటగా?" అంటూ.

అవునన్నట్లు తలూపాడు రాజారావు. 'మా ఆవిడ వెళ్ళిపోయిందాండి' అని అడుగుదామనుకుని, అదంత అవసరమయిన ప్రశ్న కాదని భావించుకుని, "దానిగ్గాని డబ్బులిచ్చేరేటండీ?" అనడిగాడు. ఆ ప్రశ్నలోని కంగారుని గమనించి, చిన్నగా నవ్వుకుని, "లేదులే" అని అభయమిచ్చి, "రెడ్డీ పాపం లింగమూర్తికి డబ్బవసరం కదా చూడు" అన్నాడు రాజారావు.

"ఇదుగో కంట్రాక్టు ప్రకారం రేండొందలూ. ప్రొడక్షన్ వచ్చింది కాబట్టి మరో పది రూపాయలు ఎక్స్ట్రా యిస్తున్నాం"

"చాలా థేంక్సండీ" అంటూ ఆబగా అందుకున్నాడు లింగమూర్తి.


"కాని లింగమూర్తీ - నీ పెళ్ళాన్ని కొంచెం ఒళ్ళు దగ్గర పెట్టుకుని నటించమను" అని హెచ్చరించాడు రెడ్డి.

"అంత మాటఅనేసేరేటండి సార్- అది మహానటండీ"

"మహానటే కాని లింగమూర్తీ- పాత్రలో మరీ లీనమైపోయి, స్టేజి మీద రెడ్డి గారిలాంటి వారి మీదే చెయ్యి చేసుకుంటే తనీ వూళ్లో మళ్ళీ మొహానికి రంగేసుకో గలదా" మెత్తగా బెదిరించాడు రాజారావు.

రెడ్డి మీసం ఎగదోసాడు.

వింతగానూ బెదురుగానూ చూసాడు



లింగమూర్తి.

వివరంగా చెప్పాడు రాజారావు. రెడ్డి చేసిన పాడు పని తప్ప.

ఉగ్రుడై పోయాడు లింగమూర్తి.

"అంత పని చేసిందా అని కోపంగా గొణిగాడు.

"మరేం లేదు— మొహానికి రంగేసుకుంటే గానీ సంసారం గడవని మనిషి మాతో గొడవ పెట్టుకుంటే మంచిది కాదని హెచ్చరిక అంతే" అన్నాడు రాజారావు.

"మందేసుకున్నావా-వేసుకుంటావా?" అగ్నికి ఆజ్యం జతపర్చుతూ అడిగాడు రెడ్డి— మరో పది నోటు అందిస్తూ.

"నాకు మీ నీటు సరిపడదులెండి సార్- నాటే" అని వెకిలిగా నవ్వి, దానికి నే బుద్ధి చెప్తానండి- ఎప్పుడూ మాత్రం దాన్నే బుక్ చెయ్యండి మీ నాటకాలకు బాబ్బాబూ" చేతులు జోడించి ఇంటి ముఖం పట్టాడు లింగమూర్తి.

....

కాలిన పెనం లాంటి కొడుకు శరీరాన్ని తడిబట్టతో తుడుస్తూ, మూతలు పడుతూన్న కళ్ళ వైపు పిచ్చి భయంగా చూస్తూ, చిరుదీపపు వెల్తుర్లో బిక్కు- బిక్కుమంటూ కూర్చుంది కామాక్షి.

బయట వాన మొత్తుతోంది.

పై కప్పు చిల్లుల్లోంచి నీళ్ళు కురుస్తోన్న చోటల్లా గిన్నెలుంచింది. తాగుబోతయినా ఇటువంటి సమయంలో భర్త ఇంటి దగ్గరుంటే ఎంత ధైర్యంగా ఉండును అనుకుంది. సమయానికి డాక్టరు సాయంలేకనే పెద్దపిల్ల పోయింది. ఇప్పుడు వీడేమవుతాడో?.... గుండెలు దడదడలాడాయి. వీడే కాదు మరో ఆరు నెలల్లో ఈ ప్రపంచంలోకి రాబోయే, తన కడుపులో రూపు సంతరించుకుంటూన్న మరో జీవి.... ఒక్కసారిగా దుఃఖం ముంచుకురాగా. మంచం మీద తల ఆన్చి, వెక్కి- వెక్కి- ఏడ్చింది కామాక్షి -

గడిచిన గతం తెరలు తెరలుగా ఆమె ముందు.... ....

చెంగు చెంగున గెంతుతూ, తోటి



పిల్లల మధ్య రాజకుమార్తెలా ఆడుకున్న రోజులూ........

తండ్రి గుండెలమీద తన చిన్న పిడి కిళ్ళతో గుద్దుతూ, మారాం చేసిన రోజులూ........

తల్లి బ్రతిమిలాడుతూ గోరుముద్దలు తినిపించిన రోజులూ........

స్కూలు నాటకాల్లో అమోఘంగా నటించి, మేష్టర్లందరి అభిమానం చూర గొన్న రోజులూ........

వయస్సులో మిసమిస లాడుతున్న లింగమూర్తి బావ, దొడ్లలోనూ, తోట ల్లోనూ దొంగచాటుగా తనను తిప్పుతూ, తియ్యని కబుర్లు చెప్తుతూ, వెండి తెర మీద తనకి బంగారు భవిష్యత్తుని చూపి స్తానని ఆశలు కలిగించిన రోజులూ....

-పై కప్పు కూలిపడ్డట్లు, ఢళ్ళున తలుపులు తెరచుకున్నాయి.

అదిరిపడింది కామాక్షి. జ్వర తీవ్రతలో ఒళ్ళెరుగని స్థితిలో వున్న బిడ్డ సైతం త్రుళ్ళిపడ్డాడు అప్రయత్నంగా బిడ్డ గుండెల మీద చెయ్యి వేసి నిమురుతూ, తలుపుల వేపు చూసింది కామాక్షి.

-తూలి పడబోయి, నిలదొక్కుకుని, చింతనిప్పు కళ్ళతో అడుగుతున్నాడు లింగమూర్తి, ఏవేఁ ముండా- ఒళ్ళు పొగరెక్కిందా, లేక డబ్బెక్కువ య్యిందా?"

గబుక్కున లేచి, భర్త దగ్గరకు పరుగెత్తి, పట్టుకుని, "నానిగాడికి ఒళ్ళె రుగని జ్వరంగా వుందండీ– నా చేతిలో చిల్లు కానీ లేదు. నాకు భయంగా వుంది" అంది ఒణుకుతున్న గొంతుతో.


వెంటనే ఆమె చెంప ఛెళ్ళుమంది!!

నిర్విణ్ణురాలై చూసింది ఆమె-

"దమ్ముముండా - నేనడిగేదేమిటి, నువ్వు చెప్పేదేమిటి ?" గద్దించాడు. తెల్ల మొహంతో చూసింది కామాక్షి అతని అర్థంలేని వాగుడికి.

"రెడ్డిగారిని....స్టేజిమీద .... వెయ్యి మంది ఎదురుగా....తంతావా ? ఎంత కండ కావరమే నీకూ ?"

"ఆ విషయం తీరికగా చెబ్తాను మీకు. ముందు నానిగాడి పరిస్థితి



చూడండీ"

—గబుక్కున ఆమె జుట్టు అంది పుచ్చుకున్నాడు లింగమూర్తి. "ముందు నేనడిగిన దానికి జవాబు చెప్పక పోయా వంటే వాడ్నీ, నిన్నూ కూడా పీకలు పిసిగి చంపేస్తాను "

"ఎవరు చెప్పారు మీకు ?"

"ఆయనే చెప్పారు"

"అలాగా - అంతకు ముందు ఆయన చేసిన పనిచెప్పలేదా ? నేనంతగానూ రియాక్షన్ ఇవ్వకపోతే నాటకం పాడయి పోతుంది. అందుకే అలా నటించాను"

"ఏంచేశాడాయన ?"

"పోన్లెండి-అయిపోయిందేదో అయి పోయింది"

"ఏంటా డొంకతిరుగుడు సమా ధానం – తల తిరుగుతోందా ? రెడ్డిగార్ని తన్నమని రిహార్సల్సులో నీకు చెప్పారా ?"

"అంతకు ముందు అంత దారుణంగా నటించమనీ అతనికి చెప్పలేదు"

"ఏం చేసాడో చెప్పిచావు" అంటూ జుట్టుపుచ్చుకు గుంజాడు.

"నా జాకెట్టు చింపాడు. చాలా ? ఇంకా వివరంగా చెప్పాలా ?" వెర్రికేక పెట్టి, క్రింద కూలబడి, చేతుల్లో ముఖం దాచుకుని. బావురుమంది కామాక్షి.

అప్రయత్నంగానే ఆమె జుట్టుని వదిలి పెట్టాడు లింగమూర్తి. మత్తుదిగి నట్లయ్యింది. తలవిదిలించాడు. రెండు నిమిషాలు ఏమీ మాట్లాడలేదు. క్రింద కూలబడి ఏడుస్తున్న భార్య ప్రక్కన కూర్చుని, తలనివురుతూ, "పిచ్చి మొహమా - ఇలాంటి విషయాలు నాకు చెప్పాలి కానీ, నీలో నువ్వు బాధపడ్తే ఎలా ? వాడు చేసిన దాని ముందు నువ్వు తన్నడం చాలా తక్కువ సంగతి. నీ తరపున అడిగే వాళ్ళెవరూ లేరనుకుం టున్నాడేమో. నీకు నేనున్నానే" అన్నాడు లింగమూర్తి అనునయంగా.

తలెత్తి తెల్లబోయి చూసింది కామాక్షి భర్తేనా ఈ మాటలంటున్నదీ !!? పెళ్లి బికిరాగా భర్తకు బల్లిలా కరుచుకు పోయింది.

ఓహో గులాబి బాలా

రామకృష్ణారావ్ తన ప్రేయసి సుభాషిణిని ఎప్పటినుంచో కౌగిలించుకోవాలనీ ఆమెతో ప్రణయం జరపాలనీ కలలు కంటున్నాడుగానీ అందుకు ధైర్యం చాలటం లేదు.

ఆమె పుట్టినరోజునాడు అతను కొంచెం ధైర్యంచేసి ఓ గులాబీ పూవు కొనుక్కెళ్ళాడు.

ఆమె ఆనందంతో ఆ పూవు అందుకని అతని చెక్కిలిమీద సున్నితంగా ముద్దుపెట్టుకుంది.

రామకృష్ణారావ్ ఛటుక్కున ఒకడుగు వెనక్కు తగ్గిపోయాడు.

సుభాషిణి ఖంగారుపడింది.

"నేనలా చేసినందుకు నువ్వేమీ అనుకోలేదుకదా?" అనడిగింది బెదురుగా.

"అబ్బే అదికాదు! పెద్ద పెద్ద గులాబీ దండలు తెద్దామనీ..." పరుగెడుతూ అన్నాడతను.

ఆమె నుదుటి మీద ముద్దు పెట్టుకుని, వీపు నిమురుతూ, "వాడు పలుకుబడి వున్న వాడయినా, వాడమ్మ మొగుడయినా మరేం ఫర్వాలేదు" అన్నాడు.

ఆరాధనగా చూసింది భర్తముఖంలోకి కామాక్షి.

ఉక్కిరి బిక్కిరి అవుతున్నట్లు నవ్వుతూ, జెండాలా లేచి నిల్చుని, చికిలింత చూపుతో అన్నాడు లింగమూర్తి, "రెడ్డీ - మాగొప్ప పన్జేశావయ్యా. నీ పిలక నా చేతుల్లో వుందిప్పుడు. ఓ పది రూపాయలు ముట్టచెప్పి, చేతులు దులుపుకుందాం అనుకున్నావా? అమ్మదొంగా!"

-కామాక్షి భ్రుకుటి ముడివడింది. తెల్లబోయి చూస్తూ, లేచినిలబడి, "ఏమండీ - ఏవిటి మీరంటున్నదీ?!!" అంటూ దగ్గరగా చేరింది.

"ఓ నా బంగారు బాతుగుడ్డా! వాడు నాకు బాకీ పడ్డాడే-మరి అర్జంటుగా ఆ డబ్బులు గుంజొద్దూ? నీ జాకెట్టు చింపిన మహత్కార్యానికి మూడొందలు బాకీపడ్డాడు కదామరినాకు?! రేపొద్దున్న మరో అడుగు ముందుకెళ్లి నీచీర చింపడమనే శుభకార్యం చేశాడనుకో -, వాడి కాళ్ళకు దణ్ణంపెట్టి, కనీసం అయిదొందలన్నా గుంజనటే పిచ్చిపిల్లా...." ఆనందంతో పేట్రేగిపోతూ, చేతులు వూపేస్తూ, హాయిగా నవ్వేస్తూ లింగమూర్తి ఏదేదో చెప్పుకు పోతున్నాడు గాని....

మెదడు మొద్దుబారిపోయి, శరీరంలో నరాలు గుంజేస్తూండగా, కాళ్లుపట్టుతప్పిపోయి, నేలకు ఒదిగి పోతున్నట్లు కామాక్షికి తెలియదు గాని....

మంచం మీద బాబు పీడకలతో ఉలికి పడ్డట్టయి గబుక్కున కళ్ళుతెరచి, బిగుసుకు పోయాడు....

ఆమె కడుపులో రూపుదిద్దుకుంటూన్న ప్రాణి భయంతో బావురుమని సొమ్మసిల్లి పోయింది....

"వెర్రిముండ, ఎప్పుడు బతకనేర్చుతుందో" అంటూ ఒకజాలి నిట్టూర్పు విడిచి, "రెడ్డీ, నోట్లు లెక్కపెట్టు" అని పెదవులు తడిచేసుకుంటూ, వెర్రి ఆనందంతో బయటకు ఉరికాడు లింగమూర్తి.

బయట ఆకాశం గుండె బద్దలయినట్లు రోదిస్తోంది—

విసురుగా, వెర్రిగా, లోపలకు దూసుకొచ్చిన గాలికి గూటిలోని నటరాజ పటం క్రిందపడి భళ్లున ముక్కలయ్యింది. ●

మందు

పరాత్పరరావుగారికి మనసు పాడైపోయింది. ఆయన చాలా కోపంగాను, చిరాకుగాను, అసహనంగాను, అసంతృప్తిగాను ఉన్నాడు.

మనసు పాడైపోవడమన్నది మనుషులందరికీ చాలా సహజమైన విషయం.

మొగుడు సినిమాకి తీసికెళ్ళనంటే పెళ్ళానికి మనసు పాడైపోతుంది. సాయంత్రం పేకాటకి డబ్బుల్లేకపోతే మొగుడుకి మనసు పాడైపోతుంది. తండ్రి ఎస్కర్షన్‌కి వెళ్ళొద్దంటే పయసులో ఉన్న కుర్రాడికి మనసు పాడైపోతుంది. తను వేసుకున్న లోనెక్ జాకెట్ వైపు ఎవరూ తేరి పారిచూడకపోతే ఓ 'అమ్మడి' మనసు పాడైపోతుంది.

మనసు ఉండాలే కాని అది పాడైపోడానికి రకరకాల కారణాలుంటాయి.

పాడైపోయిన మనసుకి స్వస్థత చేకూరాలంటే ఏం చెయ్యాలి?- అన్నది ఆ మనుషుల వ్యక్తిత్వాల పైన వారి పరిసరాలపైన, అలవాట్లపైన వారి వారి ఆర్థిక స్థితిగతులపైన, ఆధారపడి ఉంటుంది.

వీరభద్రరావ్ పమ్మి

మా స్నేహితుడొకాయన మనసు బావుండకపోతే మంచి పుస్తకం చదువుకుంటాడు. మా చుట్టాలావిడ మనసు పాడైపోయినప్పుడు ముసుగ్గుదన్ని ఓ ఇరవైగంటలు నిద్రపోతుంది. మా స్నేహితుడి తండ్రి మనసు బాగుపడ్డానికి తుప్పు తుప్పు కింద మందు కొట్టేస్తాడు.

మనసు పాడయిపోయిన వాళ్ళని పరిశీలిస్తే- ఒక విషయం స్పష్టమౌతుంది- అదేమిటంటే మనసు పాడయి పోయినప్పుడు ఏదో అపక్రమమైనపని చేసి తృప్తి పడతారు.

ఓ ప్రముఖ హాలీవుడ్ నటి మూడ్ బావుండకపోతే ఊరికే తిండితినేసేదట- తినేసి బాగా లావెక్కి- పోవాలన్నది ఆవిడ ఉద్దేశ్యం.

జాగ్రత్తగా గమనిస్తే ఇందులో ఒక కిటుకు కనిపిస్తుంది.

ఏవో పరిస్థితులవల్లో, చుట్టూ ఉన్న మనుషులవల్లో, సమాజంవల్లో మనసు పాడైపోవడం జరుగుతుంది. మిగిలిన మనుషులమీదో, సమాజంమీదో 'కక్ష' తీర్చుకోడంవల్ల మనసు కుదుట పడుతుంది. అది అన్ని సందర్భాల్లోను సాధ్యపడదు. కాబట్టి- తనమీద తానేకక్ష తీర్చుకోడం; ఉపశమనం పొందడం జరుగుతుంది.

ఇదోరకం 'సైకాలజీ' అనుకుంటాను.

పరాత్పరరావుగారికి మనసు బాగా పాడైపోయింది దానిక్కారణం లేకపోలేదు. తగినంత కారణం లేకుండా మనసుని పాడైపోనిచ్చేంత సమయం, ఓపిక ఆయనకుండవు.

పరాత్పరరావుగారు పుట్టుకతోనే నోట్లో వెండి చెంచాతో పుట్టారు. ఆయన బాగా చదువుకున్నారు. ఆయనకి పోలెడంత దైవభక్తి కూడా ఉంది.

పాతికేళ్ళు నిండగానే ఆయన, తండ్రిగారి వ్యాపారంలోకి దిగారు. కొద్దికాలంలోనే ఆయన వ్యాపారంలోని మెలకువలన్నీ తెలుసుకున్నారు. ఆయనకి తెలియని విషయం లేదు. ఆయన చదవని సబ్జెక్ట్ లేదు.

అంతేకాదు- ఆయనకు బోలెడన్ని మంచి సరదాలున్నాయి- ఆయనకి శాస్త్రీయ సంగీతం ఇష్టం. మంచి బట్టలు కట్టుకోవడం, ఖరీదైన ఉంగరాలు పెట్టుకోడం, రకరకాల కార్లు కొనడం........ ఆయనకి గొప్పగొప్ప సరదాలు చాలా ఉన్నాయి. ఇప్పుడంటే కుదిరి చావటం లేదుగాని- పూర్వం ఆయనకి అనేక సాహితీ, సాంస్కృతిక సంస్థలతో సంబంధాలుండేవి.

పరాత్పరరావుగారికి ఆరేడు పెద్ద వ్యాపార సంస్థలున్నాయి. మంచి మేడుంది. అనేక ఇళ్ళ స్థలాలున్నాయి. కోట్లకొలది డబ్బు, ఆస్తిపాస్తులు ఉన్నాయి. అన్నిటికీమించి గొప్ప ఆత్మవిశ్వాసం, ఆత్మాభిమానం ఉన్నాయి. వ్యాపారంలో చిన్న పెద్ద శత్రువులున్నారు.

ఆయనకి ధర్మరాజులా బతకడం ఇష్టంలేదు. భీముడిలా బతకాలని ఆయన ఆశయం.

పరాత్పరరావుగారికి చిన్న చిన్న వ్యసనాలున్నాయి. అవి పెద్దగా లెఖ్ఖలోకి రావు- ఆయనకున్న పెద్ద వ్యసనమల్లా



డబ్బు సంపాయించడం....

ఆయన అంచనా ఎప్పుడూ తప్పదు. ఆయన అడుగులు తూచి తూచివేస్తాడు. ఆ అడుగెప్పుడూ తప్పదు.

అలా వేసిన అడుగే తప్పి- ఆయన మనసుని కలచివేసింది.

దానికి కారకుడు రమణారావు.

రమణారావు చాలాకాలం పరాత్పర రావుగారి దగ్గర మేనేజర్‌గా పనిచేసాడు. తన సర్వమూ ధారపోసి అతను యజమానిని సేవించాడు. కొన్నాళ్ళుపోయాక రమణారావుకి స్వంతంగా వ్యాపారం చేసుకోవాలనిపించింది. అలా అనిపించడం అతనికి తప్పుగా తోచలేదు కూడా.

ఆ విషయం అతనో సారి పరాత్పర రావు చెవిన వేసాడు.

"ఇంకా టైముందిగా- ముందుముందు చేద్దువుగానిలే వ్యాపారం" అన్నారు పరాత్పరరావుగారు.

ఓ రెణ్ణెల్లో మొదలెడదామని మా బావమరిదిని కూడా కలుపుకున్నానండి. అతను దీనికోసం ఉన్న ఉద్యోగంకూడా వదిలేసుకుని వచ్చేసాడు. మీరు 'ఊ' అంటే రెండు నెలల తర్వాత ఉద్యోగం వదిలేస్తానండి" అన్నాడు రమణారావు.

పరాత్పరరావుగారికి కోపం వచ్చింది. అంటే అన్నీ సిద్ధంచేసుకుని తనకి చెప్తున్నాడన్నమాట.

"ఎంత పొగరు వెధవకి- విశ్వాసం కృతజ్ఞత లేవు" అనుకున్నారు

రమణరావుకి ఉద్యోగం మానేసి, వ్యాపారం చేసుకునే హక్కు ఉంది. ఆ హక్కు భారత రాజ్యాంగమే ఇచ్చింది. పరాత్పరరావు కాదుకదా ఆ పరాత్పరుడు కూడా దాన్ని కాదనలేడు. అద్సరే....

కాని మేనేజర్ మేనేజర్లా, బంట్రోతు బంట్రోతులా, గేటు కీపరు గేటు కీపరులా ఉండాలి కాని పైకి ఎగబాగడానికి కుదరదు-

"అవునండీ - ఎవడి పని వాడు చెయ్యాలి. అందరూ పరాత్పరరావులయి పోతే—... అసలదెలా కుదుర్తుంది."

అన్నది పరాత్పరరావుగారి అభిప్రాయం.

రమణారావు తన అభిప్రాయంచెప్పిన రోజు సాయంత్రం - ఎడ్మినిస్ట్రేషన్‌వాళ్ళు అతన్ని రిలీవ్ చేసేసారు. అకౌంట్స్ డిపార్టుమెంటు వాళ్ళు అతని ఎకౌంట్ సెటిల్ చేసేసారు.

రమణారావు నవ్వుకున్నాడు.

వెంటనే వ్యాపారం మొదలెట్టాడు. పరాత్పరరావుగారి కంపెనీలో పని చేసాడు కాబట్టి ఆయన చేస్తున్న వ్యాపారంలాంటిదే- చిన్న తరహాలో తనూ మొదలెట్టాడు. తనకున్న అనుభవం కూడా ఆ లైన్లోనే కదా!

కాని- రమణారావుకి ఎక్కడికెళ్ళినా చుక్కెదురవుతోంది.


తను ఏ విషయంలోను పరాత్పర రావుకి పోటీకాదని, తాను ఆయనకి సరితూగనని అతనికి తెలుసు...

రమణారావుకి ఏ కంట్రాక్టు రాకూడదని, దానికోసం ఏమైనా చెయ్యమని పరాత్పరరావుగారు తన కంపెనీ కొత్త మేనేజర్‌కి చెప్పారని తెల్సి- అతను ఆశ్చర్యపోయాడు.

ఆయన తనతో ఎందుకు పోటీపడుతున్నట్టు? రమణారావుకి ఆశ్చర్యంగా ఉంది.

అలా కొన్ని నెలలు గడిచాక........

రమణారావు డీ కంట్రాక్టుకోసం



టెండరుపెడితే పోటీగా పరాత్పరరావు కంపెనీ కూడా టెండర్ పెట్టారు.

సరే-

పరాత్పరరావు ఎత్తు వేసాడు.

రమణారావు ఎత్తుకి పైఎత్తు వేసాడు.

టెండర్ గెల్చుకున్నాడు

అదే కారణం పెద్దాయన మనసు పాడై పోడానికి...... పోనీ కంట్రాక్టు వస్తే తనకి మిగిలేది లక్షరూపాయలు... అఫ్టరాల్ లక్ష రూపాయలు... రాక పోడంవల్ల పోయేది లక్ష రూపాయలు... ఎ లేకాఫ్ రుపీస్...

అది కాదు ఆయన బాధ.

రమణారావు తన మీద గెలిచాడు!

అఫ్టరాల్ రమణారావు- అదే అసలు బాధ.

ఆయనకి మనసు ఉడికిపోయింది. కుతకుత ఉడికిపోయింది.

బాధ పోవాలంటే ఏదైనాచెయ్యాలి. ఏదో ఒక వెధవ పని చెయ్యాలి-

ఏం చెయ్యాలి-

తన ఆంతరంగిక మిత్రుడు రంగారావుని పిలిచారు. జరిగినదంతా చెప్పారు.

"ఓస్ - దానికే అంత బాధపడితే ఎలా?" అన్నాడు రంగారావు.

"లేదురా- ఓటమిని తట్టుకోలేను. వాడు... దట్ రాస్కెల్..." పళ్ళు పటపట కొరికాడు.

తర్వాత ఇద్దరూ చెరోకాసిని పెగ్గులు స్కాచ్ తాగారు అయినా ఆయన మనసు కుదుట పడలేదు.

మరేంచెయ్యాలి........

ఇలాంటి ఆపత్సమయాలలో ఆదుకుని మనసుని రంజింప చెయ్యడానికి ఆయనకి తెల్సున్న స్త్రీ ఒకామె ఉంది. ఆమె పేరు రజని........

పరాత్పరరావు గారు ఆమెను గెస్టు హౌస్‌కి పిలిపించుకున్నారు. ఆయన

స్నేహమేరా జీవితం

ఓ పేషెంట్ డాక్టర్ దగ్గరకు వెళ్ళి మందు తీసుకున్నాడు మామూలు ప్రకారం.

"చూడు డాక్టర్! మనిద్దరకీమధ్య ఎంతో కంత స్నేహం కూడా ఉంది కాబట్టి. నీకు డబ్బివ్వటం నాకు అంతగా నచ్చటం లేదు. అందుకే నేను నా విల్లులో నీకూ భాగం ఉండేట్లు రాశాను..." అన్నాడు పేషెంట్.

డాక్టర్ పేషెంట్ భుజం ఆప్యాయంగా తట్టాడు.

"నీ దెంత గొప్పమనసని నాకు తెలుసు! అదిసరే. నీకిచ్చిన ప్రిస్క్రిప్షన్ ఓసారి ఇటివ్వు. కొంచెం మార్పు చేయాల్సి ఉంది."

మనసు ఉల్లాసపరచడానికి ఆమెబహుధా ప్రయత్నించింది.

ఊహూ! అయినా ఉపయోగం లేదు. క్షణక్షణానికి ఆయనో మనసులో బాధ పెరిగి పోతోందేతప్ప ఉపశమనం కలగడంలేదు.

ఏంచెయ్యాలి? మరేమిటి చెయ్యాలి?

ఎసిమ్లామో వెళ్ళి నాల్గురోజులుండి రమ్మని కొందరు స్నేహితులు ఆయనకి సలహాచెప్పారు.

ఆయనకా సలహాయే నచ్చలేదు.

ఏమిచెయ్యాలి —ఏదైనా చెయ్యాలి....

ఆరోజు రాత్రి ఆయన కాలుగాలిన పిల్లిలా అటు, ఇటు తిరుగుతూనే ఉన్నారు. తిరుగుతూ, తిరుగుతూ కాలేజీలో చదువుకుంటున్న కొడుకు గదిలో కెళ్ళారు.

ఆయన కొడుక్కి సంగీత మంటే ఇష్టం. అతని దగ్గర దేశీ, విదేశీ సంగీతం కేసెట్లుకొన్ని వందలు ఉన్నాయి.

పరాత్పరరావు గారు ఆ కేసెట్లు ఒక్కొటి చూశారు. కొంత సేపయ్యాక అందులో ఓ కెసెట్ తీసుకుని తన గదిలోకి వెళ్ళిపోయారు.

ఆయన శుభ్రంగా షవర్ కింద స్నానం చేసారు. వళ్ళంతా పౌడర్ అద్దుకున్నారు. ఉడుకులాం రాసుకున్నారు. పాము కుబుసం లాంటి తెల్ల పంచె లుంగీలా కట్టుకున్నారు. పాము చర్మంలా ఉన్న పట్టుచొక్కా తొడుక్కున్నారు. గుండెలకిందుగా వేలాడేటట్టు మెడలో బంగారపు గొలుసు వేసుకున్నారు. ముత్యం, పగడం, గోమేధుకం రాళ్ళు పొదిగిన ఉంగరాలు వేళ్ళకి పెట్టుకున్నారు.

గదిలో ఏ. సి. ఆన్ చేసి పెద్ద సింహాసనం లాంటి కుర్చీలో కూర్చున్నారు. కేసెట్ తిరగడం మొదలెట్టింది. పాటలువస్తున్నాయి. ఆయన కళ్ళుమూసుకుని వింటున్నాడు.

ఆయనకి ఆనందంగా ఉంది.

ఆహ్లాదంగా ఉంది.

కళ్ళ మీదికి మత్తు వచ్చేస్తోంది.

రంగారావుకి ఫోన్ చేసి రంగా! నా మనసు ఇప్పుడు హాయిగా వుందిరా - పాటలు వింటున్నాను. ఎంత హాయిగా ఉన్నాయనుకున్నావ్. ఇపుడు నా మనసులో రవ్వంతకూడా బాధ లేదు. ఆయాం హాపీఎగైన్. "అని ఫోన్‌పెట్టేసారు.

కేసెట్ తిరుగుతోంది.

పాటలు వస్తున్నాయి.

అవి విప్లవ గీతాలు, పోరాటాల పాటలు........

"నా మాటనమ్మండి ఇంటర్వ్యూకోసం యీవూరొచ్చాను. తిరిగి మావూరెళుతూ కొద్దిగా టిఫిన్ తీసుకుందామని యిక్కడాగాను. టిఫిన్ చేసి లేచేసరికి జేబులో వుండవలసిన పర్సు బెంచీ క్రింద పడుంది అందులో వుండవలసిన ఇరవై రెండ్రూపాయలు లేవు." యిదీ జరిగిన విషయం అన్నట్లు ఆగాడు నిరుద్యోగి సుబ్బారావు అసలు సిసలైన నిర్దోషిలా.

దోసె తిరగేస్తున్న అట్లకాడనిశ్చలమై పోయింది.

వినోదం కోసం కాచుక్కూర్చున్న కళ్లు కొంచెం ముందుకు ఒంగాయి.

రాజకీయాల్ని, దుష్కర్మాల్ని బుర్రలోకెక్కించుకుంటున్న కళ్లు కళ్లద్దాల తెరల్ని తొలగించి వేడుకగా చూచాయి.

టీ కొట్టాడి గంభీర కంఠస్వరానికి జీవమొచ్చింది: "చూడబ్బాయ్ నువ్వు సవాలక్ష కథలు చెప్పుగాక నమ్మేదిలేదు. అనవసరంగా విసిగించకుండా రెండ్రూపాయల బిల్లిచ్చి కదులిక్కణ్ణుంచి."

పోకచెక్క

సుబ్బారావుదసలే షిఫీకి గుండె, ఈ దెబ్బతో "అంబా" అంది.

పర్సులోనిదబ్బులు కొట్టేయబడ్డాయని తెలిశాక ....అవి యిహ తన చేతికి రావని నిశ్చయించుకున్నాక గత్యంతరం లేనట్లు, "ఓ గంట టైమివ్వండి. మీడబ్బు పికిచ్చేస్తాను." అన్నాడు సుబ్బారావు.

"వెళ్లినవాడివి వెళ్లినట్లేవెళ్తే యిూ కేమిటి మిగిలేది...బూడిద" పెనం మీద దోసె తిరగిస్తూ డబ్బులివ్వకపోతే నీకూ యిదేగతి పడుతుంది అన్నట్లు సింబాలిక్‌గా చూశాడు టీ కొట్టాయన.


"అంతనమ్మకం లేనిపక్షంలో యీ బియ్యే సర్టిఫికెటు వుంచండి మళ్లీవచ్చి తీసుకెళ్తాను" ఫైలు ఓపెన్ చేస్తూ అన్నాడు సుబ్బారావు.

"మాదగ్గర పొయ్యి ముట్టించుకునేందుకు...పొట్లాలు కట్టించేందుకు కాగితాలు యింతకన్న మంచివేవున్నాయిలే...ముందు డబ్బులుతియి" హెచ్చరికగా అన్నాడు టీ కొట్టాయన ..గాడిదా గంధం చెక్కల సామెతలో తప్పులేదని ఋజువు చేస్తూ.

మూడు సంవత్సరాలు కష్టపడి వేలకు వేలు తగలేసి అహోరాత్రులు నిద్రకి కరువై, నిద్రని అక్షరాలుగా మార్చి, కలంతో కాలంతో భయంకర యుద్ధం సాగించి ఫస్ట్‌క్లాసులో పాసయినందుకు యూనివర్సిటీవాళ్లు సగౌరవంగా ప్రధానం చేసిన బియ్యే సర్టిఫికెటు విలువ,పొట్లాలు కట్టియిచ్చే చిత్తుకాగితం విలువకన్న ఓ మెట్టు తక్కువేనని అంటోంటే గుండెల్లో ఎవరో కత్తులతోట నాటినట్లనిపించింది సుబ్బారావుకి. అలవికాని ఊళ్లో అధికులం అనటంబావుండదని గుర్తించిన వాడు కనుక, గుండె నిబ్బరంతోనూ కాస్తంత పెదవాడు కనకస్తబ్ధంగా, నిస్సహాయంగా చూస్తుండి పోయాడు.

అప్పటిదాకా ఆ తతంగమంతా చూస్తున్న అప్పలనర్సుకి "యవ్వారం సుతి మించుద్దేమో" నని అనుమానమేసి, "సిద్దయ్యా ఇతగాడెవురో సూడెంటు కుర్రోణ్ణాగున్నాడు. నువ్వంతంత మాట్లనటం...అతగాడు రెచ్చిపోవటం... అనక జుట్లు పట్టుకోవటం ...యిదంతా ఎందుకొచ్చిన గోలగానీ అబిల్లు నేనిత్తాలే అతన్ని పోనియ్...పోయిరా బాబూ" అంటూ సుబ్బారావు వేపు చూసేసరికి నమ్మలేకపోయాడు సుబ్బారావు యింకా యీమాత్రపు మానవత భూమ్మీద మిగిలి వున్నందుకు. అతని చూపుల్లోని కృతజ్ఞతకి చిద్విలాసంగా నవ్వాడు అప్పలనర్సు, "నీపర్సులో యిరవై రెండ్రూపాయలు కొట్టేసినాను యీ మాత్రం సాయం చెయ్యలేనా" అన్నట్లు.

బ్రతుకు జీవుడా అంటూ బైటపడ్డాడు సుబ్బారావు.



ఆతర్వాత సుబ్బారావు డబ్బులు అప్పలనర్సు జేబులోకి, టీకొట్టాయన గల్లాపెట్టెలోకి విశ్లేషణం చెందడం కూడా చూశానుగానీ "అన్యాయం" అనిమాత్రం అనలేక పోయాను... అన్యాయపు కణకు పావాలక్రింద అనుక్షణం అన్యాయమైపోతూ "యిది "అన్యాయం" అని అరవలేని మూగవాళ్ల చెమటనీ పిరికి కండల్నీ... పసచచ్చిన నెత్తురునీ పంచుకున్నవాణ్ణిగదా! మెల్లగా అక్కణ్ణించి జారుకున్నాను "ఇది అన్యాయం" అంటే నేనెక్కడ అన్యాయమై పోతానోనని భయమేసి.

తప్పునాదే

డి. విద్యేశ్వరి

"సరళా! మామయ్యకిమందు, కాఫీ ఇచ్చావా?"

"ఇంకా లేదక్కయ్యా, అలసటగా వుండి కాస్త నడుం వాల్చాను. అలాగే నిద్రపట్టేసింది. ఇదుగో, ఇప్పుడే కాఫీ కలుపుతున్నాను." "ఏమోనమ్మా, ఎవ రెవరికి ఏ వేళలో ఆ ముసలాయన మీద ప్రేమ పుట్టుకొస్తుందో చెప్పలేం. ఎంత చాకిరీ చేస్తున్నా ఇంకా ఏదో చెయ్యనట్టే మాట్లాడుతారు. వేళ తప్పితే ప్రాణం తీసేస్తారు. అయినా మందువేళ చూసు కుని పడుకొని లేస్తే పోయేదిగా!"

సరళ మూతి ముప్పై వంకర్లు తిప్పింది.

ఈవిడ పెద్దరికం నా మీద చూపి స్తోంది. మహిళాసభలో మీటింగు వుంది. నేను వెళ్ళకపోతే కొంపలు మునిగిపోతా యని పన్నెండు గంటలకి గుమ్మం దిగింది. మూడున్నరవరకు ఏంమీటింగో అడిగేవాడు లేకపోతే ఇష్టం వచ్చిన ఆటలు ఆడవచ్చును



తనలో తనే గొణుక్కుని కసిగా గ్లాసులు, చెమ్చాలు చప్పుడు చేస్తూ కాఫీ కలపటం ప్రారంభించింది.


గదిలో మంచం మీద వున్న శివ రామయ్యకి అన్నీ వినిపిస్తూనే వున్నాయి. "ఈ పక్షవాతం వచ్చి కాలు, చెయ్యి పడిపోయేకన్నా చెవులు వినిపించక పోయినా, అసలు ఆలోచనలు లేకుండా మెదడు చచ్చుబడిపోయినా ఎంతో బాగుం డును" అని లక్షా తొంభైయ్యోసారి అనుకున్నాడు

వారం రోజులక్రితం శివరామయ్యకి పక్షవాతం వచ్చి కాలు, చెయ్యి పడి పోయాయి. మాటకూడా స్పష్టంగా లేదు. మొదటి రెండు రోజులు ముగ్గురు కొడు కులు, ఇద్దరు కోడళ్ళు ఇద్దరు కూతుళ్ళు, అల్లుళ్ళు చేసిన హడావిడి, వాళ్ళ ఆదుర్దా చూసి, అనుక్షణం తనని కనిపెట్టుకుని సేవచేసిన వాళ్ళ ప్రేమకి శివరామయ్య పొంగిపోయాడు.

"నా పిల్లలకి నా మీద ఇంత ప్రేమ వుండగా నాకింకేం కావాలి" అనుకుని తన బాధని కూడా మర్చిపోయాడు.

మూడో కోడలు పురిటికి వెళ్ళింది. డాక్టరు ప్రయాణం చెయ్యకూడదన్నారని రాలేదు. వార్త తెలిసిన తరువాత రెండు రోజుల్లో పొద్దున్నా, సాయంత్రం ట్రంక్ కాల్ చేసి, "మామయ్య ఎలా వున్నారు? నాకిక్కడేం తోచటంలేదని" అంటోందని చెప్తే, కోడలైనా కూతురులా ఆరాట పడుతోంది. అనుకుంటేనే కళ్ళు చెమ ర్చాయి.

మూడో రోజు సాయంత్రం నుంచి ఇంట్లో వాళ్ళ ప్రవర్తనలో ఏదో మార్పు కన్పించింది. ముందు అది తన భ్రమ ఏమో అనిపించింది. "ఇక మంచంమీద నుంచి లేవలేను" అనే భయంకరమైన ఆలోచన వలన తనలో కలిగిన అలజడి వల్ల తన మనసు ఎదుటివాళ్ళను గురించి వికటంగా ఆలోచిస్తోందేమో అను



కున్నాడు. ఇంకొక రోజు గడిచాక వాళ్ల ప్రవర్తన చిత్రంగా కన్పించటం తన భ్రమకాదని అర్థమైంది. ఇంతకుముందు వాళ్ళలో వున్న ఆదుర్దా, తనను గురించిన ఆందోళన క్రమంగా తనపట్ల ఉదాసీనంగా, విసుగుగా మారాయని గ్రహించటానికి శివరామయ్యకి ఎక్కువసేపు పట్టలేదు.

"అన్నయ్యా, నాన్నకి తగ్గుతుందంటావా? మళ్ళీ లేచి తిరుగుతాడా? ఎన్నాళ్ళని ఇక్కడవుండను ఆయనకి, పిల్లలకి చాలా ఇబ్బందిగా వుంటోంది. ఏమిటో! సుఖంగా తిని తిరిగేవాడికి ఈ జబ్బు వచ్చిపడింది. వెళ్ళలేక, వుండలేక మాకు సంకట పరిస్థితి వచ్చిపడింది." నాలుగో రోజు సాయంత్రం చిన్న కూతురు పెద్ద అన్నగార్ని అడిగింది.

"అది కాదురా తమ్ముడూ! పిల్లలకి పరీక్షలు జరుగుతున్నాయి. మేం మాత్రం ఎన్నాళ్ళని వుండగలం చెప్పు. అసలింతకీ డాక్టరుగారేమంటారు?

"ఏమంటారే! నాన్నకా డెభ్భై ఏళ్ళు దాటాయి పెద్ద వయసు, వచ్చిన జబ్బా పక్షవాతం.

"ఏం చెప్పలేను ఏం జరిగినా ఎదుర్కోటానికి మీరు సిద్ధంగా వుండాలి అన్నారు డాక్టరుగారు?"

పెద్దకొడుకు అక్కకి, చెల్లెలికి కలిపి సమాధానం చెప్పటం శివరామయ్యకి విన్పిస్తూనే వుంది. ఆ మర్నాడు ముఖాలు దిగులుగా పెట్టుకుని తండ్రి మంచందగ్గర కాస్సేపు కూర్చుని, ఇంటికి వెడతామని రోజూ వచ్చి చూస్తామని సైగలతో చెప్పి అక్కచెల్లెళ్ళిద్దరూ ఎవరింటికి వాళ్ళు వెళ్ళిపోయారు.

"చూసావా సరళా! ఇక్కడే వుంటే ముసలాయనకి సేవ చెయ్యాల్సివస్తుంది. మనకెందుకీ బాదరబందీ అని కూతుళ్ళిద్దరూ తప్పుకున్నారు. కోడళ్ళం-ఆయనకి సేవచెయ్యటం మనకి తప్పదని చేతల్లో చూపించారు. అయినా, ఇంతకుముందు ఎన్నిసార్లు వాళ్ళ ఇల్లు పనివాళ్ళ మీద, పిల్లలమీద వదిలి ఊళ్ళకి వెళ్ళలేదు. ఒక్క ఊళ్ళో వుంటున్నా ఎలా దాటుకున్నారో!"


పెద్ద కోడలు సుందరి ఆడపడుచుల మీద ఒక విసురు విసిరింది.

"అంతా తెలివిగలవాళ్ళే అక్కయ్యా మనం తప్ప. అవసరం వచ్చినప్పుడే అసలు రంగులు బయట పడతాయి." తోటి కోడలుతో ఏకీభవించింది చిన్న కోడలు సరళ.

"ఏరా అన్నయ్యా! ఇంటి విషయం, పొలం విషయం నాన్న నీతో ఎప్పుడన్నా మాట్లాడాడా?" రెండో కొడుకు అన్నగార్ని అడిగాడు.

"మీకిద్దరికీ తెలియకుండా నాతో మాత్రం ఎలా చెప్తాడురా! శిస్తులు వచ్చినప్పుడన్నా పదిరూపాయలు ఎవరమన్నా ఎరుగుదుమా! అంతా ఆయనే చూసుకున్నాడు. ఆయనే ఖర్చు పెట్టుకున్నాడు. అసలా పొలం ఎంత వుందో, ఏం పండుతోందో ఎవరికి తెలుసు."

"ఆయన పద్ధతే అంత. అంతా తనే నిర్వహించాలనుకుంటాడు. ఇప్పుడు మనకేమీ తెలియదు. ఆపొలం చేసేవాడు ఏం చెప్తే అది నమ్మాల్సిందే. డబ్బంతా ఆయన ఏం చేసేవాడో, ఎక్కడన్నా బ్యాంక్‌లో వేశేవాడా?" మూడో కొడుకు సందేహం వెలిబుచ్చాడు.



"ఏమో! ఎవరికి తెలుసు. ఎవరికేం పెట్టాడో, ఏమిచ్చాడో, సంక్రాంతి పండగకి జతబట్టలు తప్ప మనకి ఆయన ఎప్పుడేమిచ్చాడు గనుక." పెద్దన్నగారి మాటలకి తమ్ముళ్ళిద్దరూ వంత పలికారు.

ముందర గదిలో ఎవరు ఏం మాట్లాడినా శివరామయ్యకి స్పష్టంగా విన్పిస్తోంది. మాటతోపాటు తనకి వినికిడి సరిగ్గా లేదని వాళ్లు అనుకుంటున్నారో, లేక తను విన్నా ఫరవాలేదని, అసలు వినాలనే వాళ్ళ మనసులో మాటలు బయట పెడుతున్నారో శివరామయ్యకి తెలియటంలేదు.

ఈ వారంలో ఆయనకి తన చిన్ననాటి స్నేహితుడు కృష్ణమూర్తి చాలా సార్లు జ్ఞాపకం వచ్చాడు. ఎక్కడో దూరంగా ఉద్యోగం చేస్తున్నప్పుడు, తరువాత రిటైరై పోయాక కూడా ఏడాదికి ఒకసారి ఆంధ్రదేశం వచ్చేవాడు. తప్పకుండా ఒకరోజు శివరామయ్యతో గడిపేవాడు.

"ఒరేయ్! శివుడు! మనం పెద్దవాళ్ళమయిపోయాం. కొన్ని బాధ్యతలు వాటితోపాటు బంధాలు కూడా వదిలించుకోవటం మనకే మంచిది. నిన్ను చూస్తుంటే ఒక సంవత్సరం కన్నా ఒక సంవత్సరం బంధాలు పెంచుకుంటున్నావు తప్ప విడిపించుకోవటం కన్పించటం లేదు. మన పిల్లలకి వాళ్ళ బరువు బాధ్యతలు తెలిసేటట్టు చెయ్యాలిగాని, ఇంకా మనమే వాళ్ళ కోసం, వాళ్ళ పిల్లలకోసం పాకులాడి, అన్నీ చెయ్యటం మంచిది కాదురా."

ప్రతిసారి శివరామయ్యకి హితబోధ చెయ్యకుండా వదిలేవాడుకాదు.

"నా ఒంట్లో ఓపిక వుంది. చేసేందుకు వేరే పనేమీ లేదు. ఆ భగవంతుడేదో ఇంత ఇచ్చాడు. నా పిల్లలకి, నా మనుమలకేగదా నేనేం చేసినా, ఏం పెట్టినా!" తేలిగ్గా కృష్ణుడి మాట కొట్టి పారేసేవాడు తను.

"నీకున్నది పిత్రార్జితం, కనీసం నీ కొడుకులకైనా రాబడి వివరాలు తెలియటం అవసరం. లేకపోతే ఆస్తంతా నువ్వేదో ఖర్చు పెట్టేసుకుంటున్నావని

కనుపాప కరువయిన....

లక్షాధికారి లక్ష్మణరావ్ గారికి ఓ కన్నుపోయింది. దాని స్థానంలో ఓ గాజుకన్ను- చాలా డబ్బు ఖర్చుచేసి పెట్టించుకున్నాడాయన. ఆ కన్ను ఎంత సహజంగా ఉందంటే రెండింట్లో ఏది గాజు కన్నో ఎవరూ చెప్పుకో లేకపోయారు.

ఓ రోజు చాలా బీద పరిస్థితిలో ఉన్న అతని స్నేహితుడొకడు అతని దగ్గరకొచ్చాడు.

"నాకు అర్జంటుగా అయిదువేల రూపాయలు అప్పుకావాలిరా! ఆరు నెలల్లో తీర్చేస్తాను! నువ్వు కాదంటే నాకింక వేరే గత్యంతరం లేనేలేదు:" అన్నాడతను దీనంగా.

లక్ష్మణరావ్ ఓ క్షణం ఆలోచించాడు.

"సరే- ఇస్తానుగానీ- నువ్వో విషయం చెప్పగలగాలి! నారెండు కళ్ళల్లో ఏది గాజు కన్ను?"

స్నేహితుడు ఏ మాత్రం తడుముకోకుండా తక్కున చెప్పేశాడు.

"ఎడమకన్ను"

లక్ష్మణరావ్ అయిదు వేలు ఇస్తూ "ఎలా కనుక్కో గలిగావ్?" అనడిగాడు.

"అందులో కష్టమేముందీ? ఆ కంట్లోనే కొంచెం మానవత్వం జాలీ కనబడుతున్నయ్-"


చెప్పాడు స్నేహితుడు-

వాళ్ళు అపోహపడగలరు. పైగా కూతుళ్ళకి పెడుతున్నావని కొడుకులు, కొడుకులకే అంతా ఇస్తున్నావని కూతుళ్ళు అనుకుంటే వాళ్ళలో వాళ్ళకి అసూయలు పెరిగే ప్రమాదంవుంది. డబ్బు ఎంతైనా వెయ్యగలదు." ఒకసారి హెచ్చరించాడు కూడా!

ఆ రోజు తనెంత నవ్వుకున్నాడు! తనపిల్లలా, ఒకళ్ళంటే ఒకళ్ళు అసూయ పడేది. తన పిల్లలా తనని డబ్బుగురించి ప్రశ్నించేది! క్రమంగా ఆ ఆలోచనే దుర్భరంగా తోచింది. కాని ఈ రోజే మవుతోంది. కృష్ణుడు చెప్పినట్టే జరుగుతోంది.

"మనం పెంచిన పిల్లలకి, ప్రపంచంలో పరిస్థితులతోపాటు మారుతున్న మన సంతానానికి తేడా వుంటుంది. అందుకే నేను ఏ విషయంలోనైనా ఖచ్చితంగా వుంటాను. కూతుళ్ళకి ఇవ్వదల్చుకున్నది పెళ్ళిళ్ళకి ఇచ్చేశాను. వాళ్ళ సంసారాలు ఏర్పడ్డాక కొడుకులకి ఇవ్వగలిగినదేదో ఇచ్చాను. ఇష్టమైతే నాతో కలిసి స్వంత ఇంట్లో వుండవచ్చును. లేకపోతే వేరుగా వెళ్ళవచ్చనని చెప్పేశాను. పెద్దవాడు, నాలుగోవాడు నాతో వుంటారు. రెండోవాడు, మూడోవాడు ఆఫీసుకి దూరమౌతుందని వేరుగా వెళ్ళారు. అది సాకు మాత్రమేనని, వారి భార్యలకి ఉమ్మడికుటుంబంలో వుండటం ఇష్టంలేదని నాకు తెలుసు. అయినా నేనేమీ అడ్డుచెప్పలేదు. ఇప్పుడు అందరు వస్తూపోతూ వుంటారు ఆడపిల్లలైనా అంతే అన్నదమ్ములతో అభిమానంగా వుండవచ్చుగాని, వాళ్ళ బాధ్యతలు వీళ్ళమీద వెయ్యకూడదని నేనంటాను. అది నా సిద్ధాంతం నాతో వాళ్ళకి బాధలేదు, వాళ్ళ సమస్యలు నాకు అంటవు. కొడుకైనా, కూతురైనా ఈ సహాయం కావాలని గాని, నా సలహా కావాలని గాని అడిగితే కాదనను. నాలాగ నువ్వుకూడా ఎందుకుండలేవు?"

కృష్ణుడు తన పద్ధతిని అరడజను



సార్లైనా అనేక రకాలుగా తనతో చెప్పాడు. అలా వుండమని తనకి బోధించాడు. అప్పుడు తానునవ్వుకున్నాడు. పిల్లలపట్ల వాడికి ఉండవలసిన ప్రేమాభిమానాలు లేవని, ఏది చేసినా డ్యూటీగా చేస్తాడని నొచ్చుకున్నాడు. తనకి పిల్లలమీద వున్న ప్రేమకి, తన పిల్లలకి తనమీద వున్న గౌరవానికి ఏదీ సాటి లేదని మురిసిపోయాడు.

కాని రెండేళ్ళనించి తనకి కొన్ని రకాల చికాకులు కలుగుతున్నా, పిల్లల కోసం అనుకుంటూ వాటిని భరిస్తూ వచ్చాడు. ఇవాళ మంచంలో పడ్డాక ఆ చికాకులు రావటం, తన పిల్లలే ఇలా మాట్లాడటం, ఇది ఎవరిలో లోపం అని ఆలోచించే అవసరం కలుగుతోంది.

"అమ్మా! ఇవాళ స్కూలు ఫీజు కట్టాలి"

"నన్నడుగుతావేం! నేనెప్పుడైనా నీకు డబ్బిచ్చానా, తోడు వచ్చానా, తాతయ్య నడుగు."

మొదట్లో కొడుకులకి వీలుకాదని, మనుమలు చిన్నవాళ్ళని ఆ టైముకి తను వాళ్ళవెంట వెళ్ళటం మొదలు పెట్టాడు.

"నువ్వు కట్టేశావా? డబ్బు ఇదిగో నాన్నా" అని కొడుకు ఇవ్వబోతే,

"ఒద్దులేరా, ఉండనీ" అన్నాడు. వాడి దగ్గర తను డబ్బు తీసుకోవటమేమిటి అనిపించింది.

ఆ తరువాత మనుమలందరికీ జీతం కట్టటం తన వంతయింది. మొదట్లో ఏం బాధగా తోచలేదు. కానీ ప్రతినెలా నలుగురికీ తనే జీతం కట్టాలంటే పంట డబ్బు చేతికి రాని నెలల్లో ఇబ్బందిగా వుండేది. తనకి డబ్బు చేతిలో లేకపోతే తోచదు. వడ్డీకి తెచ్చి పంట రాగానే తీర్చేవాడు. ఒక్కొక్కసారి పొలానికి పెట్టుబడి అవసరమయ్యేది. ఖర్చుఎక్కువైన కొద్దీ సం॥చివరలో అప్పుకూడా పెరిగేది. ఇంట్లోకి కూరలు, పళ్ళుకొంటే తను ఎవర్నీ డబ్బు అడిగేవాడుకాదు.

రెండు రెళ్ళు

పర్సనల్ సెక్రటరీ ఉద్యోగానికి ఇంటర్వ్యూ జరుగుతోంది.

"రెండూ, రెండూ ఎంత?" అడిగాడు ఓ అధికారి మొదటి అమ్మాయిని.

"నాలుగు" అందా అమ్మాయ్.

రెండో అమ్మాయ్ ఓ క్షణం ఆలోచించి "ఇరవై రెండు" అంది.

మూడో అమ్మాయ్ కాసేపు ఆలోచించి "అయితే నాలుగు. లేపోతే ఇరవై రెండు" అంది.

ఇంటర్వ్యూ చేసే అధికారి అక్కడే కూర్చున్న బాస్‌కి వాళ్ళ గురించి వివరించాడు.

"మొదటి అమ్మాయ్ ఖచ్చితమైన సమాధానం చెప్పేసింది. రెండో అమ్మాయ్ మనమేదో ట్రిక్ ప్లే చేస్తున్నా మనుకుంది. మూడో అమ్మాయ్ ఎందుకయినా మంచిదని రెండు సమాధానాలు చెప్పేసింది. మరి వీళ్ళ ముగ్గురిలో ఎవరిని సెలక్ట్ చేస్తారు?

బాస్ ఏ మాత్రం తడుముకోకుండా జవాబిచ్చాడు.

"తెల్లగా, బాగా పుష్టిగా, సెక్సీగా ఉంది చూడండి. ఆ అమ్మాయిని సెలక్ట్ చేస్తున్నాను."

రోజూ మార్కెట్ వైపువెళ్ళే అలవాటున్న తనకి ఇంకాకొన్ని చెప్పుకోడానికి చిల్లర ఖర్చులనేవి తప్పేవికావు.

కూతుళ్ళ పిల్లలు, కొడుకుల పిల్లలు అందరితో తనకి కాలక్షేపం. వాళ్ళకి పాఠాలు చెప్పటం, వాళ్ళతో కబుర్లు చెప్పటం తన దిన చర్య.


"అమ్మా నాన్నా సెకండ్‌షోకి వెడతారు. సినిమాకి వెడదాం, మాకుతోడురా తాతయ్యా" మనుమరాలు అడిగితే కాదనలేదు మొదట.

రానురాను పెద్దవాళ్ళ సినిమాలు, పిల్లల సినిమాలు వేరయి, పిల్లలకి తాతయ్యతో సినిమాకి వెళ్ళటం అలవాటుగా మారింది.

"మీ పిల్లల్ని సినిమాకి తీసుకెడుతున్నాను, డబ్బియ్యండి" అని తను వాళ్ళని అడగలేదు. వాళ్ళంతట వాళ్ళె న్నడూ టికెట్లు ముందు తెప్పించాలన్నా, పిల్లలు వెడుతున్నా డబ్బియ్యలేదు. నెలకి ఒకసారయిన్నా పదిమంది మనుమలతో సినిమా అంటే మాటలు కాదుకదా— ఈ ఖర్చులన్నీ తాను ఎక్కడినుంచి ఎలా నిర్వహిస్తున్నాడని వాళ్ళు అనుకుంటున్నారనే ఆలోచన అప్పుడు రాలేదు. ఇప్పుడు వచ్చినా తను ప్రశ్నించే స్థితిలోలేడు.

మనుమలు సరదాపడి 'తాతయ్యా అది కావాలి, ఇది కావాలి' అంటే తను కాదనలేక పోయేవాడు. 'అన్నీ తాతయ్యని అడుగుతున్నారెందుకని' వాళ్ళ తలిదండ్రులువాళ్ళనిఎప్పుడూ అనలేదు. పైగా "వాళ్ళతాతయ్యని అడక్క ఇంకెవర్ని అడుగు తారంటూండేవారు. ఇలాంటి సన్నివేశాలు ఒకటి, రెండు కృష్ణుడి కంట బడ్డాయి. తను వడ్డీకి అప్పు తెచ్చే సంగతి ఎలాగో పసికట్టాడు. తనని ఒక మాటు తీవ్రంగానే మందలించాడు.

"ఈ చిక్కు నువ్వు ఆ పొలంవాళ్ళకి పంచితే ఉండక పోయేది. పిత్రార్జితం అంతా నువ్వే ఖర్చు పెట్టుకుంటున్నావనే బాధ వాళ్ళకి లోపల వున్నట్టుంది. అందుకే పిల్లల నెపంతో కొన్ని ఖర్చులు నీకు అప్పు చెప్పారు. వాళ్ళతో ముఖాముఖీ మాట్లాడి ఏటాకొంత డబ్బు వాళ్ళ



కియ్యి కూతుళ్ళకి మనుమలకి నీ పీలును బట్టి ఏపండుగకో నీకు తోచింది చేతిలో పెట్టు. ఈ అప్పులు, వడ్డీలు నీకు తప్పతాయి."

ఆ రోజు తనేమనుకున్నాడు! తన కొడుకులుడబ్బుకి ఆశపడేవాళ్ళన్నందుకు కృష్ణుడిమీద కోపం తెచ్చుకున్నాడు. తన పిల్లలకి, తనకి మధ్య గోడ కడుతున్నాడని అనుమానించాడు. కాని ఈ రోజేమయింది. కృష్ణుడు చెప్పిందే నిజమయింది. తను వాళ్ళతో ఆస్తి గురించి మాట్లాడలేదని వాళ్ళకి కోపంగా వుంది. అలా ఎందుకుండాలి? తనకి మాత్రం తన తండ్రిచెప్పాడా? తనే నాడైనా ఇలా అనుకున్నాడా? తను స్కూలు టీచరుగా చేసినా తనజీవితంలోంచి తండ్రికి పండో కాయో తెచ్చి ఇచ్చాడే కాని, ఆయన నుంచి ఏమైనా ఆశించాడా? తనకి పెట్టలేదని. చెప్పలేదని అనుకున్నాడా? తన లాగే తన పిల్లలు కూడా ఆలోచిస్తారని భ్రమపడ్డాడు. కాని కృష్ణుడి మాటే నిజం. "మన ఆలోచనలు వేరు. మన రోజులు వేరు. పిల్లల అభిప్రాయాలు వేరు" అనేవాడు. ఆ మాటలకి అర్థం ఇప్పుడు తెలుస్తోంది.


సరళ కంఠం గట్టిగా వినపడడంతో శివరామయ్య ఆలోచనలు తెగిపోయాయి.

"వెధవ కొంప, వెధవ కొంపాని! లంకంత కట్టిపారేశారు. పనిమనిషి రాకపోతే ఊడవలేక నడుం పడిపోతోంది. పీలూ, చాలూ లేని ఊరంత గదులు."

"ఊరుకో సరళా. అరిస్తే ఇంకా నీరసం రావటం తప్ప ఫలితమేమిటి? అయినా ఇల్లంతా నువ్వే ఊడవాలా? పిల్లలెవరినైనా కొన్ని గదులు ఊడవమను. చక్కగా గిరిధర్ వాళ్ళ లాగా రెండుపోర్షన్స్‌గా కట్టుకుంటే బాగుండేది. అవసరమున్న గదులే వాడు కోవచ్చు. ఎవరికి వాళ్ళు వుండాలనుకున్నా వీలుగా వుంటుంది."

"అంతేలెండి. అదృష్టం వుండాలి. ఇల్లు కట్టేటప్పుడు మీరు వెంట వున్నారుగా. వీలుగా కట్టించుకోవాలని మీకు మాత్రం తోచిందా?"

"నాకు తోచినా, తోచక పోయినా ఒకటే. ఆయన ఎవరిమాటైనా వినేవాడు




కనుకనా?"

'చివరికి తను కట్టించిన ఇల్లుకూడా వీళ్ళకి నచ్చకుండా పోతోంది. పిల్లలంతా వున్నప్పుడు కూడా ఇరుకుగా వుండకూడదని విశాలమైన గదులు, పెద్దహాలు, చుట్టూకోటా అన్నీ తను ముచ్చట పడి వేయించాడు. తన ప్లాను చెప్పినప్పుడు వీళ్లెవరూ మాట్లాడలేదు. నువ్వు చెప్పిందే బావుందని తలవూపారు. పెద్దకొడుకు, కోడలు ఇంకేం అనుకుంటున్నారో రెండు వాటాలుగా కట్టి వుండాల్సిందిట. అంటే వీళ్ళకి విడిగా వుండాలనే కోరిక కూడా వున్నట్టుంది. రేపు, ఒక వేళ తనకేమైనా అయితే, తను పోగానే, ఇల్లు అమ్మేసి ఎవరివాటా వాళ్లు తీసుకుని విడిపోతారా?

ఆ ఆలోచనే శివరామయ్య గుండెల్లో ముల్లులా గుచ్చుకుంది. 'అలా ఒకరక్క మందే ఎలాగో ఒకలా ఇల్లు, పొలం గురించి తను పిల్లలకి చెప్పాలి. తను ఒక్కడే కావటంచేత తన తండ్రి తరువాత ఆస్తి మొత్తం తనకే వచ్చింది. ఇప్పుడలా కాదు. రేపు తన తరువాత వీళ్ళలో ఎలాంటి పొరపొచ్చాలు రాకూడదు. అందుకే ఏదో ఒకటి చెయ్యాలి.

పిల్లల్ని ఎప్పటికీ తన రక్షణలో వుంచి కాపాడాలనుకోవటం, వాళ్ళని చిన్నవాళ్లుగానే భావించటం; కృష్ణుడు చెప్పినట్టు చాలా పొరపాటు. ఆ పొరపాటుకి ఫలితాలు ఇలాగే వుంటాయి. మారే పరిస్థితులతోపాటు అభిప్రాయాలు, ఆలోచనలు మారతాయని గుర్తించక పోవటం — నిజంగా తప్పునాదే — ఈ తప్పుని ఇప్పుడైనా దిద్దుకోవాలి!

ఆలోచనలతో అలసిపోయిన శివరామయ్య నిస్త్రాణతో కళ్ళు మూసుకున్నాడు.



కుక్కలు నూరేళ్ళు బ్రతకవు!

"మంగమ్మ వాళ్ళ కుక్క చచ్చిపోయింది..."

"కుక్కలు నూరేళ్ళు బతకవు...."

"చిన్నపిల్ల రంగమణి గుండెలవిసేలా ఏడుస్తోంది...."

కిటికిలో చూస్తున్న భాస్కరరావుకు, అక్కడికి రెండు వందల గజాల దూరంలో వున్న మంగమ్మ గుడిసె, చచ్చి పడివున్న కుక్క శరీరం ప్రక్కన భోరున ఏడుస్తున్న రంగమణి; రంగమణిని ఓదారుస్తూ, మంగమ్మ కనుపించారు. మంగమ్మ గుడిసె అవతల అన్నీ పొలాలు. చాలా ప్రాంతం పొగాకు పంటలేశారు.

భార్య కనకదుర్గను తేరిపారిచూశాడు భాస్కరరావు. ఆమె కంటిలో కూడా నీటి పొర కనుపించింది.

"మొదటి ఘట్టం పూర్తయింది మళ్ళీ వారం ఈ పాటికి కుక్కలాగే నువ్వు కూడా...." అనుకున్నాడు భాస్కరరావు.

అప్రయత్నంగా చిన్న నవ్వు భాస్కరరావు ముఖంలో కనుపించింది. కనకదుర్గ పోయిన తర్వాత తన స్వంతమయే ఈ పొలాలు, ఆస్తిపాస్తులు తలచుకునేసరికి చిరునవ్వు. చిరు పులకింత వచ్చాయి భాస్కరరావులో. భాస్కరరావు చిరునవ్వు చూసినప్పుడల్లా కనకదుర్గ వళ్ళు ఝల్లుమంటుంది. క్రూరంగా కనుపించే ఆ నవ్వు చూడలేక ముఖం పక్కకు తిప్పుకుని అంది:

"మీరు మద్రాసు ఎప్పుడువెళ్ళాలి?"

తాత్కాలికంగా తన ఆలోచనలు కట్టి పెట్టాడు భాస్కరరావు.

"మళ్ళీ వారం ఇదే రోజు.... మద్రాసు ఆఫీసు పారంభించే ముందు చిన్న పార్టీ ఇవ్వాలి మన ఇంట్లో. మీ మహిళామండలి వాళ్ళను పిలు.... పార్టీ అంటే గుర్తుకు వచ్చింది. రంగమణిని పిలుచుకురా.... నాతో పాటు టీ తాగుతుంది..."

కనకదుర్గ కించిత్ ఆశ్చర్యపోయింది. భాస్కరరావు ఇంత ఫ్రీగా మాట్లాడలేదు ఇదివరకు. ముభావంగా వుండే

పంటి రమాదేవి

భర్తలో మార్పు వస్తుందా?

కనకదుర్గ బయటకు వెళ్ళింది.

భాస్కరరావు టేబులుఅరతాళం తెరిచాడు. సీసాలో తెల్లటి భస్మం... టికిల్... టొబాకో ఇనసెక్ట్....



కిల్లర్.... రుచి, వాసనవుండదు. నటిలో త్వరగా కరిగిపోతుంది... పొగాకుపైద ఈ మందు తాలూకు లక్షణాలు రెండు రోజులలో మాయమవుతాయి. ప్రయోగ దశలో వున్నప్పుడు ఇంకో వింత విషయం కనిపెట్టారు. ఈ మందు తిన్న పురుగులు ఆనందంగా గెంతాయి.

రంగమణిని తీసుకుని కనకదుర్గ వచ్చింది. రంగమణి లేత బుగ్గలమీద కన్నీళ్ళు చారికలు పెట్టింది. ఇంకా వెక్కుతూనే వుంది.

కనకదుర్గ టీ తీసుకువచ్చింది. రంగమణి తాగుతూవుంటే వంట గదిలోకి వెళ్ళింది. రెండు గుటకలు త్రాగి కప్పు క్రింద పెట్టింది రంగమణి.

"పాపా! టీ వేడిగా వుందా? నేను ఆరబోసి ఇస్తాను...." అని కప్పు తీసుకున్నాడు భాస్కరరావు. చిటికెడు టికిల్ ఆ కప్పులో కలిపాడు. రెండు సెకన్లలో ఆ మందు కరిగిపోయింది. కప్పు తిరిగి రంగమణి కిచ్చాడు.

రంగమణి కప్పులో టీ పూర్తిగా తాగింది టికిల్‌తో సహా.

ఏడుపు మానేసి నవ్వుకుంటూ, గెంతుకుంటూ బయాటకు పరుగెత్తింది.. పొగాకు పంటకు పట్టిన చీడపురుగులు కూడా ఆ మందు తిన్నప్పుడు అలాగే గెంతాయి.

చెంగున పోతూన్న రంగమణినిచూసి భాస్కరరావు అనుకున్నాడు.

"ఇంకా నలభై ఎనిమిది గంటలు........"

○ ○ ○

ఆ రోజూ, మర్నాడు రంగమణిని భాస్కరరావు గమనించాడు. 'టికిల్' వున్న మరో గణం.... ఆ విషం శరీరంలో పనిచేస్తున్న సంగతి, టికిల్ తీసుకున్న వారికి తెలియదు. రెండు రోజుల తర్వాత గుండెలో బృహద్ధమనిలో చేరి ఖుసబుస ంగత . గుండెకు రక్త సరఫరా ఆగి టట్లు చేస్తుంది. కొంత సేపటికి కాలేయం ద్వారా మూత్రపిండాలలో ప్రవేసిస్తుంది. అక్కడవుండే విష పదార్థాలలో ఒకటిగా మారిపోతుంది.

రంగమణి మామూలుగా వుంది.....

టీ తాగిన రెండురోజులకు, రంగమణి తల్లి మంగమ్మ ఆకాశం దద్దరిల్లేలా ఏడుస్తూవుంటే భయభ్రాంతురాలయిన కనకదుర్గ బయటకు పరుగెత్తింది.

ఆడుకుంటూ ఆడుకుంటూ రంగమణి గుండె ప్రదేశంలో గట్టిగా పట్టుకుని నేల కూలింది. మంగమ్మ కంగారుగా వచ్చి క్రింద పడకుండా పిల్లను పట్టుకునే లోపలే రంగమణి ఆఖరి శ్వాస విడిచింది,


"ఏమండీ! రంగమణి పడిపోయింది....". అని కంగారుగా పరుగెత్తుకు వస్తున్న కనకదుర్గను చూసి పెల్లుబుకి వస్తున్న ఆనందాన్ని ఆపుకుంటూ. విచారంగా ముఖం పెట్టాడు భాస్కరరావు.


ఇప్పటినుంచి ప్రాక్టీస్ చేయాలి! కనకదుర్గ పోయిననాడు అనేకమంది చూస్తూ వుంటారు. ఆ రోజు పెర్‌ఫెక్ట్ నటన ప్రదర్శించాలి!

○ ○ ○

రంగమణి అంతిమసంస్కారలయిన తర్వాత రోదిస్తూ ఆ రోజు మంగమ్మ కనకదుర్గ దగ్గరే వుండిపోయింది.

భాస్కరరావు మెదడులో మెరుపులా ఆలోచన వచ్చింది. "టికిల్" మంగమ్మకు కూడా ఇస్తే! చాలా లాభాలున్నాయి. పెద్ద వాళ్ళలో "టికిల్" ఎలా పనిచేస్తుంది తెలుసుకోవచ్చు. రెండు రోజులలో ఇద్దరు పోయారంటే జనంలో భయం ప్రవేశిస్తుంది. ఏదో కొత్త రోగం వచ్చి జనం చస్తున్నారని నమ్మించొచ్చు. జిల్లా హెల్త్ ఆఫీసరుకు రిపోర్టు ఇస్తే అదో సాక్ష్యం. కనకదుర్గ పోయినప్పుడు ఆ రోగంతో పోయిందనకుంటారు. పోస్టు మార్టం చెయ్యమని గొడవచేస్తాడు తను. అది అవసరం లేదంటాడు హెచ్.వో. పోస్టుమార్టమ్ చేయమని పోలీసులు అన్నా చింతలేదు. టికిల్ కిడ్నిలో వుండే మామూలు





టాక్సిన్స్‌లో ఒకటిగా మారిపోతుంది.

"దుర్గా! నువ్వు మంగమ్మ దగ్గ వుండు. టీ నేను చేసి తీసుకువస్తాను" అన్నాడు భాస్కరరావు.

పొగలు కక్కుతున్న టీ ముగ్గురూ త్రాగారు భాస్కరరావు, కనకదుర్గ, మంగమ్మ.

"మంగమ్మా! మా కెమికల్ ఫ్యాక్టరీ సేల్సు, ఆఫీసు మద్రాసులో కొత్తగా ప్రారంభిస్తున్నాం. నాలుగయిదురోజుల్లో వెళ్ళాలి. అమ్మగారికి నువ్వే సాయంగా వుండాలి.... నాకు ఇక్కడకు వచ్చే అవకాశం తక్కువ...."

భాస్కరరావు మాటలు విని, నవ్వి అంది మంగమ్మ "అలాగే బాబూ! అమ్మగార్ని నా తోబుట్టువులా చూసుకుంటా..."

ఇంకా నవ్వుకుంటూనే వుంది మంగమ్మ,

టికిల్ పని చేస్తోంది.

ం ం ం

మంగమ్మ గుడిసెతలుపులు ఆ రోజు తెరుచుకోలేదు. మధ్యాహ్నం భాస్కరరావుకు టెలిఫోను వచ్చింది.

ఆ టెలిఫోను కోసం ఎదురుచూస్తూ వున్నాడు.

"దుర్గా! ఏమిటీ వేళ ఫోన్ చేసావ్!"

ఆవతలనుంచి వచ్చిన సంభాషణతో భాస్కరరావు ముఖంలో వచ్చిన మార్పులు చూసి, అక్కడేవున్న మార్కెటింగ్ మేనేజర్ మత్స్యవాహనరావు అడిగాడు ఆత్రుతగా.


"ఏమయింది?"

"మా పని మనిషి మంగమ్మ పోయింది... మిస్టీరియస్‌గా... వాళ్ళ ఇంట్లో ఇది మూడో చావు ....
ఐ సస్పెక్ట్ కంటేమినేషన్ ... ప్రోబబ్లీ వాటర్ కంటేమినేషన్... సార్... నేను వెళ్ళాలి... ఆవిడకు ఎవ్వరూ లేరు...."
అని ప్రాధేయపూర్వకంగా ఆయన్ను చూసి అన్నాడు.

"సర్! మన జిల్లా హెల్త్ ఆఫీసర్‌కి రిటన్ కంప్లయింట్ ఇవ్వగలరా... నా తరపున..."

మత్స్యవాహనరావు సరే అనగానే భాస్కరరావు బయటకు నడిచారు.

ం ం ం



ఆ రోజు భాస్కరరావు ప్రయాణం. సాయంత్రం నాలుగు గంటల రైలులో మద్రాసుకు.

మధ్యాహ్నం, కనకదుర్గ స్నేహితురాళ్ళు, మహిళా మండలి సభ్యులు సమావేశమయ్యారు భాస్కరరావు ఇంట్లో.

మంగమ్మ హఠాన్మరణం షాక్‌నుండి కనకదుర్గ ఇంకా కోలుకోలేదు. 'సర్వోత్తమ' కేటరర్స్ పార్టీ ఏర్పాట్లు చూస్తున్నారు.

భాస్కరరావు ట్రేలో కాఫీ తీసుకువచ్చి అందరికూ ఇచ్చాడు.

కనకదుర్గ కూడా భాస్కరరావు ఇచ్చిన కాఫీ తాగింది.

విచారం మర్చిపోయి హుషారుగా వుంది ఆ తర్వాత. భాస్కరరావు కనకదుర్గలో వచ్చిన మార్పు గమనించాడు.

మహిళామండలి అధ్యక్షురాలు కనకదుర్గతో అంది.

"మీ తలనొప్పి ఇప్పుడు పోయినట్టు ఉంది... ఉల్లాసంగా ఉన్నారు...అప్పుడప్పుడు మిమల్ని బాధపెట్టే ఆ తలనొప్పి శాశ్వతంగా పోయే ఓ చిట్కా చెబుతాను..."


అధ్యక్షురాలు చెబుతున్న మాటలు శ్రద్ధగా వింటోంది కనకదుర్గ.

* * *

ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. రెండో రోజు టెలిఫోనో, టెలిగ్రామో వస్తుంది- కనక దుర్గ, మంగమ్మను వెతుక్కుంటూ వెళ్ళినప్పుడు తను అద్భుతంగా ఏడుస్తాడు. కనకదుర్గ పేరన ఉన్న లక్షల ఆస్తి తన వశమవుతుంది. పురుగుల మందు అమ్ముకుంటూ వూరూరా తిరగవలసిన ఉన్న లక్షల ఆస్తి తన వశమవుతుంది. పురుగుల మందు అమ్ముకుంటూ వూరూరా తిరగవలసిన ఖర్మ తప్పుతుంది. కనకదుర్గ ఆస్తిలో చిల్లిగవ్వ కదిల్చేది కాదు పది రోజుల కర్మకాండ తర్వాత రెక్కలొచ్చిన పక్షిలా ఎగరి పోవచ్చు.

రైలు చేసే లయబద్ధమైన చప్పుడుతో భాస్కరరావు వూహలు సాగుతున్నాయి.

టైము చూసుకున్నాడు భాస్కరరావు.... రాత్రి ఏడున్నర... లంఖణాల బండిలా నడుస్తోంది ఎక్స్‌ప్రెస్ రైలు బయట వాన...గాలి...సిటీదాటి ముప్పై మైళ్ళు దాటలేదు...



హఠాత్తుగా చప్పుడు... బెర్త్ మీద పడుకున్న భాస్కరరావు ముఖానికి తిరుగుతున్న ఫేను తగిలింది. కాలిమీద బండరాయి పడ్డట్టనిపించి కెవ్వున అరిచాడు... రైలు చక్రాల 'దడ్‌దడ్'శబ్దం ఆగిపోయింది. మంచుకొండలు ఎండ వేడికి కరుగుతున్నట్టు పెటీల్మన్న శబ్దాలు లీలగావిన్నాడు భాస్కరరావు...తర్వాత స్పృహ తప్పింది.

* * *

కళ్ళు తెరిచాడు. పరిసరాలు పరికించాడు. ఆసుపత్రిలో వున్నట్టు కొంతసేపటికి తెలిసింది...

"రక్తం చాలా పోయింది. ఎక్కించాలి..."

"ఎక్కించండి..."

"అయితే ఒకటి...ఈయన గ్రూపు రక్తం లేదు..."

"తెప్పించండి...."

"అయితె ఒకటి... ఈయన్ది రేర్ గ్రూప్..."

"మరి ఈయన పని........"

"అయితే ఒకటి...ఆ గ్రూప్ రక్తం వున్న మనిషిని పట్టుకున్నాం... వెతికి... వెతికి..."

"ఇంకా ఆలస్యం ఎందుకు?"

భాస్కర రావు మంచం సమీపంలో ఇద్దరు డాక్టర్లు మాట్లాడుకుంటున్నారు.

"అయితే ఒకటి.... రక్తం ఎక్కించిన వెంటనే చూపించాలిట రోగిని...."

ఆ తర్వాత మాటలు వినలేకపోయాడు భాస్కర రావు.... అతనికి మళ్ళీ తెలివి తప్పింది.

* * *

పొగమంచు కప్పబడి వున్న దృశ్యంలా ముందు అస్పష్టంగా - తర్వాత స్పష్టంగా కనపడింది భాస్కరరావుకు.... డాక్టర్ల నవ్వుముఖం చూశాడు.

"యు ఆర్ లక్కీ. మీగ్రూప్ రక్తం వున్న మనిషి సమయానికి దొరికింది. మీరు అన్‌కాన్షస్ స్టేజీలో ఎన్నాళ్ళున్నారో తెలుసా.... రెండు రోజులు. రాత్రి ఎక్సిడెంటయింది. మర్నాడు మధ్యాహ్నం ఆసుపత్రికి తెచ్చారు...."

భాస్కర రావుకు కనకదుర్గ గుర్తుకు వచ్చింది హఠాత్తుగా.... టికెట్ తీసుకుని నలభై ఎనమిది గంటలు దాటింది .... కనక దుర్గ ప్రాణం పోయి....

"ఆసుపత్రిలో ఇంకా నెల రోజు లుండాలి.... అప్పటికి పూర్తిగా నయమవుతుంది.... ఆఁ.... మీ రక్తదాత మిమ్మల్ని చూడాలంటున్నారు...."

భాస్కరరావుకు సంతోషంగావుంది. కనక దుర్గ మీద పడి ఏడ్చే సీను అభినయించక్కర్లేదు. ఎవరికీ అనుమానం రాకుండా దుర్భేధ్యమైన ఎలిబీ.... నెల రోజులు ఎలాగో గడిపేస్తే....

తన మంచ దగ్గరగా వస్తున్న ఆకారాన్ని చూసి కపాలంలో బాంబు పేలినట్లు అదిరి పడ్డాడు. ...

కనక దుర్గ ఎండుగా నవ్వుతూ వస్తుంది...

"నా మాంగల్యం గట్టిదండీ.... సమయానికి నా గ్రూపు రక్తం మీ గ్రూపు రక్తం సరిపోయాయి.... చిన్న దెబ్బలేట... తగ్గిపోతాయన్నారు..."

భాస్కర రావు గుడ్లు తేలవేసి చూస్తున్నాడు.... కనక దుర్గ ఎలా బతికింది? టికిల్ స్వయంగా తానే ఇచ్చాడే ....

"మత్స్యవాహన రావుగారు జిల్లా ఆరోగ్య శాఖాధికారిని తీసుకువచ్చారు... వంటిట్లో గ్యాసు పొయ్యి దగ్గర వుంచిన మందు సీసా తీసుకెళ్ళారు. ఆ మందు వల్లే.... "

వేగంగా వెడుతున్న రైలు బండి పాయింట్ల దగ్గర రైలు చక్రాలు చేసే శబ్దంలా వేగంగా దడ్ దడ్ దడ్ మని కొట్టుకుంటూ వుంది భాస్కర రావు గుండె.

"మహిళా మండలి అధ్యక్షురాలు, తలనొప్పి పోవడానికి చిట్కా చెప్పిందండి... అది బాగా పనిచేస్తూవుంది... ఆ పని ఆడవాళ్ళు చెయ్యరు. విధి లేక నేను చేయాల్సి వచ్చింది... నన్ను క్షమిస్తారు కదూ.... "

భాస్కర రావు ముఖంలో రక్తం తగ్గిన సూచనలు కనిపిస్తున్నాయి.

"కనక దుర్గ ఎలా బతికింది! తిరుగులేని "టికిల్" ఎందుకు ఫెయిలయింది..."

భాస్కరరావు శ్వాస భారంగా తీస్తున్నాడు...

"ఎలా జరిగుండది... మత్స్యవాహన రావు టికిల్ గురించి కూపీ లాగుతాడా? ... తరువాత ఏమవుతుంది? "

భాస్కర రావులో వేగంగా వస్తున్న మార్పులు చూసిన డాక్టరు ఆక్సిజన్ యూనిట్ కోసం కంగారుగా పరుగెత్తాడు.

"ఆడవాళ్ళు ఎవరూ చేయని పనినేను చేశానండి.... తలపోటు భరించలేక. అయితేనేం బాగా పని చేసింది. "

కనక దుర్గ భర్త చెవి దగ్గర నోరు పెట్టి రహస్యంగా అంది. "ముక్కుపొడుం. దానితో నాతలనొప్పి పూర్తిగా పోయింది. "

భాస్కరరావు గది ద్వారంలో మత్స్యవాహన రావు నిలబడి వున్నాడు నవ్వుతూ.


అంతులేని చీకటి అగాధాలలో పడిపోతున్న భాస్కరరావుకు తోచింది అప్పుడే.

టికిల్ ఏంటీ డోస్ ముడ్చిన పొగాకు.


ఆక్సిజన్ తెచ్చిన డాక్టరు భాస్కర రావును చూసి ఆగిపోయాడు.

ఆసుపత్రి బయట వేచి వున్న పత్రికా విలేకరులు వార్త పంపించారు.

రైలు ప్రమాదంలో మరణించబడిన వారి సంఖ్య, ఆసుపత్రిలో మరొకరు పోవడంతో ... పెరిగింది- అని. •



గళ్ళనుడికట్టు 10




ఆధారాలు

అడ్డం :—

1. ఒకటే రెండు సున్నాలు, 3. వరము మచ్చ తొలి పరుషం ఉంటే కఠిన శిక్ష, 6. ఖనిజములో సొంతం, 9. ఏ వారము నాడైనా ఎత్తే బిచ్చం. 11. బిలబిలాక్షులు వెళిపోయె...... పెసలు (శ్రీనాథుడు), 13. ధనము పరాయి భాషలో కంకణం, 15. వలపల దిక్కు సంభావన, 16. ఆత్మీయుల చింతన వారి తలపులలోనే ఉంటుంది, 18. మూతికి తాళం దీనిమీద వేస్తారు, 20. దాచిన అందము నుండి పరమానందం వస్తుంది, 22. కోపంలో తిట్టు, 23. గోడులో పాలుదాచుకొన్న ఆలకాపరి, 24. తపాలా చచ్చేచావు.

నిలువు :—

2. ఈ జాతికి చెప్పు దెబ్బలు తప్పవు, 4. ......నారాయణా? గోవిందో హరి. ఏది కలిసినా నామ సంకీర్తనం, 5. సంపాదకుడు గమనం-వార్త, 7. గెలుపు సంవత్సరం, 8. తాను ధరించు కుడువ, 10. కాకాలేని కామునికా ఇతడు తపస్సు చేసుకుంటాడు, 12. రెండు లక్షల అంతమున ముగ్ధ, 14. కటి మచ్చ లేపము ధరిస్తే ద్విరదము వస్తుంది, 15. దా గుణితం ప్రారంభంలో శల్య వులున్న చుట్టుపక్కలు, 16. పౌష్టేలు.... దీనికి అనర్హులు, 18. ఋషభం లేని మురిపెం నోటనుండే పుణ్యఫలం, 19. లోనున్న గుజ్జుకాదు, పైగా మీద నున్న పెళ్ళా..?, 21. ఏదోపగలు మొదటే తొమ్మిది నొక్కటా అన్న ప్రశ్న....?



గళ్ళనుడికట్టు—9 విజేతలు

1. యన. టి. పి కృష్ణమాచార్యులు- హైదరాబాదు-27, 2. వి. వి. సుబ్బారావు, ఖమ్మం, 3. కొవ్వూరి రామారెడ్డి, అసపర్తి, 4. బి. వి. రఘురామమూర్తి, మాచర్ల, 5. రేగిడి హేమలత, విశాఖపట్నం, 6. టి. వి. దుర్గామూర్తి, టి. పి. గూడెం, 7. ఎ.ఆర్. సుధాకర్, విశాఖ-20, 8. ఎమ్. ఎ. ఎల్. సత్యవతీదేవి, హైద్రాబాదు-13, 9. కె. ఎమ్. డి. జఫరుల్లాఖాన్. మదనపల్లి, 10. వై. సీతాపతిరావు, కడప, 11. సి. హెచ్. వేణు గోపాల్‌రావు, నెల్లూరు-2, 12. పి. గాయత్రి, టి. పి. గూడెం, 13. పి. శకుంతల, హైద్రాబాద్-20, 14. నాదేటి శ్రీధర్, హైద్రాబాద్-1, 15. వి. కామేశ్వర శర్మ, హైద్రాబాద్-44, 16. ఎస్. సుబ్బలక్ష్మి, హైద్రాబాద్-28, 17. బి. రాధాకృష్ణ, విశాఖ-12, 18. ఎ. ఎన్. రత్నమాల, కర్నూలు-4, 19. రేమిళ్ళ, హైద్రాబాద్-659, 20. కె. వి సుబ్బారావు, శ్రీశైలం డాం. 21. పి. ఉదయ భాబు, హైదరాబాదు-29, 22. యు. యస్. సుందరి, హైద్రాబాదు-20, 23. సి. వి. నరసింహదాసు, విజయ నగరం, 24. ఎ. నటరాజకుమారి, హైద్రాబాదు-32, 25. సి. హెచ్. స్వరాజ్యలక్ష్మి, విజయవాడ-6, 26. సి. హెచ్. సత్యమూర్తి, కాకినాడ-2, 27. కె. రూపాకుమార్, పూనే, 28. ఎన్. రామక్రిష్ణయ్య. నంద్యాల్, 29. ఆర్. పద్మావతి, విశాఖ-16, 30. రే. న. మూర్తి, హైదరాబాద్-659, 31. వి. శీతారాం, శివాగ్రం, 32. ఎమ్. ఎల్. ఎన్. కుమార్, కడప-1, 33. ఆర్. ఆదినారాయణ, విశాఖ-7, 34. టి. ఉపేంద్ర స్వప్త, మద్రాసు-79, 35. ఎ. నరసింహారావు, గుంటూరు, 36. ఎ. వెంకటరమణ, హైదరాబాద్-854, 37. జి. రేవతి కుమార్, నెల్లూరు, 38. ఎమ్. లక్ష్మి నరసింహాచార్య, హైదరాబాదు-48, 39. ఎ. వెంకట రమణి, అమలాపురం, 40. వై వెంకటేశ్వరరావు, విశాఖ-16, 41. పి. మురళీకృష్ణ, బొంబాయి-76, 42. వి. వి. యస్. యస్. సాధన, వరంగల్-2, 43. వి. క్రిష్ణమూర్తి, హైదరాబాద్-20, 44. ఎస్. గాయత్రి, విజయవాడ-8 45. మంతిన వెంకట రామయ్య, రాజమండ్రి.

[సామెత - రచన శ్రీమతి సి. వేదవతి- వెల 15 రూపాయలు- ప్రచురణ- స్పందన సాహిత్య సమాఖ్య- 26-162 బుట్టాయ్‌పేట- మచిలీపట్నం]



అనంతమైన జీవన ప్రవాహ మధనంలోనుంచి అనాయాసంగా పైకి తేలినజీవిత సారమే సామెత.ఆనోటినుండి మరో నోటికి అందుతూ జనబాహుళ్యంలో అమితమైన ఆదరణను పొందిన ఈ సామెత, మానవ జీవితంలోని విభిన్న అనుభూతులకు ప్రతీక అయింది. దీనిని మనం జానపద సాహిత్యరూపంగానే గుర్తిస్తున్నాం. సామెతలో క్లుప్తత ఉంటుంది. వ్యంగ్య వైభవం ఉంటుంది. తెలుగుభాష నుడికారాన్ని పుణికి పుచ్చుకున్న జానపదసాహిత్యంలో ఒక ప్రక్రియ ఈ సామెత. సామెత తెలుగువారి పలుకులో అతి ప్రాధాన్యతను సంతరించుకొన్నది. కొందరైతే ప్రతి రెండు వాక్యాలకూ ఒక సామెతను ఉపయోగిస్తారు.

"అది ముత్యమంత మాట! అయితే ఏం? అది సత్యం మూట గట్టిన మాట" అంటారు సామెత రచయిత్రి శ్రీమతి సి వేదవతిగారు.

కాచి వడపోసిన జీవిత సత్యం ఒక తెలివైనవాడి నోటినుంచి అప్రయత్నంగానే బయటపడి, మరొకరి నోటికి అందుతుంది. అంతేకాదు ఆ సామెతే ఒక తరంనుంచి మరో తరానికి అందుతుంది. సామెతలు ప్రపంచ భాషలన్నింటిలోనూ కన్పిస్తాయి.

ఉ:-'పిట్ట కొంచెం కూత ఘనం' అనే దానికి చాలా దగ్గరగానూ, ఒక దానికొకటి అనువాదమా అనిపించేంత దగ్గరగా ఉన్న హిందీ సామెత "ఛోటా ముహ్ బడీ బాత్".

అలాగ "పేరు గొప్ప, ఊరు దిబ్బ" అనే దానికి చాలా దగ్గరగా అదే అర్థం వచ్చే హిందీ సామెతను చూడండి.

"నామ్ బడా దర్శన్ తోడా"

మా చిన్నప్పుడు పెద్దవాళ్ళు, ముఖ్యంగా స్త్రీలు, (పల్లెటూళ్ళలో) పది వాక్యాలు మాట్లాడితే అందులో రెండయినా సామెతలుండేవి. కాని వైజ్ఞానిక యుగంలో జీవితం యాంత్రికంగా తయారైందని చెప్పడానికి నిదర్శనం, సామెత జనజీవనం నుంచి చిన్నగా జారిపోతూండటమే.

రచయిత్రి శ్రీమతి సి. వేదవతిగారికి తెలుగు భాషపట్ల, తెలుగువారి జీవన విధానం పట్ల, తెలుగువారు తరతరాలుగా ఒకరినుంచి ఒకరికి అందించుకుంటూ వచ్చిన సంస్కారంపట్ల ఎనలేని గౌరవాభిమానాలున్నాయి. అందుకే "ఆధునిక మానవుని ఆలోచనా రీతులనుంచి, జీవన విధానంనుంచి సామెత ఎందుకని సరి

పడటంలేదు?" అని ఆవేదనతో ప్రశ్నిస్తున్నారు.

తెలుగు భాషలోని అందచందాలు, జిగిబిగి, నుడికారం, అనుభూతి తీవ్రత, వ్యంగ్య వైభవం మొదలైన గుణాలను పుణికి పుచ్చుకొన్న సామెతలు మన ఆధునిక సాహిత్యంలో ఎందుకు సముచిత స్థానాన్ని పొందలేక పోతున్నాయనేది మరో ప్రశ్న.

నేటి తరాన్ని- రచయితల్నీ- వీపు తట్టి "ఒకసారి వెనక్కు తిరిగి, మన జనజీవితంలో భాగంగా ఒకనాడు వెలిగిపోయిన సామెతల్ని చూడండి" -అని హెచ్చరించడానికే శ్రీమతి సి. వేదవతి గారు ఎంతో శ్రమతో ఈ సామెతల్ని చక్కని వ్యాఖ్యానాలతో రచించారని చెప్పకనే తెలుస్తుంది. ఈ పుస్తకం చదివిన వారికి.

శ్రీమతి సి. వేదవతిగారు రైతుబిడ్డ, తెలుగుబిడ్డ. పల్లె జీవితం బాగా ఎరిగిన వారు. మన సంప్రదాయాలూ, జీవితపు విలువలూ అర్థంచేసుకొని ఆకళింపు చేసుకొన్నవారు. ఆమె జీవితంమీద పెద్దల నోటినుంచి చిన్ననాటినుండీ విన్న వివిధ సామెతల ప్రభావం ఉన్నది. తెలుగు జన జీవితం నుంచి ఈనాటి సామెత క్రమంగా తప్పుకొంటున్న విషయం అందరికీ తెలిసిందే.

ఆమె సామెతల్ని సేకరించారు. అందుకు ఎంతో కృషిచేశారు. ముఖ్యంగా ఆ సామెతల్ని వారు వర్గీకరించారు. అంటే స్త్రీ,పెళ్ళి,అల్లుడు, అత్తా-కోడలూ, పిల్లలు మొదలైన అధ్యాయాలను పెట్టి సామెత స్వభావానికి అనుకూలమైన వర్గీకరణ చేసి, ప్రతి సామెతకూ చక్కని వ్యాఖ్యానం ఇచ్చారు. ఆ వ్యాఖ్యానం ఇవ్వాలంటే ఎంతో కృషి చెయ్యాలి. ఆ సామెత పుట్టు పూర్వోత్తరాల గురించి తెలుసుకోవాలి" సామెత జన జీవితానికి దూరంగా జరిగిపోతున్నట్టు తెలుసుకొన్న రచయిత్రి మనసు మధనపడింది. అందుకే ఈ రిసెర్చి. ఏ యూనివర్సిటీ ఇచ్చే డాక్టరేట్ డిగ్రీకోసం ఆమె ఈ పరిశోధన చెయ్యలేదు. అయితే ఆమె చేసిన డాక్టరేట్ సంపాదించిపెట్టిన చాలామంది పరిశోధనల కంటే తక్కువైనది కాదు.

స్త్రీల సామెతల గురించి వివరిస్తూ ఆనాటి స్త్రీకి సమాజంలో ఉన్న స్థానాన్ని చక్కగా విశదీకరించారు.

"అసూయ ముందు- ఆడది వెనుక"

"ఆడదాని మాట- నీటి మూట"

"ఆడదాని నోట్లో నువ్వుగింజదాగదు"

"ఆడదాని బుద్ధి- అపరబుద్ధి"

ఇలాంటి సామెతల్ని చక్కగా వ్యాఖ్యానించారు.

ఇది పురుష ప్రపంచం అని చాటడానికి పై సామెతలు చాలు అంటూ పై సామెతలను చక్కగా వ్యాఖ్యానించడం జరిగింది

మరొక సామెతకు ఆమె వ్రాసిన వ్యాఖ్యానంమచ్చుకు పూర్తిగాఇస్తాను.ఇది 'పిల్లలు' అనే అధ్యాయంలోని సామెత.

తోట కూర నాడైనా చెప్పనైతిరా కొడకా!" అన్నట్లు.

"పక్కింటి పెరట్లో తోట కూర దొంగతనంగా తెచ్చి ఇచ్చిన కొడుకును ముద్దులాడి మెచ్చుకొని - ఆపూటకుకూర అమిరి నందుకు ఆనందించే తల్లి – దొంగగా మారి కట కటాల వెనుక ఉన్న కొడుకును చూసి ఇలా వాపోయిందట. ఈ దురలవాటును ప్రారంభంలోనే తృంచి నట్లయితే, ఆ తోటకూర దొంగతనం, బందిపోటు దొంగతనం క్రింద మారే అవకాశం ఉండదు." అని వ్యాఖ్యానించారు రచయిత్రి.

ఇలాగే మన తెలుగువారి సాంప్రదాయాలనూ అనుభవాలనూ, జీవిత సత్యాలనూ, అభిరుచులనూ, సంస్కృతినీ తెలియపరిచే సామెతల్ని ఎన్నుకొని, వాటిని వర్గీకరించి, వ్యాఖ్యానించడం జరిగింది. ఇంతవరకు ఇలాంటి కృషిజరగ లేదనే చెప్పాలి.

సి. వేదవతిగారి శైలిలో తెలుగు భాషలోతియ్యదనం; జిగిబిగి, నుడికారం, ఊపు, స్పష్టంగా కనిపిస్తాయి. ఆమె భాష చదవడానికి ఎంతో హాయిగా ఉంటుంది.

"సామెత" ఈ పుస్తకం ప్రతి ఒక్కరూ చదవదగింది. అంతేకాదు స్వంత గ్రంథాలయంలో భద్రపరచుకో వలసిన గ్రంథం అనడంలో అతిశయోక్తి లేదు. ఇప్పటికీ తెలుగు జీవితం నుంచి చాలా వరకు సామెత దూరం అయింది. వచ్చేతరం గురించి చెప్ప నక్కర్లేదు. ఇలాంటి పుస్తకాలు భావి తరాలవారికి తన తాతముత్తాతల జీవన విధానాన్ని తెలుగు భాషలోని పలుకుబడినీ తెలుసు కోవడానికి ఉపయోగ పడ్తాయి. ఒకనాటి జన జీవితంతో సామెత ఎలా పెనవేసుకొని ఉండేదో తెలుస్తుంది. అప్పుడు వారు తెలుగు సామెతకు దూరం అయి దైనందిన జీవితంలో తాము ఏం కోల్పోయారో అర్థం చేసుకొని భావితరాలకు అనుగుణమైన సామెతల్ని సృష్టించు కొనే అవకాశంలేక పోలేదు"

వేదవతిగారి కృషి ప్రశంసనీయమైనది.

వి. యస్.

Edited & Published by V. Leelavathy Raghavaiah at 1-8-519/11, Chikkadapalli, Hyd-20, & Printed by P. Ramakrishna at Raghava Printers 1-8-4/1/1, Chikkadapalli, Hyderabad-20.

Jyoti FEB.85 Regd No:H/

Printed at JYOTHI PRESS